మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక

www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక :193 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) గురువారం 15-10-2026 పేజీలు 15 వేల 5/-

సింగరేణిని ప్రైవేటీకరణ చేయడానికి
ప్రభుత్వం కుట్ర చేస్తోంది: కేటీఆర్

కరీంనగర్, అక్టోబర్ 14: మీడియా టుడే



ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని రామగుండం సింగరేణి ప్రాంతంలో ఏర్పాటు చేసిన 'సింగరేణి కార్మిక గర్జన' సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఆయనతో పాటు గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్ ఉన్నారు. సింగరేణిపై తుపాకి పెట్టి.. రైతులకు నీళ్లు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం సాగును నాశనం చేస్తోందని కేటీఆర్ విమర్శించారు. రైతులకు 24 గంటల కరెంట్ ఇవ్వడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణిపై నిందలు వేస్తోందన్నారు. కరెంట్ కష్టాలకు బొగ్గు లేకపోవడమే కారణమని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. పవర్ ప్లాంట్స్‌కు సింగరేణి బొగ్గు ఇవ్వడం లేదని బద్నాం చేస్తోందని ఆయన ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ప్రభుత్వం సింగరేణికి రూ.60 వేల కోట్ల బకాయిలు చెల్లించాలని ఆయన వెల్లడించారు. అందుకే సింగరేణిని ప్రైవేటు పరం చేయడానికే ప్రభుత్వం ఇలాంటి కుట్రలు పన్నుతోందని కేటీఆర్ ఆరోపించారు. 'పోరాటాల పురిటిగడ్డ రామగుండం. తెలంగాణ వచ్చిన రోజు రాష్ట్రం చుట్టూ చీకట్లే. అలాంటి నేపథ్యంలో సింగరేణి సాయంతో కేసీఆర్ 24 గంటల విద్యుత్ ఇచ్చారు. కేసీఆర్ పాలనలో రైతులు సంతోషంగా ఉన్నారు. కానీ.. కాంగ్రెస్‌కు ఓటు వేసినందుకు ఇప్పుడు ఏడుస్తున్నారు. మోసపోతే గోస పడతామని కేసీఆర్ ఆనాడే చెప్పారు. కేసీఆర్ మాటలను ప్రజలు పెడచెవిన పెట్టారు. కరెంట్ కోసం రైతులు రోడ్డెక్కాల్సిన పరిస్థితి వచ్చింది' అంటూ కేటీఆర్ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు.

'బ్లూ డ్రమ్' హత్య కేసులో
దోషులకు మరణశిక్ష

మీరట్, అక్టోబర్ 14: మీడియా టుడే

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మీరట్ బ్లూడ్రమ్ హత్య కేసులో దోషులు ముస్కాన్ రస్తోగి, ఆమె ప్రియుడు సాహిల్ శుక్లాకు స్థానిక కోర్టు మరణశిక్ష విధించింది. ముస్కాన్ భర్త సౌరభ్ రాజ్‌పుత్ (మర్చంట్ నేవీ అధికారి) హత్య కేసులో ఈ సంచలన తీర్పు వెలువడింది. డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ అరవింద్ కుమార్ మిశ్రా తీర్పు సందర్భంగా మహాభారత శ్లోకాన్ని ఉటంకించారు. తప్పు చేసిన వారిని శిక్షించడం కూడా ధర్మంలో భాగమే (దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ)నన్నారు. ఈ తరహా నేరాలు సమాజంలో తీవ్ర భయాందోళనలు కలిగిస్తాయని జడ్జి వ్యాఖ్యానించారు. ఈ కేసులో ముస్కాన్, సాహిల్‌ను దోషులుగా రెండు వారాల క్రితం జడ్జి తేల్చగా, ఇప్పుడు శిక్షను ప్రకటించారు. ముస్కాన్, సాహిల్ ఇద్దరూ జైలు నుంచి వర్చువల్‌గా విచారణకు హాజరయ్యారు. సౌరభ్ రాజ్‌పుత్ ఎంతో మంచి వ్యక్తి అని.. నిందితులకు మరణశిక్ష విధిస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ముస్కాన్ రస్తోగి తల్లిదండ్రులు కోర్టుకు చెప్పారు.

తెలంగాణలో పెట్టుబడులకు పూర్తి భద్రత

మా ప్రభుత్వ విధానాలు స్థిరంగా కొనసాగుతాయి: సీఎం రేవంత్

గ్లోబల్ సమ్మిట్‌కు బ్రిటన్ పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం

హైదరాబాద్, అక్టోబరు 14 : మీడియా టుడే



తెలంగాణలో పెట్టుబడులకు పూర్తి భద్రత ఉంటుందని, ప్రభుత్వ విధానాల్లో స్థిరత్వం కొనసాగు తుందని బ్రిటన్ వ్యాపార, పారిశ్రామిక ప్రతినిధులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భరోసా ఇచ్చారు. పెట్టుబడులకు అనుకూలమైన వాతావర ణం, నైపుణ్యం కలిగిన మానవ వనరులు రాష్ట్రంలో పుష్కలంగా ఉన్నాయని ఆయన వారికి తెలిపారు. రాబోయే రోజుల్లో తయారీ రంగాన్ని భారీగా విస్తరించడంపై తమ ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందని చెప్పారు. బ్రిటన్‌లోని యార్క్‌షైర్ ప్రాంతానికి చెందిన మేయర్ల నేతృత్వంలోని ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం.. బుధవారం ఇక్కడఎంఎ ఆర్‌హెచ్‌ఆర్‌డీలో సీఎం రేవంత్‌తో సమావేశమైంది. అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్, వైద్య ఆరోగ్యం, డిజిటల్ టెక్నాలజీ, రక్షణ, ఏరోస్పేస్, టెక్స్‌టైల్స్, నైపుణ్యాభివృద్ధి, పరిశోధన రంగాల్లో తెలంగాణతో కలిసి పనిచేసేందుకు బ్రిటన్ ప్రతినిధులు ఆసక్తి వ్యక్తం చేశారు. ఈ భాగస్వామ్యాన్ని ప్రత్యక్ష వాణిజ్య ఒప్పందాలు, పెట్టుబడులు, విద్యాసంస్థల మధ్య సహకారంగా మార్చేందుకు త్వరలో మరోసారి తెలంగాణలో పర్యటించాలని భావిస్తున్నట్లు సీఎంకు తెలిపారు. కాగా.. 'యూకే - ఇండియా సీఈటీఏ- రీజినల్ సినర్జీస్' పేరుతో యూకే-ఇండియా బిజినెస్ కౌన్సిల్ రూపొందించిన నివేదికను సీఎం రేవంత్ ఈ సమావేశంలో ఆవిష్కరించారు. డిసెంబర్ 7 నుంచి 9 వరకు భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మి ట్-2026కు బ్రిటన్ పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు హాజరు కావాలని ఆహ్వానించారు. తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన దీర్ఘకాలిక అభివృద్ధి ప్రణాళిక 'తెలంగాణ రైజింగ్-2047' గురించి వారికి వివరించారు. ఇక.. ఈ సమావేశానికి ముందు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బ్రిటన్ ప్రతినిధి బృందానికి స్వాగతం పలికారు. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీ, ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్‌ను సందర్శించాలని వారిని ఆహ్వానించారు. ఈ భేటీలో యూకే-ఇండియా బిజినెస్ కౌన్సిల్ సీఈవో కిషోర్ జయరామన్, హైదరాబాద్ బ్రిటిష్ డిప్యూటీ హైకమిషన్ ప్రతినిధులు, సీఎం సలహాదారు కె. రామకృష్ణారావు, సీఎస్ సంజయ్ జాజు సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

తనపై లైంగిక ఆరోపణలు చేసిన మహిళా,
సీజేపీ నేతలపై ఏసీపీ ఫిర్యాదు

న్యూ ఢిల్లీ, అక్టోబర్ 14 :మీడియా టుడే

ఇంటర్నెట్ డెస్క్: దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్‌మంతర్ వేదికగా కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా సీజేపీ నేతలు చేపట్టిన నిరసనల సందర్భంగా చోటుచేసుకున్న పరిణామాలు కొత్తమలుపులు తిరిగాయి. ఆ నిరసనల సమయంలో తనపై కుల దూషణలకు పాల్పడ్డారంటూ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ వివేక్ భగత్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనలో సీజేపీ నేతలు అభిజీత్ దిమ్కే, సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాతో పాటు ఓ మహిళా జర్నలిస్ట్ తన పరువుకు భంగం కలిగించారని ఆయన ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.

ఢిల్లీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అక్టోబర్ 3న జంతర్‌మంతర్ వద్ద విధుల్లో ఉన్న ఏసీపీ వివేక్ భగత్‌ను ఉద్దేశించి బూటా సింగ్ రౌండ్‌అబౌట్ సమీపంలో సదరు మహిళా జర్నలిస్ట్ కుల దూషణలకు పాల్పడ్డారని, తన నియామకాన్ని ప్రశ్నించారని ఫిర్యాదులో తెలిపారు. ఆ సమయంలో విధులకు ప్రాధాన్యమిచ్చి వారి వ్యాఖ్యలను విస్మరించినట్లు ఆయన చెప్పారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో నిరసనకారులను అదుపులోకి తీసుకునే సమయంలో తనపై లైంగిక దాడి చేశారంటూ మహిళా జర్నలిస్ట్ నిరాధార ఆరోపణలు చేశారని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఆ సాయంత్రం పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్ ఎదుట ఆమెతో పాటు మరికొందరు నిరసనలు చేపట్టి.. తనను లైంగిక వేధింపులకు పాల్పడేవ వ్యక్తి అంటూ నినాదాలు చేశారని ఏసీపీ వివేక్ భగత్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తప్పుడు ప్రచారాలు, సోషల్ మీడియా పోస్టులు తన పరువు ప్రతిష్ఠలను తీవ్రంగా దెబ్బతీశాయని, తన విధులకు ఆటంకం కలిగించాయని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా, సదరు మహిళా జర్నలిస్ట్ ఫిర్యాదుపై ఢిల్లీ పోలీస్ క్రైమ్ బ్రాంచ్ దర్యాప్తు జరుపుతోంది.



దివ్యాంగులకు మరింత ఆసరా

కనీస వయసు నిబంధన ఎత్తివేత..

పుట్టినప్పటి నుంచే పింఛను

అర్హత వైకల్యం 40 శాతానికి తగ్గింపు

కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబరు 14: మీడియా టుడే

దేశంలోని పేద కుటుంబాలకు, ప్రత్యేకించి దివ్యాంగులకు సామాజిక భద్రత కల్పించేం దుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జాతీయ సామాజిక సహాయ కార్యక్రమాన్ని (ఎన్ఎస్ఏపీ) పునర్ వ్యవస్థీకరి ంచి, 2030-31 వరకు ఐదేళ్ల పాటు రూ.53,428 కోట్ల వ్యయంతో కొనసాగించేం దుకు ఆమోదం తెలిపింది. ఈ పథకం పేరును 'ప్రధాన మంత్రి సామాజిక సహాయతా యోజన'గా మార్చింది. అంతేకా కుండా ఇప్పటివరకు దివ్యాంగుల పింఛను పొందడా నికి ఉన్న 18 ఏళ్ల కనీస వయోపరిమితి నిబంధనను రద్దు చేసింది. దీంతో పుట్టినప్పటి నుంచే దివ్యాంగ చిన్నారులకు పింఛను మంజూరు చేయనున్నారు. దివ్యాంగుల హక్కుల చట్టం 2016 నిబంధనల ప్రకారం.. వైకల్య పరిమితిని 80 నుంచి 40 శాతానికి తగ్గించడంతో పాటు ఇతర క్యాటగిరీల సంక్షేమ పథకాలతో పోలిస్తే దివ్యాంగులకు అందించే సహాయం కనీసం 25 శాతం ఎక్కువగా ఉండాలని క్యాబినెట్ నిర్ణయించింది. అత్యుత్తమ పనితీరుకు గుర్తింపుగా 11.40 లక్షల మంది రైల్వే ఉద్యోగులకు 78 రోజుల ఉత్పాదకత ఆధారిత బోనస్ (పీఎల్‌బీ) కింద రూ.2009.61 కోట్ల చెల్లింపునకు ఆమోదం తెలిపింది. ప్రధాని మోదీ అధ్యక్షతన బుధవారం సమావేశమైన కేంద్ర మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పీఎం సామాజిక సహాయతా యోజన కింద 79 ఏళ్లలోపు వయసు వారికి నెలకు రూ.375, 80 ఏళ్లు, ఆపైబడిన వయసు వారికి నెలకు రూ.625 చొప్పున కేంద్రం తన వాటాగా అందిస్తుంది (దీనికి రాష్ట్రాలు ఇచ్చే వాటా అదనం). వృద్ధులు, వితంతువుల పింఛను పథకాలు, కుటుంబ ప్రయోజన పథకం ప్రస్తుతం ఉన్న రూపంలోనే కొనసాగుతాయి. కేంద్ర మంత్రివర్గ తాజా నిర్ణయం వల్ల దేశవ్యాప్తంగా 3.20 కోట్ల మంది ప్రయోజనం పొందుతారు. రాబోయే మూడు నెలల్లో కొత్త మార్గదర్శకాలు పూర్తిస్థాయిలో అమల్లోకి వస్తాయి.



2 లక్షల మందితో హైదరాబాద్‌లో
భారీ బహిరంగ సభ

దసరా తర్వాత నిర్వహిస్తాం

ఓట్‌చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన

ఎమ్మెల్సీ ఎన్నికలపై 23న సీఎం సమావేశం: టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్

హైదరాబాద్, అక్టోబరు 14: మీడియా టుడే

ఓట్ చోరీని నిరసిస్తూ దసరా తర్వాత.. హైదరాబాద్‌లో రెండు లక్షల మందితో భారీ మార్చ్, బహిరంగ సభను నిర్వహించనున్నట్లు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌గౌడ్ వెల్లడించారు. దక్షిణాదిన రెండు రాష్ట్రాల్లో ఈ సభలను నిర్వహించాలని కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయించిందని, అందులో ఒకటి హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. బుధవారం, గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ మతతత్వ బీజేపీకి వ్యతిరేకంగా ఎవరు పోరాటం చేసినా వారికి తమ మద్దతు ఉంటుందన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేకు రాహుల్‌గాంధీ స్వయంగా షూ లేస్ కట్టారని గుర్తు చేస్తూ.. అంతటి ఉన్నత వ్యక్తిత్వం ఉన్న నేత మహిళా జర్నలిస్టులను అవమానించారంటూ కొందరు చవకబారు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయాల కోసం మతాల మధ్య చిచ్చుపెట్టేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందన్నారు. అయోధ్య రామ మందిర నిర్మాణానికి భూమి పూజ చేసిందే రాజీవ్‌గాంధీ అని స్పష్టం చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ దేశం ప్రమాదంలో పడిందని, సంపన్నులకు రూ. లక్షల కోట్ల రుణాల మాఫీ జరగగా.. సామాన్యులకు మాత్రం ఒరిగిందేమీ లేదని విమర్శించారు. 15 ఏళ్లుగా నిలిచిపోయిన ఆర్టీసీ కార్మిక సంఘాలకు ఎన్నికలను తమ ప్రభుత్వం పునరుద్ధరించిందని, కార్మికుల శ్రేయస్సుకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. త్వరలో జరగబోయే రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 23న సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం కానున్నట్లు వెల్లడించారు. పార్టీలో కష్టపడ్డవారికి న్యాయం చేసే ఉద్దేశంతోనే నామినేటెడ్ పోస్టుల భర్తీ ఆలస్యం అవుతోందని, దసరాకు అటు, ఇటుగా దీనిపై స్పష్టత వస్తుందని తెలిపారు. ఎర్రవల్లిలో 45 ఎకరాల భూమి ఎవరి కబ్జాలో ఉందనే అంశంపై విచారణ జరుగుతోందన్నారు. బీఆర్ఎస్ నిర్వహిస్తున్న సింగరేణి గర్జనకు అర్థంలేదని, కేసీఆర్ పదేళ్లపాటు సెంటిమెంట్‌ను రెచ్చగొట్టి టైంపాస్ చేశారని విమర్శించారు.



తిహాడ్‌జైలుకు సౌరవ్, అశుతోష్

జంతర్‌మంతర్‌లోకి ప్రవేశించినందుకు సీజేపీ నేతలకు 5 రోజుల కస్టడీ

న్యూఢిల్లీ, అక్టోబరు 14: మీడియా టుడే



ఢిల్లీలోని జంతర్‌మంతర్ ప్రాంతంలోకి అనుమతి లేకుండా ప్రవేశించినందుకు కాక్రోచ్ జనతాపార్టీ (సీజేపీ) నేతలు సౌరవ్‌దాస్, అశుతోష్ రాంకాలకు కోర్టు బుధవారం 5 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. మరో నేత అజింక్య షిండే నుంచి వచ్చే ఆరు నెలల పాటు శాంతికి విఘాతం కలిగించే ఎలాంటి కార్యకలాపాలు చేపట్టబోనని వ్యక్తిగత బాండుతోపాటు రూ.5000 పూచీకత్తు తీసుకొని విడుదల చేసింది. సౌరవ్‌దాస్, అశుతోష్ రాంకా, అజింక్య షిండేతోపాటు మొత్తం 14 మంది మంగళవారం జంతర్‌మంతర్ వద్దకు చేరుకొని జాతీయ పతాకాలను ఎగురవేశారు. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ధర్నాలు, నిరసన ప్రదర్శనలు చేపట్టకుండా జంతర్‌మంతర్‌ను అప్పటికే ప్రభుత్వం డీనోటిఫై చేయటంతో.. అనుమతి లేకుండా ప్రైవేటు ప్రాపర్టీలోకి ప్రవేశించారన్న అభియోగాలపై పోలీసులు సీజేపీ నేతలను అరెస్టు చేశారు. కన్నాట్‌ప్లేస్ పోలీస్ స్టేషన్‌లో వీరిపై బీఎన్ఎస్ 223 (ఏ), 332, 61(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. పార్లమెంటు స్ట్రీట్ పోలీస్‌స్టేషన్‌లో కూడా బీఎన్ఎ?స 221, 115 (2), 132, 121 (1), 3(5) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. వీరిని బుధవారం ఉదయం చీఫ్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపర్చగా.. అశుతోష్ రాంకా, సౌరవ్ దాస్‌లకు న్యాయమూర్తి జ్యుడీషియల్ కస్టడీ విధించినట్లు పోలీసులు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. వీరు ప్రైవేటు ప్రాపర్టీలోకి అనుమతి లేకుండా ప్రవేశించి, ప్రభుత్వ అధికారుల విధులకు ఆటంకం కలిగించారని తెలిపారు. సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాలను తీహార్ జైలుకు తరలించినట్లు వెల్లడించారు.

'మా దాకా రాదులే' అనుకోవద్దు.. సైబర్ కేటుగాళ్ల వలలో పడొద్దు!

గుర్తుంచుకోండి... అప్రమత్తతే సైబర్ నేరాలకు అసలైన విరుగుడు - వి.సజ్జనార్.ఐపీఎస్



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 14:
సైబర్ నేరగాళ్ల సరికొత్త ఎత్తుగడలను తిప్పికొడుతూ ప్రజల కష్టార్జితాన్ని రక్షించేందుకు హైదరాబాద్ పోలీస్ యంత్రాంగం నిరంతరం అండగా నిలుస్తోంది. పౌరులు కూడా పూర్తి చైతన్యంతో వ్యవహరించినప్పుడే సైబర్ రహిత నగరాన్ని నిర్మించగలమని మేం పదేపదే స్పష్టం చేస్తున్నాం.అయితే, తాజాగా సోమవారం ఒక్క రోజే నగరంలో నమోదైన మూడు వేర్వేరు కేసుల్లో బాధితులు ఏకంగా దాదాపు రూ. 5.35 కోట్లను సైబర్ కేటుగాళ్ల చేతుల్లో పోగొట్టుకోవడం కలిచివేసింది. ఈ ఉదంతాల్లో నష్టపోయిన ముగ్గురు బాధితులతో నేనే స్వయంగా మాట్లాడాను. ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే... ముగ్గురూ ఉన్నత విద్యావంతులే, సమాజంపై పూర్తి అవగాహన ఉన్నవారే. అయినప్పటికీ 'ఇలాంటి మోసాలు మా దాకా రావు కదా' అనే అమాయకత్వం, అతి ధీమాతో మొదటి లావాదేవీ జరిగినప్పుడే అలర్ట్ కాకపోవడం వల్లే ఇంత భారీ మొత్తాన్ని కోల్పోయారు. బాధితులు ప్రదర్శించిన నిర్లక్ష్యం, కేటుగాళ్ల మాయాజాలం ఎంత ప్రమాదకరంగా మారాయో ఈ మూడు ఘటనలే నిదర్శనం.నగరంలో పేరుపొందిన ఓ ప్రముఖ వ్యాపార సంస్థ అకౌంటెంట్ గుర్తుతెలియని జిప్ ఫైల్ ఓపెన్ చేసి, సీఈఓ డీపీతో వచ్చిన నకిలీ వాట్సాప్ సందేశాన్ని రోజూవారీ లావాదేవీల్లో వచ్చే ఓటీపీ క్లియరెన్స్‌లాగే పొరబడి ఏకంగా రూ. 2.70 కోట్లు బదిలీ చేసేశారు; ఎనిమిది రోజుల పాటు నిధులు మళ్లుతున్నా, బ్యాంక్ సందేశాలు వస్తున్నా ఆ సంస్థ యాజమాన్యం గమనించకపోవడం తీవ్ర నిర్లక్ష్యం. మరో ఉదంతంలో 72 ఏళ్ల వృద్ధురాలిని సీబీఐ, ఈడీ, మనీ లాండరింగ్ పేరుతో 'డిజిటల్ అరెస్ట్' చేశామంటూ 20 రోజుల పాటు భయపెట్టి, ఆమె బంగారాన్ని సైతం అమ్మించి రూ. 2.12 కోట్లు కాజేశారు. ఇక విదేశాల్లో పనిచేసి నగరానికి వచ్చిన ఓ ప్రముఖ వైద్యుడు గత పదేళ్లుగా స్టాక్ మార్కెట్లో ట్రేడింగ్ చేస్తున్న అనుభవజ్ఞుడే అయినప్పటికీ, ఇన్‌స్టాగ్రామ్‌లో రోజుకు 5 నుంచి 20 శాతం లాభాలంటూ వచ్చిన ప్రకటనల మాయలో పడి నకిలీ ట్రేడింగ్ యాప్‌లో రూ. 52.51 లక్షలు పోగొట్టుకున్నారు.సైబర్ నేరాలపై గౌరవ ముఖ్యమంత్రి గారు, డీజీపీ గారు, పోలీస్ విభాగం తరపున మేం నిరంతరం హెచ్చరిస్తూనే ఉన్నాం. 'జాగృత్ హైదరాబాద్ - సురక్షిత్ హైదరాబాద్' పేరుతో ఏడాది కాలంలోనే దాదాపు 11,417 అవగాహన సదస్సులు నిర్వహించి సుమారు 5.06 లక్షల మందికి అవగాహన కల్పించాం. అయినప్పటికీ ప్రజలు మేమిచ్చే అడ్వైజరీలను చాలా లైట్ గా తీసుకుంటున్నారు. అసలు మన దేశ చట్టంలో ఎక్కడా 'డిజిటల్ అరెస్ట్' అనే భావనే లేదని, ఏ దర్యాప్తు సంస్థా ఆన్‌లైన్‌లో నగదు డిమాండ్ చేయదని ఎన్నిసార్లు చెబుతున్నా భయాందోళనలకు లోనవుతున్నారు. మరోవైపు బ్యాంకుల నుంచి విడతలవారీగా కోట్ల రూపాయల సొమ్ము డెబిట్ అవుతుంటే ఖాతాదారులను అప్రమత్తం చేయడంలో బ్యాంకు అధికారులు పట్టించుకోవడం లేదు. ఇది నాకు జరగదులే అని నిర్లక్ష్యంగా ఉండకండి, 'నాక్కూడా జరగొచ్చు' అన్న స్పృహతో అనుక్షణం అప్రమత్తంగా ఉండండి. గుర్తుతెలియని లింకులు, ఫైల్స్ తెరవకండి, అపరిమిత లాభాల ప్రకటనలను గుడ్డిగా నమ్మకండి.గుర్తుతెలియని బెదిరింపు కాల్స్ వచ్చినప్పుడు ఎట్టిపరిస్థితుల్లోనూ ప్యానిక్ కావొద్దు; కుటుంబ సభ్యులకు చెప్పడంతో పాటు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి లేదా డయల్ 112 కు ఫోన్ చేయండి. ముఖ్యంగా ఇంట్లోని వృద్ధుల ప్రవర్తనను పిల్లలు ఎప్పటికప్పుడు గమనిస్తూ వారికి నైతిక స్థైర్యాన్ని అందించాలి. ఒకవేళ ఎవరైనా దురదృష్టవశాత్తూ మోసపోతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా అత్యంత కీలకమైన 'గోల్డెన్ అవర్'లో వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయండి లేదా ఎఎఎవతీఎతీఅఎవ.స్రశీజ.అఅ లో ఫిర్యాదు చేయండి. గుర్తుంచుకోండి... అప్రమత్తతే సైబర్ నేరాలకు అసలైన విరుగుడు!

నార్నె శ్రీనివాసరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దొడ్ల వెంకటేష్ గౌడ్

కూకట్‌పల్లి, అక్టోబర్ 14 (మీడియా టుడే ప్రతినిధి)



హైదర్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ నార్నె శ్రీనివాసరావు జన్మదినం సందర్భంగా ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోశెట్టిగౌడ్, వెంకట్ నాయక్, రవీందర్ తదితరులు పాల్గొని శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

గుడిబండలో ఆపరేషన్ శుభ్రత -- డ్రై డే కార్యక్రమం

డెంగ్యూ, అంటువ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు

కోడాడ, అక్టోబర్ 14 (మీడియా టుడే)-:



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గుడిబండ గ్రామ పంచాయతీ పరిధిలో ఆపరేషన్ శుభ్రత -- డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో అంటువ్యాధులు, డెంగ్యూ, దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య ఆధ్వర్యంలో, గ్రామ కార్యదర్శి అవినాష్ రెడ్డి సారథ్యంలో, హెల్త్ డిపార్ట్‌మెంట్ సహకారంతో గ్రామంలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం, దోమల వృద్ధిని అరికట్టడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విబిజి రామ్ జీ పథకం కింద అర్హులందరికీ ఉపాధి కల్పించాలి

నీటి సంరక్షణ పనులు విరివిగా చేపట్టాలి: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.

నిర్మల్ కలెక్టరేట్:(మీడియా టుడే సబ్ ఎడిటర్)
అక్టోబర్ 14, 2026

గ్రామీణ ప్రాంతాల్లో వివిజి రామ్ జీ పథకం అమలు, అర్హులకు ఉపాధి కల్పన, నీటి సంరక్షణ పనులు చేపట్టే అంశాలపై జిల్లా కలెక్టర్ బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో వివిజి రామ్ జీ జాబ్ కార్డులు కలిగిఉన్న ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకుగానూ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, క్షేత్ర సహాయకులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రస్తుతం ఎల్ నినో ప్రభావం చేత వ్యవసాయం, తదితర అంశాల్లో ఉపాధి అవకాశాలు తగ్గే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరికీ వివిజి రామ్ జీ కింద 125 రోజుల పని కల్పించాలన్నారు. ఉపాధి కల్పన ద్వారా పేదలకు ఆర్థికంగా తోడ్పాటు అందించినట్లవుతుందన్నారు. ఈ పథకం కింద 375 రకాల పనులు చేసుకోవచ్చని, జిల్లాలో అవకాశం ఉన్న పనులు చేపట్టాలని సూచించారు. ప్రతి ఒక్కరూ పనికి వెళ్లేలా ప్రజల్ని ప్రోత్సహించాలని తెలిపారు. నీటి సంరక్షణ పనులకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. దీనిద్వారా పేదలకు ఉపాధి కల్పించడమే కాకుండా, భూగర్భ జలాల సంరక్షణకు తోడ్పడినవారమవుతామని తెలిపారు. ఈ సమావేశంలో ఇన్ ఛార్జి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేశ్, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిపిఓ శ్రీనివాస్, ఎంపీడీవోలు, ఇతర అధికారులు,



సిబ్బంది పాల్గొన్నారు.

ఓటరు నమోదు ప్రక్రియపై బీఆర్ఎస్ నాయకులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దిశానిర్దేశం

కూకట్‌పల్లి, అక్టోబర్ 14
(మీడియా టుడే ప్రతినిధి)



ఎస్ఐఆర్ (ూ×=) ప్రక్రియతో పాటు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు అంశాలపై కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా కృషి చేయాలని నాయకులకు సూచించారు.ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రజలకు వివరించి, ఓటరు నమోదు ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు నాయకులు చొరవ చూపాలని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, అర్హులైన వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని దిశానిర్దేశం చేశారు.ఓటరు నమోదు విషయంలో ప్రజలకు ఏవైనా సందేహాలు లేదా ఇబ్బందులు ఎదురైతే తన కార్యాలయాన్ని సంప్రదించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా మానసిక దివ్యాంగులకు అన్నదానం

సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకం-బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్ల -శ్రీలత రెడ్డి



కోడాడ, అక్టోబర్ 14 (మీడియా టుడే):
భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్స వాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా కోడాడ పట్టణంలోని శనగల రాధాకృష్ణ ట్రస్ట్‌లో మానసిక దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సూర్యాపేట జిల్లా బీజేపీ దివ్యాంగుల సెల్ జిల్లా కన్వీనర్ ఏమిరెడ్డి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా బీజేపీ అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా, సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి మేలు చేసేలా జరుపుకోవడం అభినంద నీయమన్నారు. దివ్యా ంగులు, నిరుపేదలు, వెనుకబడిన వర్గాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.మానసిక దివ్యాంగులకు ఆప్యాయత, ఆదరణ అందించడంతో పాటు వారి ఆత్మగౌరవాన్ని కాపాడుతూ సమాజంలో సమాన అవకాశాలు కల్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సేవాభావంతో అవసరమైన వారికి సహాయం అందించడం ద్వారా సమాజ అభివృద్ధికి తోడ్పడవచ్చని తెలిపారు. మానసిక దివ్యాంగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఏమిరెడ్డి శంకర్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్, దివ్యాంగుల సెల్ జోనల్ ఇన్‌చార్జ్ గోలి ప్రభాకర్, జిల్లా కోశాధికారి తాళ్ల నరేందర్ రెడ్డి, జిల్లా ప్రవాసి సెల్ కన్వీనర్ జల్లా జనార్దన్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు పరశురామ్, బీజేపీ నాయకుడు సత్యరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ ద్వారా పావనికి రూ.2 లక్షల ఆర్థిక సాయం. మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, అక్టోబర్ 14 (మీడియా టుడే ప్రతినిధి)




ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ.2 లక్షల ఎల్ఓసీ చెక్కును కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బుధవారం తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారురాలు తాడిపెట్టి పావనికి అందజేశారు. అల్లాపూర్ డివిజన్‌కు చెందిన పావని (తండ్రి: టి. నాగరాజు)కు మంజూరైన ఈ చెక్కును ఎమ్మెల్యే అందించారు. ఆర్థిక సాయం అందించినందుకు లబ్ధిదారురాలు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రశాంతంగా ముగిసిన నైపుణ్య శిక్షణ

-నైపుణ్య శిక్షణతో మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు.

-మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి.

మహబూబ్ నగర్, అక్టోబర్ 14.(మీడియాటుడే ప్రతినిధి):-
మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి. ప్రత్యేక సహకారం నిరుద్యోగ మహిళలకు నైపుణ్య శిక్షణ అందించి, వారిని స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహించాలనే లక్ష్యంతో మహబూబ్‌నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా రెండవ రోజు మహిళా అభ్యర్థులకు నిర్వహించిన ప్రాక్టికల్ పరీక్షలు రెండో రోజు ప్రశాంతంగా ముగిశాయి. ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సహకారంతో వివిధ కోర్సుల్లో శిక్షణ పొందుతున్న మహిళా అభ్యర్థులకు ఈ పరీక్షలను నిర్వహించారు. మహబూబ్‌నగర్ ఫస్ట్ శిక్షణ కేంద్రంతో పాటు, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలోని మెప్మా కార్యాలయంలో వివిధ వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ పొందుతున్న నిరుద్యోగ మహిళా అభ్యర్థులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. శిక్షణ సమయంలో నేర్చుకున్న అంశాలపై అభ్యర్థులకున్న అవగాహన, పనితీరు, ఆచరణాత్మక నైపుణ్యాలను అంచనా వేసే ఉద్దేశంతో ప్రాక్టికల్ పరీక్షలను నిర్వహించారు. అభ్యర్థులు తమకు అందించిన శిక్షణలో నేర్చుకున్న నైపుణ్యాలను పరీక్షల్లో ప్రదర్శించారు. పరీక్షల నిర్వహణ తీరును మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, ఇన్‌చార్జి నిజలింగప్ప పరిశీలించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా ఏర్పాట్లను పర్యవేక్షించారు. అభ్యర్థులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఆచరణలో ఎలా ఉపయోగిస్తున్నారనే విషయాన్ని పరిశీలించారు. నైపుణ్య శిక్షణ ద్వారా మహిళలు తమకు ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రావీణ్యం సంపాదించి, ఉద్యోగ అవకాశాలను పొందడంతో పాటు సొంతంగా ఉపాధి కార్యకలాపాలను ప్రారంభించేందుకు కూడా అవకాశం ఉంటుంది. తద్వారా కుటుంబ ఆదాయానికి తోడ్పడటంతో పాటు ఆర్థిక స్వావలంబన సాధించవచ్చు. మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి,



వారి నైపుణ్యాలను ఉపాధి అవకాశాలుగా మలచడానికి ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఉపయోగపడతాయి. మహిళలకు నైపుణ్య శిక్షణ అందించడం అనేది కేవలం ఒక కోర్సును నేర్పించడమే కాకుండా, వారి భవిష్యత్తుకు ఉపాధి మార్గాలను సృష్టించే ప్రక్రియగా భావించవచ్చు. సరైన శిక్షణ, ప్రాక్టికల్ అనుభవం, నిరంతర ప్రోత్సాహం లభిస్తే మహిళలు వివిధ రంగాల్లో రాణించగలుగుతారు. ఈ దిశగా నిరుద్యోగ మహిళలకు అవకాశాలు కల్పించే కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వడం అభినందనీయమని పలువురు అభినందించారు.

ఒడిశా నూతన గవర్నర్‌గా సీనియర్ దళిత నేత, మాజీ ఎంపీ బ్రిజ్ మోహన్ రామ్ నియామకం

చిలుకూరు, అక్టోబర్ 14 మీడియా టుడే



ఒడిశా నూతన గవర్నర్‌గా సీనియర్ దళిత నేత, మాజీ ఎంపీ బ్రిజ్ మోహన్ రామ్ నియామకం కావడం పట్ల బిజెపి చిలుకూరు మండల పార్టీ అధ్యక్షులు పారేలి మహేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతన గవర్నర్‌కు ఆయన తన హృదయపూర్వక మరియు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ నియామకం ద్వారా సమాజంలో వెనుకబడిన, అణగారిన వర్గాలకు బిజెపి పార్టీ ఇస్తున్న ప్రాధాన్యత మరోసారి రుజువైందని పారేలి మహేష్ కొనియాడారు. ఒక సాధారణ రజక (ధోబీ) కులానికి చెందిన వ్యక్తిని రాష్ట్ర అత్యున్నత రాజ్యాంగబద్ధమైన గవర్నర్ పదవికి ఎంపిక చేయడం కేవలం బిజెపి పార్టీకే సాధ్యమైందని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా పారేలి మహేష్ మాట్లాడుతూ... "సమాజంలో చిట్టచివరి వరుసలో ఉన్న వ్యక్తికి కూడా అత్యున్నత పదవులు కట్టబెట్టి గౌరవించే ఏకైక పార్టీ బిజెపి. దేశ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం, గౌరవ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారు తీసుకున్న ఈ నిర్ణయం రజక సామాజిక వర్గానికి, మొత్తం దళిత సమాజానికి గర్వకారణం. బ్రిజ్ మోహన్ రామ్ గారి సుదీర్ఘ రాజకీయ అనుభవం ఒడిశా రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఎంతో ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాను," అని పేర్కొన్నారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా, సామాజిక న్యాయానికి నిలువెత్తు రూపంగా నిలిచిన బిజెపి పార్టీ అధిష్టానానికి ఈ సందర్భంగా చిలుకూరు మండల బిజెపి తరఫున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశాం

ఈ నెల 15, 16 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు

నిజామాబాదు అక్టోబర్ 14 (మీడియా టుడే ప్రతినిధి):
స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 15, 16 తేదీలలో జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు (స్పెషల్ క్యాంపెయిన్) నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఈ స్పెషల్ క్యాంపెయిన్ సందర్భంగా ప్రతి బూత్ లెవల్ అధికారి (బీఎల్ఓ) తమకు కేటాయించిన నిర్దేశిత ప్రదేశంలో అందుబాటులో ఉంటారని అన్నారు. ఓటర్లకు అవసరమైన ఫారం-6, ఫారం-7, ఫారం-8లతో పాటు ముసాయిదా ఓటరు జాబితాను అందుబాటులో ఉంచడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాల్సిన వారు ఫారం-6 ద్వారా, ఓటరు జాబితాలోని పేర్ల తొలగింపు లేదా అభ్యంతరాలకు ఫారం-7 ద్వారా, ఓటరు వివరాల్లో మార్పులు, సవరణలు, చిరునామా మార్పు వంటి వాటికి ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సంబంధిత బూత్ లెవల్ అధికారులతో పాటు బూత్ లెవల్ ఏజెంట్లు కూడా అందుబాటులో ఉండాలని,



ముసాయిదా ఓటరు జాబితాను ఓటర్లు పరిశీలించేందుకు సహకరించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ముసాయిదా ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో పరిశీలించుకోవడంతో పాటు, అవసరమైన సవరణలు, మార్పులు లేదా కొత్తగా ఓటరు నమోదు కోసం స్పెషల్ క్యాంపెయిన్ రోజుల్లో తమ సమీప పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

భువనేశ్వరి దేవాలయంలో బండి రమేష్ ప్రత్యేక పూజలు

కూకట్‌పల్లి, అక్టోబర్ 14
(మీడియా టుడే ప్రతినిధి)



కూకట్‌పల్లి గ్రామంలోని ద్వాదశ జ్యోతిర్లింగ భువనేశ్వరి దేవాల యంలో జరుగుతున్న శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు గాయత్రీ దేవి అవతారంలో దర్శనమిస్తున్న అమ్మవారిని తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న బండి రమేష్ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ప్రార్థించారు. శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో ఆధ్యాత్మిక భావాన్ని, భక్తిశ్రద్ధలను పెంపొందిస్తున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, గాలి బాలాజీ, గొట్టుముక్కల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మైసమ్మ దేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు: అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

మీడియా టుడే న్యూస్ సైదాపూర్
ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 14



అంబర్‌పేట్,జైస్వాల్ గార్డెన్‌లోని శ్రీ శ్రీ శ్రీ మైసమ్మ దేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు అమ్మవారు శ్రీ అన్నపూర్ణ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ ఉదయం నుండి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, హోమాలు, కుంకుమార్చనలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకల్లో కాలనీవాసులు, పలువురు ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో అంబర్‌పేట్ మాజీ కార్పొరేటర్ పద్మా వెంకట్ రెడ్డి, గోల్నాక మాజీ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్, అంబర్‌పేట్ అడిషనల్ డి.సి.పి. నర్సయ్య ముఖ్య అతిథులుగాహాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు చెరుకు యాదవరెడ్డి, ప్రధాన కార్యదర్శి సి.హెచ్. ఇంద్రసేన్ యాదవ్, చైర్మన్ ఎన్. రమేష్ గౌడ్, ఉపాధ్యక్షులు కె. దిలీప్ గౌడ్, కోశాధికారి పి. వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు. అలాగే చీఫ్ సలహాదారులు జి. ప్రసన్నాంజనేయులు, జి. సురేందర్, ఎ. రామగౌడ్, బి. మధుసూదన్ చారి, పి. శ్రీహరి చారిలతో పాటు కమిటీ సభ్యులు పి. రామస్వామి, కె. ఈశ్వరయ్య, కె. అశోక్ కుమార్, టి. కృష్ణవేణి పాల్గొన్నారు.ఇంకా ఈ కార్యక్రమం లోకాలనీవాసులు లక్ష్మయ్య గౌడ్, ఎ. సత్యనారాయణ, చింతల శ్రీనివాస్ ముదిరాజ్, స్వామి గౌడ్, పర్వాతలు, కె. సత్యనారాయణ, శ్రీనివాస్ గౌడ్, విజయ్ బాబు, శ్రీనివాస్ గుప్తా, కె. శ్రీధర్, రాకేష్, నరేష్, రాంచందర్ రావు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్‌పల్లి, అక్టోబర్ 14 (మీడియా టుడే ప్రతినిధి)



కూకట్‌పల్లిలోని ఎన్ఆర్‌సీ గార్డెన్స్‌లో జరిగిన కేశమోని కుటుంబ వివాహ వేడుకకు మిత్రుడు ఒగ్గు మల్లేష్ యాదవ్ ఆహ్వానం మేరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు చందన, రాకేష్ కుమార్‌లను అభినందించి, వివాహ శుభాకాంక్షలు తెలిపారు. నూతన దంపతులు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు.

ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎడ్ల అనిల్ రెడ్డి

ఏకగ్రీవంగా ప్రకటించిన జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్

జేడి మల్లంపల్లి, అక్టోబర్ 14,(మీడియా టుడే)



ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా మల్లంపల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు ఎడ్ల అనిల్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్ ఈ నియామకాన్ని అధికారికంగా ప్రకటించారు.రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి ఉ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు తెలిపారు. అలాగే రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి, రాష్ట్ర సెక్రటరీ కుంజా సూర్య సూచనలు, మల్లంపల్లి మండల అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీకాంత్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ల్యాద శ్యామ్ రావు ఆదేశానుసారం ఈ ఎంపిక జరిగింది.ఈ సందర్భంగా జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్ మాట్లాడుతూ.. ములుగు జిల్లాలో యువజన కాంగ్రెస్ బలోపేతానికి అనిల్ రెడ్డి కృషి చేయాలని ఆకాంక్షించారు. సీనియర్ మరియు జూనియర్ నాయకుల సమన్వయంతో రానున్న ఎన్నికల్లో మల్లంపల్లిని క్లీన్ స్వీప్ చేయాలని ఆశాభావం వ్యక్తం చేస్తూ ఎడ్ల అనిల్ రెడ్డికి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల నమోదును సద్వినియోగం చేసుకోవాలి

నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంబి వంశీ

నర్సంపేట అక్టోబర్ 14 మీడియా టుడే న్యూస్



నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల నమోదు కార్యక్రమాన్ని నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంబి వంశీ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవడానికి అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ సూచించిన ఎమ్మెల్సీ అభ్యర్థికి నర్సంపేట నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీ అందించేలా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కంకణబద్ధులై పనిచేయాలని పిలుపునిచ్చారు.నియోజకవర్గంలో అర్హులైన పట్టభద్రులందరూ తమ ఎమ్మెల్సీ ఓటును తప్పనిసరిగా నమోదు చేసుకునేలా నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు అత్యధిక సంఖ్యలో ఎమ్మెల్సీ ఓట్లు నమోదు చేయించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పంబి వంశీ విజ్ఞప్తి చేశారు.

నూతన కార్యవర్గాన్ని అభినందించిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి

పటాన్ చెరు ప్రతినిధి,
మీడియా టుడే, అక్టోబర్ 14 :



రామచంద్రాపురంలోని మా నివాసంలో నూతనంగా నియమితులైన సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గ బీజేపీ డివిజన్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు నన్ను మర్యాదపూ ర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నికైన అందరికీ హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకూ చేరవేస్తూ, స్థానిక ప్రజా సమస్యలపై ఎల్లప్పుడూ ప్రజాక్షేత్రంలో
పోరాడుతూ పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చాను.?ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోదావరి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మూల మంత్ర హోమం

నడిగూడెం, అక్టోబర్ 14. మీడియా టుడే:



స్థానిక శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో రెండు రోజులుగా శిఖర ప్రతిష్ట మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. బుధవారం మూలమంత్ర హోమం ఘనంగా భక్తశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఈ హోమంలో పాల్గొని భగవంతుడు కృపకు పాత్రలు అయ్యారు. ఆలయ అర్చకులు రాజశేఖర శర్మ ఆధ్వర్యంలో అర్చక బృందం నిర్వహించిన హోమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. యంత్ర స్థాపన, శిఖర స్థాపన, మహా పూర్ణాహుతి, మంగళ నీరాజనం కార్యక్రమాలను అత్యంత వైభోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు దంపతులు పీటలపై కూర్చున్నారు. రెండు రోజులుగా శిఖర ప్రతిష్ట కార్యక్రమాలను భక్తులు కనులవిందుగా తిలకించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు. తీర్థప్రసాదాల స్వీకరణ అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రేపాల పురుషోత్తం, మొరిశెట్టి రమణారావు, మహేష్, శ్రీనివాసరావు, దయాకర్, సూరిబాబు, మోహన్ రావు, చంద్రమోహన్, పసుపులేటి బిక్షం, మండవ వెంకటేశ్వరరావు, కృష్ణయ్య, బాలాజీ నాయక్, బెల్లంకొండ సత్యనారాయణ, భవిరిశెట్టి వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు. అనంతరం దాతలను, అర్చక బృందాన్ని ఘనంగా సన్మానించారు.

డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ జన్మదినం సందర్భంగా ఉచిత రక్తదాన శిబిరం

మిర్యాలగూడ, అక్టోబర్ 14 (మీడియా టుడే):



మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ జనరల్ సెక్రటరీ చిలుకూరి బాలకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత రక్తదాన శిబిరంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన దాతలకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి కేక్ కట్ చేసి చిలుకూరి బాలకృష్ణ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రక్తదానం వంటి సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని, రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు. యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ నిబద్ధతతో విధులు నిర్వహించాలి

పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ నేర నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా నిరంతరం వాహన తనిఖీలు నిర్వహించాలి.

జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే. ఐపీఎస్



రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్
మీడియా టుడే , అక్టోబర్ 14

: జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, పెండింగ్ కేసుల త్వరితగతిన పరిష్కారం, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి పోలీస్ అధికారి సమర్థవంతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ ఆదేశించారు . బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో నిర్వహించిన నేర సమీక్ష సమావేశంలో పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసుల పురోగతిని సమీక్షించారు. ఆయా కేసుల్లో నిందితుల అరెస్టు, దర్యాప్తు పురోగతి, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్ దాఖలు తదితర అంశాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ, ప్రతి కేసులో నిర్ణీత కాలవ్యవధిలో దర్యాప్తు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...ప్రతి పోలీస్ అధికారి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ నిబద్ధతతో, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులపై శాఖాపరమైన చర్యలు తప్పవని,అదే సమయంలో సమర్థవంతంగా, బాధ్యతాయుతంగా పనిచేసే అధికారులకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతి అధికారి తన పరిధిలోని సిబ్బంది పనితీరు, ప్రవర్తన, విధుల నిర్వహణతో పాటు వారి కదలికలపై నిరంతరం పర్యవేక్షణ కలిగి ఉండాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తూ, చట్టపరిధిలో సమస్యలను పరిష్కరించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అవసమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలన్నారు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను నిర్ణీత గడువులోగా దర్యాప్తు పూర్తి చేసి, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, పోక్సో కేసుల్లో దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్ దాఖలు, కోర్టు విచారణకు సంబంధించిన అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు.జిల్లాలో దొంగతనాల నివారణకు రాత్రి సమయాల్లో పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయాలని, నేరాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనుమానాస్పద వ్యక్తులు, కదలికలపై అప్రమత్తంగా ఉంటూ నేరాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు, జూదం ,అక్రమ ఇసుక రవాణా, అక్రమ పిడియాస్ రైస్ రవాణా తదితర అసాంఘిక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడం, నేరాలను ముందస్తుగా అరికట్టడం లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్‌ను నిరంతరం కొనసాగించాలని ఆదేశించారు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజు వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారుదుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జన శోభాయాత్ర ముగిసే వరకు ఉత్సవ నిర్వాహకులు, కమిటీ సభ్యులతో సమన్వయం చేసుకుంటూ శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చూడాలని సూచించారు.ఈ సమావేశంలో డిఎస్పీ లు నాగేంద్రచారి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు , సి.ఐ లు, ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్యాలయ శ్రేష్ఠతపై గీతంలో యాజమాన్య వికాస కార్యక్రమం

హెటెరో సహకారంతో నిర్వహిస్తున్న స్కూల్ ఆఫ్ బిజినెస్ -పాల్గొంటున్న వివిధ సంస్థల ప్రతినిధులు

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 14 :

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ (జీఎస్బీ), ప్రముఖ ఫార్మాస్యూటికల్ కంపెనీ హెటెరో సహకారంతో, 'భావ వ్యక్తీకరణ, సహకారం, నిబద్ధత: కార్యాలయంలో అత్యుత్తమ పనితీరు కోసం మూడు 'సీ'ల ప్రయోజనం' పేరిట రెండు రోజుల యాజమాన్య వికాస కార్యక్రమాన్ని (ఎండీపీ) జ్యోతి ప్రజ్వలనతో బుధవారం లాంఛనంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమాన్ని, హెటెరో అభ్యసన, అభివృద్ధి విభాగాధిపతి డాక్టర్ శ్రీనివాసన్, కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ కున్మన్ మిశ్రా, సంస్థాగత అభివృద్ధి-మానవ వనరుల నిర్వహణ విభాగం చైర్ డాక్టర్ కె.ఎన్. రేఖలతో కలిసి జీఎస్బీ డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా ప్రారంభించారు. తన స్వాగతోపన్యాసంలో, డాక్టర్ దివ్య కీర్తి గుప్తా గీతం నిర్వహిస్తున్న కోర్సులు, అత్యాధునిక మౌలిక సదుపాయాలు, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, బహుళ విషయ విధానం, ఉదార విద్యా చట్రం (లిబరల్ ఎడ్యుకేషన్), ఉత్సాహభరితమైన ప్రాంగణ సంస్కృతిని పరిచయం చేశారు. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశాన్ని నొక్కి చెబుతూ, ఆమె వివిధ రంగాల నుంచి వచ్చిన ప్రతినిధులు తమ అభ్యాస ఫలితాలను గరిష్ఠంగా పెంచుకోవడానికి ఆలోచనలను మార్పిడి చేసుకోవాలని, వృత్తిపరమైన అనుభవాలను పంచుకోవాలని, చర్చలలో చురుకుగా పాల్గొనాలని ప్రోత్సహించారు. నేటి అభివృద్ధి చెందుతున్న కార్యక్షేత్రంలో నిరంతర అభ్యాసం, వృత్తిపరమైన అభివృద్ధి యొక్క ప్రాముఖ్యతను డాక్టర్ శ్రీనివాసన్ వివరించారు. గీతం వర్సిటీ వంటి విద్యా వాతావరణానికి తిరిగి రావడం వృత్తి నిపుణులకు వారి జ్ఞానాన్ని పునరుద్ధరించుకోవడానికి, వారి నైపుణ్యాలను మెరుగుపరచ ుకోవడానికి, కొత్త దృక్కోణాలను పొందడానికి ఒక అవకాశాన్ని అందిస్తుందన్నారు. ఉద్యోగుల అభివృద్ధి పట్ల హెటెరో యొక్క నిబద్ధతను ప్రముఖంగా ప్రస్తావిస్తూ, అభ్యాసం, శిక్షణా కార్యక్రమాలలో సంస్థ యొక్క నిరంతర పెట్టుబడిని ఆయన పునరుద్ఘాటిం చారు. అలాగే, ఇందులో పాల్గొంటున్న ప్రతినిధులందరినీ ప్రశ్నలు అడగమని, ఆలోచనలను ఇతరులతో పంచుకోవాలని, వారి వృత్తి జీవితంలో సానుకూల మార్పును తీసుకురావడానికి అభ్యాస వాతావరణాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ప్రోత్సహించారు. డాక్టర్ కె.ఎన్. రేఖ రెండు రోజుల కార్యక్రమ వివరాలను సదస్యులకు తెలియజేశారు. నిష్పాపట్యం, బృంద కృషి, సహకార అభ్యాసం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అర్థవంతమైన చర్చలను, సామూహిక సమస్య-పరిష్కారాన్ని, సమావేశాలలో చర్చించిన భావనల ఆచరణాత్మక అనువర్తనాన్ని ప్రోత్సహించేలా రూపొందించిన ఒక గ్రూపు అసైన్ మెంట్ గురించి తెలియజేశారు. తొలి రోజు, డాక్టర్ రేఖ, డాక్టర్ హనీ కనోజియాల ఆధ్వర్యంలో కమ్యూనికేషన్, సహకారంపై సెషన్లు జరిగాయి. ఆ తరువాత డాక్టర్ కున్మన్ మిశ్రా, డాక్టర్ రేఖల ఆధ్వర్యంలో కార్యాలయ ప్రవర్తనలు, లెర్నింగ్ లాగ్, కీలక అంశాలపై సెషన్లు నిర్వహించారు. జట్టు కృషి, సహకార అభ్యాస సూత్రాలను బలోపేతం చేసే లక్ష్యంతో ఇచ్చిన గ్రూపు అసైన్ మెంటుతో ఆ రోజు ముగిసింది. ఇక గురువారం, కార్యాలయానికి సంబంధించిన ఇతర అంశాలతో పాటు, సమయ నిర్వహణ, ప్రాధాన్యత, యాజమాన్య దృక్పథం,




జవాబుదారీతనం వంటి అవసరమైన వృత్తిపరమైన సామర్థ్యాలపై దృష్టి సారిస్తారు. ఇందులో పాల్గొనేవారు తమ వృత్తిపరమైన సామర్థ్యాన్ని బలోపేతం చేసుకోవడానికి, నేర్చుకున్న విషయాలను ఆచరణాత్మక కార్యాలయ ఫలితాలుగా మార్చడానికి సహాయపడేలా రూపొందించారు. ఈ రెండు రోజుల కార్యక్రమంలో వివిధ పరిశ్రమలకు చెందిన సుమారు 30 మంది నిపుణులు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమం ద్వారా, గీతం బిజినెస్ స్కూలు, హెటెరో సంస్థలు అవసరమైన కార్యాలయ సామర్థ్యాలను బలోపేతం చేయడం, సమర్థవంతమైన భావప్రసారం, సహకారాన్ని ప్రోత్సహించడం, జవాబుదారీతనం యొక్క సంస్కృతిని పెంపొందించడం, నిరంతరం వృత్తిపరమైన అభివృద్ధిని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. సమర్థవంతమైన, సహకార స్ఫూర్తి గల, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న నిపుణులను అభివృద్ధి చేయడంలో విద్య, పారిశ్రామిక రంగాల ఉమ్మడి నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తోంది.

ఏడు గ్రామాల ప్రజల చిరకాల వాంఛ నెరవేరబోతున్న వేళ

కోదాడ నియోజకవర్గ రహదారుల అభివృద్ధికి 52.50 కోట్ల నిధులు మంజూరు

మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల కృషితో రహదారుల విస్తీర్ణం పటిస్తీకరణకు పరిపాలన అనుమతులు

ఈ రహదారిని పంచాయతీ రాజు నుండి ఆర్ అండ్ బి కి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ



చిలుకూరు, అక్టోబర్ 14 మీడియా టుడే

కోదాడ నియోజకవర్గం లో భాగమైన చిలుకూరు మండలంలోని ఏడు గ్రామాలకు రవాణా సౌకర్యం కలిగినటువంటి రోడ్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 27 కోట్లు మంజూరు చేసిందని ఆయా గ్రామల ప్రజలు వారి సంతోషాన్ని వ్యక్తపరిచారు. కోదాడ పాత జాతీయ రహదారి ఎన్ హెచ్ 9 నుండి కొండాపురం వరకు 12.2 కిలోమీటర్ల మేర రహదారి విస్తీర్ణ పటిస్తీకరణకు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రభుత్వ స్థాయిలో కృషి చేశారని ఆయా గ్రామాల ప్రజలు కోదాడ కటకమగుడం రోడ్ బైపాస్ జంక్షన్ వద్ద పాలాభిషేకాన్ని నిర్వహించారు ఈ రహదారి అభివృద్ధి చేయడం వలన ఆయా గ్రామాల మధ్య ప్రవాణా సౌకర్యం మెరుగుపడుతుంది ముఖ్యంగా రైతులు వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తరలించేందుకు, విద్యార్థులు విద్యాసంస్థలకు వెళ్లేందుకు, ప్రజలు వైద్య ఇతర అవసరాల కోసం ప్రయాణించేందుకు సౌకర్యవంతంగా మారుతున్నాయి చాలాకాలంగా ఆయా గ్రామాల ప్రజలు కొంచెం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రికి ఎమ్మెల్యేకి తెలియపరచి ఆ రోడ్డు వెళుతున్న గ్రామాల సర్పంచులు కూడా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి వినతి పత్రం అందించారు రోడ్డు వచ్చిన సందర్భంగా కటకం గూడెం రోడ్డు జంక్షన్ వద్ద కుమార్ రెడ్డి,పద్మావతి రెడ్డికి పాలాభిషేకం చేస్తూ మిఠాయిలు పంచుకొని వారి సంతోషాన్ని వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో వంగవీటి రామారావు, వంటిపులి వెంకటేష్ , చిలుకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీత వెంకన్న, ప్రధాన కార్యదర్శి పిండ్రాతి హనుమంతరావు, రామపురం గ్రామ సర్పంచ్ వేమూరి సతీష్ కుమార్, భాస్కర విజయ్, గన్నా అశోక్, రాయబారపు వెంకటేశ్వర్లు, నల్లబోతు సత్యనారాయణ, పాయిలి కోటేశ్వరరావు, షేక్ హస్సేన్,మీసాల లింగయ్య, షేక్ రహీం, తాడేపల్లి లింగయ్య, మీసాల సుమంత్, షేక్ షరీఫ్,కుక్కడపు శ్రీను, షేక్ యూసఫ్, నిదానం సోమయ్య,షేక్ ఖాసిం రాయబారపు కృష్ణ, అల్లి మంగయ్య, అల్లి బాబు అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దలు సర్పంచులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

డిపో కార్యదర్శులకు సన్మానంఎన్నికలలో గెలుపొందిన ఐక్య కూటమి ,డిపోకార్యదర్శులుఎంప్లాయిస్ యూనియన్



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 14

హుజురాబాద్,నియోజకవర్గం లోని ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం హుజూరాబాద్ డివిజన్ శాఖ వారి ఆధ్వర్యంలో హుజురాబాద్ డిపోలో నూతనంగాఆర్టీసీ గుర్తింపు సంఘం జరిగిన ఎన్నికలలో గెలుపొందిన ఐక్య కూటమి డిపోకార్యదర్శులు, ఎంప్లాయిస్ యూనియన్ ఎం.రమేష్, టీఎంయూ శివ దయాల్,సింగ్,హుజురాబాద్ డిపో ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, న్యాయవాది ముక్కెర రాజుని మరియు ప్రజా సంఘాల నాయకులు వేల్పుల రత్నంను ఘనంగా వారిని సన్మానించారు.రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను త్వరగా ఇప్పించాలని, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా పలువురు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘంజిల్లా ఉపాధ్యక్షులు కొలిపాక సమ్మయ్య, జగ్జీవన్ రామ్ కమిటీ అధ్యక్షులు మట్టెడ ప్రకాష్, బీసీ ప్రజాస్వామ్య వేదిక అధ్యక్షులు సాదుల రవీందర్ బాబు,రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మార్త రవీందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ వేల్పుల ప్రభాకర్, కార్యదర్శి పేరాల లక్ష్మణరావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ చారి, వైస్ ప్రెసిడెంట్ ఇవి ఆర్ నరసయ్య, కోశాధికారి ఏ బి రెడ్డి, పబ్లిసిటీ కార్యదర్శి బత్తిన్ సంజీవ్ ,పోరేటి సమ్మిరెడ్డి కొంపెల్లి వెంకటరెడ్డి, గోస్కుల ముత్యంరాజు, వి డి రెడ్డి, బుర్రి శేఖరయ్య, ఆర్ఆర్ రెడ్డి, కేపీ రెడ్డి, బి జి రాజులు, ఎం సారయ్య, సిహెచ్ ఆగయ్య, బింగి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

వేలేరులో బోర్ రీఛార్జ్ పనులు ప్రారంభం

భూగర్భ జలాల పెంపునకు ప్రత్యేక చర్యలు చేపట్టిన బిల్లా యాదగిరి, ఎంపీడీవో కిషన్

పాలడుగుల నాగరాజు,మీడియా టుడే,వేలేరు,అక్టోబర్ 14

మండల కేంద్రంలోని వేలేరు మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో వి.బి.జి.-రామ్-జీ పథకంలో భాగంగా ఎండిపోయిన బోర్లను తిరిగి పునరుద్ధరించే లక్ష్యంతో చేపట్టిన బోర్ రీఛార్జ్ పనులను గ్రామ సర్పంచ్ బిల్లా యాదగిరి, ఎంపీడీవో కిషన్ నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల కారణంగా భూగర్భ జలమట్టాలు తగ్గిపోయి అనేక బోర్లు ఎండిపోతున్నాయని తెలిపారు. భూగర్భ జలాలను పెంపొందించి, ఎండిపోయిన బోర్లలో నీటి లభ్యతను మెరుగుపరిచేందుకు బోర్ రీఛార్జ్ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. వి.బి.జి.-రామ్-జీ పథకంలో భాగంగా వేలేరు మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎండిపోయిన బోర్ల వద్ద ఈ పనులను చేపడుతున్నట్లు సర్పంచ్ బిల్లా యాదగిరి తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు శ్రీనివాస్, రాజు, అరుణ నాగరాజు, ఉపసర్పంచ్ శ్రీకర్, వి.బి.జి.-రామ్-జీ టీఏ ప్రదీప్,సతీష్, వార్డు సభ్యుడు రణధీర్ రెడ్డి, ఆత్మ డైరెక్టర్ చంద్రమౌళి, శ్రీనివాస్,రాజు తదితరులు పాల్గొన్నారు.



" పోలీస్ ఫ్లాగ్ డే--2026" సందర్భంగా వ్యాసరచన, లఘు చిత్రాలు, ఫోటోగ్రఫీ పోటీల నిర్వహణ

-విద్యార్థులు, యువత, పోలీసు సిబ్బంది పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనాలి:

-కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం .



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే , అక్టోబర్ 14 :

అక్టోబర్ 21న నిర్వహించనున్న పోలీస్ ఫ్లాగ్ డే--2026ను పురస్కరించుకుని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వ్యాసరచన, లఘు చిత్రాలు, ఫోటోగ్రఫీ పోటీల్లో విద్యార్థులు, యువత, పోలీసు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొనాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం పిలుపునిచ్చారు.పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో చేస్తున్న త్యాగాలు, ప్రజల భద్రత కోసం అందిస్తున్న సేవలు, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్రపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ పోటీల ప్రధాన ఉద్దేశమని కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా వివిధ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వ్యాసరచన పోటీలు:12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు తెలుగు, ఉర్దూ, ఆంగ్ల భాషల్లో పోలీస్ స్టేషన్ స్థాయిలో వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నారు. వీటికి సంబంధించిన అంశాలు: -సైబర్ నేరాల నివారణలో పోలీసులు, పౌరుల పాత్ర.- మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టడంలో పోలీసుల పాత్ర.- విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలు.డిగ్రీ, ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ఈ క్రింది అంశాలపై పోటీలు నిర్వహిస్తారు:- సోషల్ మీడియా దుర్వినియోగాన్ని అరికట్టడంలో పోలీసుల పాత్ర.- తెలంగాణను మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా మార్చడంలో నా పాత్ర.లఘు చిత్రాల పోటీలు: పోలీసుల సేవలు, త్యాగాలు, ప్రజా భద్రత, సైబర్ నేరాల నివారణ, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా తెలుగు, ఉర్దూ లేదా ఆంగ్ల భాషల్లో గరిష్ఠంగా మూడు నిమిషాల నిడివి గల లఘు చిత్రాలను రూపొందించవచ్చు. యూనిట్ స్థాయిలో ఎంపికైన ఉత్తమ మూడు లఘు చిత్రాలను రాష్ట్రస్థాయి పరిశీలనకు పంపించి, విజేతలకు ప్రతిభా ధ్రువపత్రాలు అందజేస్తారు .ఫోటోగ్రఫీ పోటీలు: పోలీసుల విధులు, సేవలు, ప్రజా భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నిర్వహణ, పోలీసు--ప్రజల సంబంధాలు, విధి నిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బంది తదితర అంశాలపై ఫోటోగ్రఫీ పోటీలు నిర్వహించనున్నారు. ఫోటోలు ఇటీవల తీసినవై ఉండటంతో పాటు పోలీసు విధులకు నేరుగా సంబంధించినవై ఉండాలి. యూనిట్ స్థాయిలో ఎంపికైన ఉత్తమ ఫోటోలను రాష్ట్రస్థాయి పరిశీలనకు పంపించి, ఎంపికైన ఫోటోగ్రాఫర్లకు ప్రతిభా ధ్రువపత్రాలు అందజేస్తారు.ఎంట్రీల సమర్పణ:లఘు చిత్రాలు, ఫోటోగ్రఫీ పోటీల్లో పాల్గొనేవారు తమ ఎంట్రీలను సంబంధిత పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ల (ఎస్హెచ్ఓ) ద్వారా ఈ నెల 20వ తేదీలోగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ కార్యాలయానికి పంపించాలి. ఎంపికైన ఎంట్రీలను రాష్ట్రస్థాయి పరిశీలనకు పంపడంతో పాటు, అక్టోబర్ 30, 2026లోగా సంబంధిత పోలీస్ పోర్టళ్లలో అప్లోడ్ చేయనున్నారు. విద్యార్థులు, యువత, ఫోటోగ్రఫీ అభిరుచి కలిగినవారు, పోలీసు సిబ్బంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను చాటడంతో పాటు సమాజంలో అవగాహన పెంపొందించే సందేశాలను సృజనాత్మకంగా అందించాలని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం కోరారు.

చిన్నారికి ఎమ్మెల్సీ అంజిరెడ్డి అభినందనలు

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 14 :

ప్రస్తుత కాలంలో విద్యతో పాటు క్రీడలలో రాణించడం ఎంతో కీలకమని, ముఖ్యంగా యోగా సాధన ద్వారా శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత లభిస్తాయని ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి అన్నారు. సంగారెడ్డి పట్టణంకు చెందిన చిన్నారి వాసవి నిద్రాభంగి జాతీయ స్థాయిలో అసాధారణ ప్రతిభ కనబరిచి జిల్లా కీర్తిని దేశవ్యాప్తంగా చాటారు. రాజస్థాన్‌లోని చారిత్రాత్మక జైపూర్ నగరంలో గల అలంకార్ మహిళా పీజీ మహావిద్యాలయంలో అక్టోబర్ 3 నుండి 6వ తేదీ వరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 51వ సబ్-జూనియర్ ఉ జూనియర్ నేషనల్ యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్-2026 పోటీల్లో ఆమె పాల్గొని అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. ?యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జాతీయ స్థాయి క్రీడా సంబరాలలో తెలంగాణ రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించిన వాసవి నిద్రాభంగి, సబ్-జూనియర్ గ్రూప్-ూ (8-10 సంవత్సరాల బాలికల విభాగం) యోగాసన పోటీల్లో అత్యంత క్లిష్టమైన ఆసనాలను అవలీలగా ప్రదర్శించి జాతీయ స్థాయిలో ఐదవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న పలు రాష్ట్రాల నుండి వచ్చిన ఉద్దండులైన క్రీడాకారులతో పోటీపడి, చిన్న వయసులోనే పతకం సాధించడం పట్ల సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఈ మేరకు చిన్నారి రామచంద్రాపురంలోని ఎమ్మెల్సీ నివాసంలో వారు కలిశారు. ఈ మేరకు శాలువా కప్పి, ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులలో దాగి ఉన్న ప్రతిభను



గుర్తించి ప్రోత్సహించడంలో తల్లిదండ్రుల పాత్ర అభినందనీయమని కొనియాడారు. ?ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలలో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యా బోధన సాగాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ పట్టణం: (మీడియా టుడే సబ్ ఎడిటర్) అక్టోబర్ 14, 2026

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను బుధవారం కలెక్టర్ భవేశ్ మిశ్రా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కళాశాల పరిసరాలను పరిశీలించారు. ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టి, కళాశాల ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కళాశాలకు సంబంధించి, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది సంఖ్య అడిగి తెలుసుకున్నారు. ప్రణాళిక ప్రకారం విద్యా సంవత్సర సిలబస్ పూర్తి చేయాలన్నారు. నర్సింగ్ వృత్తి అంటే ప్రజలకు నిస్వార్థ సేవ అందించడమని, విద్యార్థుల్లో సేవా భావం పెంపొందించాలన్నారు. చదువు పూర్తి కాగానే వారు నర్సింగ్ వృత్తిలో స్థిరపడేలా తీర్చిదిద్దాలన్నారు. ప్రాక్టికల్ విద్యాబోధన మెరుగ్గా అందించేలా దృష్టి సారించాలని సూచించారు. కళాశాలలో పలు మౌలిక వసతుల అవసరాన్ని అధికారులు కలెక్టర్ దృష్టికి తేగా.. స్పందించిన కలెక్టర్ అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ మంజుల, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ జలాల పరిరక్షణకు ఇంకుడు గుంతల నిర్మాణం తప్పనిసరి

ఎల్ నినో ముప్పు నేపథ్యంలో మల్లంపల్లి ఎంపీడీవో రహీముద్దీన్ అధికారిక ప్రకటన



జేడి మల్లంపల్లి, అక్టోబర్ 14,(మీడియా టుడే)

భూగర్భ జలాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మల్లంపల్లి ఎంపీడీవో రహీముద్దీన్ పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఎల్ నినో ప్రభావం తీవ్ర రూపం దాల్చుతున్న నేపథ్యంలో, భవిష్యత్తులో ఏర్పడే తీవ్ర నీటి ఎద్దడిని నివారించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.రైతులు తమ వ్యవసాయ ప్రాంతాల్లోని బోర్ల చుట్టూ విధిగా ఇంకుడు గుంతలు తవ్వుకోవాలని ఆదేశించారు. బోర్లు పనిచేసే సమయంలో అలాగే వర్షం కురిసినప్పుడు వృథాగా పోయే నీటిని భూమిలోకి ఇంకింపజేయడానికి ఈ గుంతలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. దీనివల్ల భూగర్భ జల మట్టాలు గణనీయంగా పెరిగి, నీటి వనరులు నిలకడగా ఉంటాయని వివరించారు.ఈ జల సంరక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని వెల్లడించారు. రైతులు మరియు ప్రజలందరూ ప్రభుత్వ ఆదేశాలనుసారం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని, తద్వారా భావితరాలకు తాగు, సాగునీటి భద్రతను కల్పించాలని కోరారు.

దసరా నవరాత్రుల సందర్భంగా అన్నప్రసాద వితరణలో పాల్గొన్న బండి రమేష్



కూకట్‌పల్లి, అక్టోబర్ 14
(మీడియా టుడే ప్రతినిధి):

దసరా నవరాత్రుల పర్వదినాన్ని పురస్కరించుకుని అల్లాపూర్‌లోని శివాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లక్ష్మణ్ గౌడ్ పర్యవేక్షణలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ.. దసరా నవరాత్రులు భక్తి, ఐక్యత, సోదరభావానికి ప్రతీకలని పేర్కొన్నారు. పర్వదినాల సందర్భంగా అన్నదానం చేయడం గొప్ప సేవా కార్యక్రమమని, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం మానవత్వానికి నిదర్శనమని అన్నారు. ప్రతి ఒక్కరూ సేవాభావంతో ముందుకు వచ్చి పేదలకు, ఆపదలో ఉన్నవారికి సహాయం చేయాలని పిలుపునిచ్చారు. ఇలాంటి ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతను, సోదరభావాన్ని మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు.శివాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, డ్రిప్ పరికరాలు అందుబాటులో ఉంచాలి

ప్రధాన కంపెనీల విత్తనాలు, ఎస్ఎస్పీ, కాంప్లెక్స్ ఎరువుల విక్రయాలపై ఆరా

మహిళా శక్తి రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి పరిశీలన



జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

జనగామ జిల్లా మీడియా టుడే
అక్టోబర్14:

రైతులకు వ్యవసాయానికి అవసరమైన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, డ్రిప్ పరికరాలు అందుబాటులో ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. బుధవారం రోజు , జిల్లాలోని పాలకుర్తి మండలంలోని ముత్తారం గ్రామంలో గల మహిళా శక్తి రైతు సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి, అక్కడ రైతులకు అందిస్తున్న సేవలు, విక్రయిస్తున్న వ్యవసాయ ఉత్పాదకాలు, అందుబాటులో ఉన్న పరికరాలు, విత్తన సంచులను పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులకు అవసరమైన డ్రిప్ పరికరాలను అందుబాటులో ఉంచుతున్నారా, ఇప్పటివరకు ఎంత మంది రైతులకు డ్రిప్ పరికరాలు అందించారు? అనే అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. తక్కువ నీటితో పంటలకు సమర్థవంతంగా సాగునీరు అందించేందుకు డ్రిప్ పద్ధతి ఎంతో ఉపయోగకరమని, రైతులకు ఈ పరికరాలపై అవగాహన కల్పిస్తూ వాటి వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు. రైతు సేవా కేంద్రంలో ప్రధాన కంపెనీలకు చెందిన నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉన్నాయా? రైతులకు వాటిని విక్రయిస్తున్న విధానం ఎలా ఉందనే అంశాలను పరిశీలించారు. పంటల సాగుకు అవసరమైన ఎస్ఎస్పీ, కాంప్లెక్స్ ఎరువుల నిల్వలు, విక్రయాల గురించి ఆరా తీశారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.మహిళా శక్తి రైతు సేవా కేంద్రాల వ్యవసాయ రంగంలో భాగస్వాములవుతూ రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో డీఏఓ అంబికా సోనీ, ఎంపీడీవో వేదవతి, ఏడీఏ అపర్ణ, ఎంపీఓ మల్లిఖార్జున, ఎంఏఓ విద్యాసాగర్, ఏఈఓ మహేష్, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో డీసీసీ అధ్యక్షురాలు పారిజాత నర్సింహారెడ్డి మర్యాదపూర్వక భేటీ




బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి)
అక్టోబర్ 14 న్యూస్

ఏఐసీసీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీ మల్లికార్జున ఖర్గే గారిని రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి గారు మర్యాదపూర్వకంగా కలిశారు. న్యూఢిల్లీలోని ఖర్గే నివాసంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన ప్రత్యేక తేనీటి విందు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాతీయ స్థాయి కాంగ్రెస్ నాయకులను, తెలంగాణ రాష్ట్ర నాయకులను కలుసుకునే అవకాశం లభించింది. పార్టీ నాయకులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం పట్ల పారిజాత నర్సింహారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతం, నాయకుల మధ్య సమన్వయం, ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సేవలు వంటి అంశాలకు ఈ తరహా సమావేశాలు ప్రాధాన్యతనిస్తాయని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా పారిజాత నర్సింహారెడ్డి జిల్లాలో పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తూ, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తున్నారు. జాతీయ నాయకులతో జరిగే ఇటువంటి భేటీలు పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతాయని కాంగ్రెస్ నాయకులు అభిప్రాయపడుతున్నారు.

సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నగునూరు వద్ద బిజెపి ఆధ్వర్యంలో భారీ ధర్నా

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :
మీడియా టుడే , అక్టోబర్ 14 :




కరీంనగర్ మండలం నగునూరు వద్ద వ్యవసాయానికి నీటిని విడుదల చేయాలని బిజెపి ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు . ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ , మండల అధ్యక్షుడు మాడిశెట్టి సంతోష్ కుమార్ మాట్లాడుతూ కరువు నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా అరకొర నీటితో పంటలు వేసిన రైతుల పరిస్థితులను ప్రభుత్వం అర్థం చేసుకొని వెంటనే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు . వర్షాలు లేక పంటలు వేసిన రైతులు పంటలు చేతికొచ్చే దశలో ఉన్నందున వాటిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రైతు వ్యవసాయం తప్ప ఏ పని చేయడు కనుక అలాంటి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని , అందుకోసమే రైతులకు అండగా మేము పోరాటం చేస్తున్నామన్నారు . వెంటనే కాకతీయ కెనాల్ నుండి వస్తున్న నీటిని వ్యవసాయానికి వాడుకునే విధంగా చిన్న కాలువల ద్వారా చెరువుల్లోకి , కుంటల్లోకి నీరు వెళ్లే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల ఈ పోరాటాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దాదాపు అరగంట ధర్నా నిర్వహించడంతో మంచిర్యాల - లక్షెట్టిపేట వెళ్లే ప్రధాన రహదారి కావడంతో భారీగా వాహనాలు నిలిచిపోయి రాకపోకలు స్తంభించాయి. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని నాయకులతో మాట్లాడి వారిని శాంతింప చేసి ధర్నాను విరమింపజేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ తో పాటు సంతోష్ కుమార్ , జిల్లా సెక్రెటరీ సత్యం , పలువురు నాయకులు , కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

- దసరా, దుర్గామాత నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు.

- వీడియో సమావేశంలో పోలీసు అధికారులకు ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఆదేశాలు




నిర్మల్ అక్టోబర్ 14 మీడియా టుడే

నిర్మల్ జిల్లా పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల బుధవారం వీడియో సమావేశం నిర్వహించి నేరాలపై సమీక్ష చేపట్టి జిల్లాలో ఉన్న పెండింగ్ కేసుల పరిష్కారం తో పాటు ఈ-పెట్టీ కేసుల కూడా సత్వర పరిష్కారం చేయాలని దానితో పాటు దసరా పండుగ బందోబస్తు, దుర్గామాత విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లపై పోలీస్ అధికారులతో చర్చించి పలు కీలక సూచనలు చేశారు.పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలనిజిల్లాలో 60, 90 రోజుల గడువుతో దర్యాప్తులో ఉన్న కేసులను నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేసుల దర్యాప్తులో అనవసర జాప్యం చేయకుండా, పెండింగ్ కేసుల సంఖ్యను తగ్గించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. కేసుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా, నిర్దిష్ట సమయంలోగా పరిష్కారం చూపాలని దసరా పండుగతో పాటు దుర్గామాత ఉత్సవాలు, విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఎస్పీ అధికారులకు సూచించారు. విగ్రహాల నిమజ్జన మార్గాలను ముందుగానే పరిశీలించి, చెరువులు, వాగుల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ బందోబస్తు నిర్వహించాలన్నారు. పండుగలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు.ఈ వీడియో సమావేశంలో అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, ప్రత్యేక విభాగం ఇన్‌స్పెక్టర్ మల్లేష్, జిల్లా నేరాల నమోదు, దర్యాప్తు విభాగం, సమాచార సాంకేతిక విభాగానికి చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

శతాధిక వృద్ధుడు మృతి

నడిగూడెం అక్టోబర్ 14.మీడియా టుడే:




సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం రామాపురం గ్రామానికి చెందిన,శతాధిక వృద్ధుడు,స్వాతంత్ర్య సమరయోధుడు108 సంవత్సరాల గుజ్జా రామచంద్రయ్య గత కొంతకాలంగా అనారోగ్యాన్ని గురై మృతి చెందారు ఆయన మృతి పట్ల స్థానిక సర్పంచ్ బూత్కూరి వెంకటరెడ్డి ,ఉప సర్పంచ్ నాగార్జున , సీనియర్ జర్నలిస్ట్ వీరాంజనేయులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు సంతాపం తెలిపిన శ్రద్ధాంజలి ఘటించారు,

28 ఏళ్లుగా ఎదురుచూపులే!

స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు న్యాయం చేయాలి

- 424 ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరించాలని వినతి

- 22-ఏ జాబితా నుంచి తొలగించాలని ఎంపీకి విజ్ఞప్తి




మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 14:

జవహర్‌నగర్‌లో స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు కేటాయించిన 424 ఇళ్ల స్థలాలను 22-ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించి న్యాయం చేయాలని ఫ్రీడమ్ ఫైటర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు బుధవారం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ముదిరాజ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు .స్థలాలపై నిషేధం కారణంగా సుమారు 28 ఏళ్లుగా ఇళ్లు నిర్మించుకోలేకపోతున్నామని, బాధిత కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చినట్లు ప్రతినిధులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దొమ్మాటి శివకుమార్, రాజేంద్ర కుమార్, ప్రభాకర్, వెంకటరామిరెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 4వ రోజు మహా లక్ష్మీదేవి అలంకారంలో అమ్మవారు


మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 14



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని శ్రీ విద్యాపురంలో వెలసిన మహాకాళి మహాలక్ష్మి మా సర్వస్తి ముగ్గురమ్మలు వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రంలో దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని నాలుగవ రోజు మహాలక్ష్మి అవతారంలో అలంకరించి అభిషేక కార్యక్రమంలో పూజా కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా త్రిశక్తి ఆలయంలో మహాకాళి, మహాలక్ష్మి, మహా సరస్వతి అమ్మవారలను ప్రత్యేకంగా అలంకరించి అభిషేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారు మహాలక్ష్మి దేవి అవతారంలో దర్శనమిస్తారని ఆలయ నిర్వాహకులు, అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు బిన్నూరి గోపాలకృష్ణ, కమలాకర్ శర్మ, అనురాధ మనోహరి, శ్రీనివాస్ గుప్తా, ఆలయ అర్చకులు దత్తాత్రేయ శర్మ, ప్రమోద్ కుమార్, రాకేష్ శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

US కాన్సుల్ జనరల్ హైదరాబాద్ వీ.లారా విలియమ్స్ తెలంగాణ డీజీపీ సివి. ఆనంద్ ఝూ ను కలిశారు

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 14:



ఈ రోజు వీ.లారా విలియమ్స్, ఝూ కాన్సుల్ జనరల్ హైదరాబాద్ మరియు రీజినల్ సెక్యూరిటీ ఆఫీసర్ సిద్ధార్థ్ రామచంద్రన్, సీనియర్ ఫారిన్ సర్వీస్ నేషనల్ ఇన్వెస్టిగేటర్ (ఖీూచీ×) వెంకట్ తో కలిసి తెలంగాణ డీజీపీ సివి. ఆనంద్, ఝూ ను మర్యాదపూర్వకంగా కలిశారు.డీజీపీ సివి.ఆనంద్ కు క్రీడల పై, ముఖ్యంగా క్రికెట్ పై ఉన్న ఆసక్తి గురించి తెలుసుకున్న లారా విలియమ్స్ గారు ఝూ కాన్సుల్ జనరల్ కార్యాలయం పేరు ముద్రించిన క్రికెట్ బంతిని డీజీపీ కు బహూకరించారు.ఇది నేను ఎప్పటికీ దాచుకుంటాను అని డీజీపీ అన్నారు.తెలంగాణలోని అమెరికా పౌరులు మరియు సంస్థల భద్రతకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈ విషయాల్లో సైబరాబాద్ పోలీస్, సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ద్వారా సమన్వయంతో పనిచేస్తూ ప్రోయాక్టివ్ గా ఉంటుందని డీజీపీ వివరించారు.

సింగరేణి కార్మికుల లాభాలకు కాంగ్రెస్ ప్రభుత్వం కోత!

వాస్తవ లాభాలు దాచిపెట్టి కార్మికులకు అన్యాయం

రూ.59 వేల కోట్ల బకాయిలు చెల్లించకుంటే బొగ్గు సరఫరా నిలిపివేత దిశగా ఉద్యమం.

ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ హెచ్చరిక.



అక్టోబర్ 14 వినోద్ మీడియా టుడే

సింగరేణి కార్మికుల కష్టార్జితానికి న్యాయమైన వాటా కల్పించాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం, వాస్తవ లాభాలను ప్రకటించకుండా కార్మికులకు అన్యాయం చేస్తోందని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు .కార్మికుల శ్రమతో వేల కోట్ల ఆదాయం ఆర్జిస్తున్న సంస్థలో, లాభాల వాటాను గత ఏడాది ఇచ్చిన 34 శాతానికే పరిమితం చేయడం కార్మికుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని ప్రశ్నిస్తోందని విమర్శించారు .బుధవారం కొత్తగూడెం శేషగిరి భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వాస్తవ లాభాలను వెల్లడించకుండా కేవలం రూ.1,754 కోట్ల లాభాలనే ప్రకటించడం అనేక అనుమానాలకు తావిస్తోందని వారు పేర్కొన్నారు. గత ఏడాది ఇచ్చిన 34 శాతం లాభాల వాటానే ఈ ఏడాది కూడా కొనసాగించడం ద్వారా కార్మికులకు అదనంగా ఒక్క శాతం కూడా పెంచలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.కార్మికుల చెమటోడ్చి సాధించిన లాభాల్లో న్యాయమైన వాటా ఇవ్వాల్సిందిపోయి, లాభాల లెక్కలనే ప్రశ్నార్థకం చేయడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు.లాభాల వాటా నిర్ణయించే ముందు గుర్తింపు సంఘంతో చర్చించాల్సిన బాధ్యత యాజమాన్యానికి, ప్రభుత్వానికి లేదా? అని ఏఐటీయూసీ నాయకులు ప్రశ్నించారు.గుర్తింపు సంఘాన్ని సమావేశానికి పిలిస్తే వాస్తవ లాభాలపై ప్రశ్నలు ఎదురవుతాయని, కార్మికులకు వాటా శాతం పెంచాల్సి వస్తుందనే ఉద్దేశంతోనే సంప్రదింపులకు దూరంగా పెట్టారని ఆరోపించారు. సింగరేణి ప్రాంతానికి చెందిన ఎమ్మెల్యేలను పక్కనపెట్టి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలతో మాత్రమే చర్చించి లాభాల వాటాను ప్రకటించడం కార్మికుల ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యమిచ్చినట్లుగా ఉందన్నారు.సింగరేణి సంస్థకు జెన్‌కో, ట్రాన్స్‌కో నుంచి సుమారు రూ.59 వేల కోట్ల బకాయిలు రావాల్సి ఉన్నప్పటికీ, వాటిని వసూలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వారు ధ్వజమెత్తారు.ఒకవైపు సింగరేణి కార్మికులకు లాభాల వాటా పెంచకుండా కోత విధిస్తున్నారని మండిపడ్డారు,మరోవైపు సంస్థకు రావాల్సిన భారీ బకాయిలపై మాత్రం ప్రభుత్వం స్పందించడం లేదని సంస్థ మనుగడ ప్రశ్నార్థకంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ బకాయిల వసూళ్ల కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో విద్యుత్ సౌధ ముట్టడి చేపట్టామని తెలిపారు.ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్కను, ఆయన ప్రిన్సిపల్ సెక్రటరీని పలుమార్లు కలిసి విజ్ఞప్తి చేసినా స్పందన రాలేదన్నారు.ప్రభుత్వం ఇకనైనా మేల్కొని సింగరేణికి రావాల్సిన రూ.59 వేల కోట్లను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బకాయిలు చెల్లించకపోతే పోరాటం మరింత ఉధృతం చేస్తాం. అవసరమైతే జెన్‌కో, ట్రాన్స్‌కోకు బొగ్గు సరఫరా నిలిపివేసే దిశగా ఉద్యమాన్ని తీసుకెళ్తాం అని వారు హెచ్చరించారు.సమ్మె నోటీసులో పేర్కొన్న 24 డిమాండ్లపై ఒప్పందం కుదిరినా, వాటి పరిష్కారంలో ఒక్కో డిమాండ్‌ను పరిష్కరిస్తూ మిగిలిన సమస్యలను కూడా త్వరగా పరిష్కరిస్తామని యాజమాన్యం తెలిపిందని అన్నారు, ఒప్పందంలోని అన్ని డిమాండ్లను నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలని కోరారు. సింగరేణిలో రాజకీయ జోక్యాన్ని తగ్గించి, కార్మికుల సమస్యల పరిష్కారానికి యాజమాన్యం ప్రాధాన్యమివ్వాలని స్పష్టం చేశారు.అలాగే సింగరేణి ప్రాంతాల్లోనే సీఎస్ఆర్ నిధులను వినియోగించి స్థానిక ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు.కార్మికుల శ్రమతో సంస్థ లాభాలు ఆర్జిస్తూ, అదే కార్మికులకు న్యాయమైన వాటా ఇవ్వడంలో వెనుకడుగు వేయడం అన్యాయమని ఏఐటీయూసీ నాయకులు పేర్కొన్నారు.సింగరేణి సంస్థకు రావాల్సిన బకాయిల వసూలు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కార్మికులను చైతన్యపరిచి ఐక్య ఉద్యమాన్ని నిర్మిస్తామని స్పష్టం చేశారు.కార్మికుల హక్కులను విస్మరిస్తే చూస్తూ ఊరుకోబోమని, సింగరేణి ప్రయోజనాల పరిరక్షణ కోసం ఏఐటీయూసీ రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్ హెచ్చరించారు. ఈ సమావేశంలో కేంద్ర ప్రచార కార్యదర్శి వీరస్వామి, బ్రాంచ్ కార్యదర్శులు ఎస్.వి. రమణమూర్తి,జక్కుల గట్టయ్య,ఉపాధ్యక్షులు క్రిస్టోఫర్, ఆఫీస్ బ్యారర్స్ సందబోయిన శ్రీనివాస్, నాగయ్య , పిట్ కార్యదర్శిలు నరేష్,కమల్,నాయకులు బండారి మల్లయ్య, మండల రాజేశ్వరరావు ,లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బసవయ్య గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి పాలాభిషేకం పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు

చిలుకూరు అక్టోబర్ 14 (మీడియా టుడే-:)



చిలుకూరు మండలం రామాపురం గ్రామంలో బుధవారం అయ్యప్ప స్వామి మందిరంలో బసవయ్య గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పుట్టినరోజు సందర్భంగా స్వామివారి పాలాభిషేకం నిర్వహించారు అనంతరం పల్లవి సేవ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాల ధారణ ధరించిన భక్తులు బసవయ్య గురుస్వామి, రాయబారపు వెంకటరమణ స్వామి, నాగరాజు స్వామి, మహేష్ స్వామి, వేమూరి లక్ష్మణ్ స్వామి, బసవయ్య స్వామి, వేమూరి జానకి స్వామి, అమరగాని నరసింహారావు స్వామి, నర్సింగ్ శ్రీను స్వామి, చారి, సోమయ్య స్వామి, జల్ల పెళ్లి నరేష్ స్వామి, పోలంపల్లి సైదులు స్వామి, సాయి స్వామి, శ్రీను స్వామి, వెంకటేశ్వర్ల స్వామి, కలకోవ కోటయ్య స్వామి, అమరగాని మనోజ్ చంద్ర స్వామి, భారీ రామారావు స్వామి, అమర గాని కృష్ణస్వామి, అయ్యప్ప మాలధారణ ధరించిన భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

శ్రీ మహా చండి దేవి అలంకారంలో నేడు అమ్మవారు

మీడియా టుడే ఎర్రుపాలెం:



తెలంగాణ తిరుపతిగా పాసిల్లుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో శ్రీదేవి శరన్నవరాత్రి వేడుకలు అత్యంత వైభోగంగా నిర్వహించబడుచున్నవి. ఎర్రుపాలెం మండలం జమలాపురం గ్రామంలో కొలువైన శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధానంలో శరన్నవరాత్రి ఉత్సవములు కనులు పండుగగా జరుగుచున్నవి. ఉదయం 5 గంటల నుండి వేద పండితులు ప్రధాన అర్చకులు నిత్య పూజ కార్యక్రమాలు, పురుష సూక్తహోమము గావించారు. బుధవారం అమ్మవారు శ్రీ మహా చండీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ మహా శరన్నవరాత్రుత్సవాలకు భక్తులు వేలకొలదిగా ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి దర్శనానికి వచ్చిన భక్తులకు మహా అన్నదానం నిర్వహించగా సుమారు 450 మంది వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ, ఉప ప్రధాన అర్చకులు మురళీమోహన్ శర్మ, వేద పండితులు, అర్చకులు, సిబ్బంది, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

ఆర్టీఐ చట్టం అమలులో రాష్ట్రస్థాయిలో ఉత్తమ జిల్లాగా సూర్యాపేటకు గుర్తింపు

కృషి చేసిన కలెక్టర్‌కు ఎస్పీ శుభాకాంక్షలు

సూర్యాపేట, అక్టోబర్ 14. మీడియా టుడే :



సమాచార హక్కు చట్టం (RTI Act, 2005) అమలులో సూర్యాపేట జిల్లాకు రాష్ట్రస్థాయిలో ఉత్తమ పనితీరు కనబరిచిన జిల్లాగా రవీంద్రభారతి లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా చేతులమీదుగా అవార్డు అందుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ తేజస్ నంద్ లాల్ పవార్, ఐఏఎస్ జిల్లా ఎస్పీ శ్రీ కె. నరసింహ, ఐపీఎస్ బుధవారం రోజున కలక్టర్ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడంతో పాటు సమాచార హక్కు చట్టం అమలులో జిల్లా యంత్రాంగం కనబరిచిన పనితీరుకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు లభించడం అభినంద నీయమని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ నాయకత్వంలో జిల్లాను రాష్ట్రంలో అగ్రగామిగా నిలిపి, మంచి పేరు తీసుకువచ్చినందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ప్రజలకు మెరుగైన ప్రభుత్వ సేవలు అందించడం, ప్రభుత్వ శాఖల పనితీరులో పారదర్శకతను పెంపొందించడం, ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపడం వంటి అంశాల్లో జిల్లా యంత్రాంగం చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమం, సమర్థవంతమైన పరిపాలనలో జిల్లా యంత్రాంగం మరిన్ని విజయాలు సాధించాలని ఎస్పీ ఆకాంక్షించారు.

డిసెంబర్ 8న నారాయణఖేడ్‌లో మానవ హక్కుల అవగాహన సదస్సు, అవార్డుల ప్రదానోత్సవం

నారాయణఖేడ్:



నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ డివిజన్ అధ్యక్షులు ఎస్. నర్సింలు గారి ఆధ్వర్యంలో నారాయణఖేడ్ లోని అంబేద్కర్ భవన్‌లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కమిషన్ రాష్ట్ర చైర్మన్ రహీం గారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని, వచ్చే తేదీ 08-12-2026 నాడు నారాయణఖేడ్‌లో “మానవ హక్కుల పరిరక్షణ పై అవగాహన సదస్సు మరియు అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం” నిర్వహిస్తున్నట్లు వారు ప్రకటించారు. సమాజంలో మానవ హక్కుల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, హక్కుల పరిరక్షణలో అందరి భాగస్వామ్యం అవసరమని చైర్మన్ రహీం ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ ప్రెస్ మీట్‌లో కమిషన్ రాష్ట్ర ప్రతినిధులు గైని సాయిలు, చిరంజీవి, గౌస్ చిస్తి, రాజు, నర్సింలు, శివానంద, న్యాయవాది ప్రదీప్ కుమార్, విఠల్ రెడ్డి, మరియు యేసప్ప తదితరులు పాల్గొన్నారు .కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు: నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలోని ఈ క్రింది విభాగాల వారు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ సదస్సును జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు: అంగన్వాడీ వర్కర్లు ఉ ఆశా వర్కర్లు (ఖాంష్ణు ఖౌశీతీనివతీం) ఐకేపీ వీఓఏలు (xఖూ ఖూాం) ఉ కార్మిక సంఘాల నాయకులు ప్రభుత్వ అధికారులు ఉ ఉద్యోగులు వైద్యులు (ణశీఖ్‌శీతీం) ఉ న్యాయవాదులు (ఝుఘఎవతీం) సోషల్ వర్కర్లు (సామాజిక కార్యకర్తలు) అంబ్రేద్కర్ సంఘం నాయకులు ప్రజా, యువజన, మహిళా సంఘాల నేతలు మానవ హక్కుల పరిరక్షణ సంఘాల ప్రతినిధులు రైతు సంఘాల నాయకులు విద్యార్థులు, మహిళలు మరియు సామాన్య ప్రజలుమానవ హక్కులపై అవగాహన పెంచుకోవడానికి మరియు సమాజంలో విశేష సేవలు అందించిన వారికి అవార్డులు అందించే ఈ సదస్సుకు అందరూ ఆహ్వానితులే అని కమిషన్ ప్రతినిధులు స్పష్టం చేశారు.

ఆకుల లింగాపూర్ గ్రామంలో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



నారాయణఖేడ్ మండల పరిధిలోని ఆకుల లింగాపూర్ గ్రామంలో ఈరోజు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా రూ.10 లక్షల వ్యయంతో చేపట్టిన మహిళా సమైక్య భవనాన్ని ప్రారంభించడంతో పాటు, గ్రామంలో నిర్మించిన సీసీ సైడ్ డ్రెయిన్‌ను ప్రారంభించారు. అనంతరం ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, మహిళల సాధికారతకు తోడ్పడడం, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.మహిళల అభ్యున్నతికి ప్రత్యేక ప్రాధాన్యతమహిళా సమైక్య భవనాలు మహిళా సంఘాల కార్యకలాపాలకు కేంద్రాలుగా ఉపయోగపడతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా బలోపేతమై, స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. మహిళల అభివృద్ధి, ఆర్థిక స్వావలం బనకు ప్రభుత్వం అవసరమైన సహకారం అందిస్తు ందని తెలిపారు. గ్రామీణ అభివృద్ధికి మౌలిక సదుపాయాలు కీలకం గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. సీసీ సైడ్ డ్రెయిన్ల నిర్మాణంతో మురుగునీటి పారుదల మెరుగుపడి, పారిశుధ్య నిర్వహణకు తోడ్పాటు లభిస్తుందని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన పనులను గుర్తించి దశలవారీగా చేపడతామని తెలిపారు.వరి కోతలకు ముందే కొనుగోలు కేంద్రాల ఏర్పాటురైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించే సమయంలో ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండేందుకు వరి కోతలు ప్రారంభం కాకముందే ముందస్తుగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తెలిపారు. పంట చేతికి వచ్చిన తర్వాత రైతులు ధాన్యాన్ని విక్రయించేందుకు అవసరమైన ఏర్పాట్లు సిద్ధంగా ఉండేలా ఈ చర్యలు చేపడుతున్నామని వివరించారు.రైతులకు అనుకూలమైన వాతావరణం కల్పించడం, కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉంచడం, ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడడం ముఖ్యమని పేర్కొన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చే సమయానికి సంబంధిత అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలుకాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అవసరాలకు అనుగుణంగా గ్రామీణ అభివృద్ధి, మహిళా సంక్షేమం, రైతులకు సహకారం, పేద కుటుంబాల సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తూ, ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం పనిచేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రుక్మిణి హనుమశీడ్లు,ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు, రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా ఉచిత రక్తదాన శిబిరం

మిర్యాలగూడ, అక్టోబర్ 14 (మీడియా టుడే):



మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ జనరల్ సెక్రటరీ చిలుకూరి బాలకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత రక్తదాన శిబిరంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన దాతలకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి కేక్ కట్ చేసి చిలుకూరి బాలకృష్ణ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రక్తదానం వంటి సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని, రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు. యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

12వ బెటాలియన్ ఎన్‌సీసీ వార్షిక శిక్షణ శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పోలీస్ కమీషనర్

550 మంది ఎన్‌సీసీ క్యాడెట్లకు శిక్షణ-యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, దేశభక్తిని పెంపొందించడమే లక్ష్యం

డ్రగ్స్ నియంత్రణ , సైబర్ నేరాల పట్ల అప్రమత్తం తప్పనిసరి



నిజామాబాదు అక్టోబర్ 14 (మీడియా టుడే ప్రతినిధి):

12వ బెటాలియన్ ఎన్‌సీసీ (నేషనల్ క్యాడెట్ కార్ప్స్), నిజామాబాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వార్షిక శిక్షణ శిబిరం అక్టోబర్ 9వ తేదీ నుంచి 18వ తేదీ వరకు నిజామాబాద్‌లోని సీటీసీ (జుజ)లో కొనసాగుతోంది.ఈ శిక్షణ శిబిరంలో మొత్తం 550 మంది ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొంటుండగా , వారికి వివిధ అంశాల్లో శిక్షణ అందిస్తున్నారు.ఈ శిబిరంలో భాగంగా బుధవారం ఉదయం నిర్వహించిన కార్యక్రమానికి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యాడెట్లను ఉద్దేశించి పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ , సమయపాలన , బాధ్యతాయుత ప్రవర్తన , నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని , యువత సరైన విలువలతో ఎదిగినప్పుడే సమాజం , దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతాయని పేర్కొన్నారు. యువతలో క్రమశిక్షణ , నాయకత్వ లక్షణాల అభివృద్ధికి ఎన్‌సీసీ దోహదం , ఎన్‌సీసీ శిక్షణ అనేది కేవలం శారీరక దృఢత్వానికి మాత్రమే పరిమితం కాకుండా , యువతలో మానసిక స్థైర్యం , ఆత్మవిశ్వాసం , క్రమశిక్షణ , ఐకమత్యం , నాయకత్వ సామర్థ్యాలను పెంపొందించే సమగ్ర శిక్షణ కార్యక్రమమని ఈ సందర్భంగా వివరించారు. బృంద స్ఫూర్తితో పనిచేయడం , కష్టసమయాల్లో ధైర్యంగా నిర్ణయాలు తీసుకోవడం , ఇతరులకు సహాయపడటం , సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించడం వంటి లక్షణాలు ప్రతి విద్యార్థికి అవసరమని సూచించారు. దేశసేవ , సామాజిక బాధ్యతపై అవగాహన ఎన్‌సీసీ క్యాడెట్లు శిక్షణ సమయంలో నేర్చుకునే క్రమశిక్షణ , సేవాభావం , దేశభక్తి వంటి విలువలను తమ జీవితాల్లో ఆచరణలో పెట్టాలని పోలీస్ కమిషనర్ సూచించారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ , ప్రజలకు సహాయం చేయడం , విపత్తుల సమయంలో సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం వంటి అంశాల్లో యువత బాధ్యతాయుత పాత్ర పోషించాలని తెలిపారు. విద్యతో పాటు నైతిక విలువలు , సామాజిక స్పృహ కలిగి ఉన్నప్పుడే విద్యార్థులు భవిష్యత్తులో సమర్థవంతమైన పౌరులుగా ఎదగగలరని పేర్కొన్నారు.యువత ఎల్లప్పుడూ డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని వారి వారి గ్రామాలలో ప్రజలను చైతన్యవంతులను చేయాలని అన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని , ఈ సైబర్ నేరాల పట్ల తమ బంధుమిత్రులను కూడా అప్రమత్తంగా ఉండాలని తెలియజేయాలని తెలిపారు.550 మంది క్యాడెట్లకు శిక్షణఅక్టోబర్ 9 నుంచి 18వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఈ వార్షిక శిక్షణ శిబిరంలో 550 మంది క్యాడెట్లకు శిక్షణ అందిస్తున్నారు. ఇటువంటి శిబిరాలు యువతలో క్రమశిక్షణతో పాటు దేశసేవ పట్ల నిబద్ధతను పెంపొందించడానికి, భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడానికి దోహదఎ ్డతాయి.ఈ కార్యక్రమంలో 12వ బెటాలియన్ ఎన్‌సీసీ కమాండింగ్ అధికారి విష్ణు నాయర్ , సుబేదార్ మేజర్ రచ్‌పాల్ సింగ్ , సీటీసీ ఏసీపీ రాజశేఖర్ , బోధన్ ఏసీపీ శ్రీనివాస్ లు , బోధన్ రూరల్ సి ఐ విజయ్ బాబు , సి.టి.సి ఎస్.ఐ వరప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనంత పద్మనాభ స్వామి దేవాలయ పునఃప్రారంభ శిఖర గజస్తంభ మహోత్సవ కార్యక్రమం



నారాయణఖేడ్ మండల ప్రాంతంలోని ప్రసిద్ధి చెందిన శ్రీ లక్ష్మీ అనంత పద్మనాభ స్వామి దేవాలయ పునఃప్రారంభ శిఖర గజస్తంభ మహోత్సవ కార్యక్రమం పనులు జోరుగా సాగుతున్నాయి అదేవిధంగా ఆలయానికి రంగు రంగు కలర్స్ తో ఆలయానికి ముస్తాబు చేయడం జరుగుతుంది అదే విధంగా ఈరోజు గ్రామ పెద్దల నిర్ణయం మేరకు ఈరోజు ఉత్తర ద్వార పనులు ప్రారంభించడం జరిగింది ఈ ఉత్తర ద్వారం పనులు ఏర్పాటు చేసుకోవడం మన పూర్వ సుకృతమని వేద పండితులు ప్రవీణ్ పూజారి తెలపడం జరిగింది ఈ ద్వారం ముక్కోటి ఏకాదశి నాడు తెరుచుకునే ద్వారం కావున ఈ ద్వారం ఏర్పడం వల్ల మనం వైకుంఠ ఏకాదశి రోజు మన గ్రామంలో ఉత్తర ద్వారం దర్శనం చేసుకోవచ్చని ఉత్తర ద్వారం దర్శనం చేసుకోవడం వలన మనకు మోక్ష ప్రాప్తి పాప విముక్తి లక్ష్మీ కటాక్షం సంతాన సౌభాగ్యం అనంతపుణ్యం లభిస్తుందని వేద పండితులు ప్రవీణ్ పూజారి తెలపడం జరిగింది ఈ అవకాశాన్ని మన గ్రామం తో పాటు చుట్టుప్రక్క గ్రామాలు కూడా ముక్కోటి ఏకాదశి నాడు ఈ ఉత్తర ద్వార దర్శనం చేసుకోవచ్చని వేద పండితులు నాగ్ నాథ్ పంతులు ప్రవీణ్ పూజారి తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అనీష్ రాజ్ దేశ్ ముఖ్ గ్రామ సర్పంచ్ పోశెట్టి జ్యోతి భూపాల్ ఉప సర్పంచ్ చాకలి భూమయ్య మాజీ సర్పంచ్ ఎంబరి విట్టల్ మాజీ సర్పంచ్ కమ్మరి నర్సింలు మాజీ ఎంపీటీసీ మాణిక్ గౌడ్ గునుకుల సాయి రెడ్డి గునుకుల సంజీవరెడ్డి భూమ్ రెడ్డి చాకలి దస్తయ్య పిట్ల కిష్టయ్య నాగారం అంజయ్య ఉప్పరితుకారం బక్షి నవనీత్ మరియు గ్రామ పెద్దలు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది

కొమ్మాయిగూడెంలో 1996-97 SSC బ్యాచ్ విద్యార్థుల ఆధ్వర్యంలో అన్నదానం



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 14:రామన్నపేట,ప్రతినిధి

రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామంలోని దుర్గామాత ఆలయం వద్ద 1996-97 బ్యాచ్ విద్యార్థుల సహకారంతో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.30 ఏళ్ళు గడిచిన తమ పదవ తరగతి బ్యాచ్ స్నేహ బంధాన్ని కొనసాగిస్తూ సేవా కార్యక్రమం చేయడం పట్ల గ్రామ పెద్దలు, గ్రామస్తులు వారిని అభినందించారు.ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేయాలని ఆకాంక్షించి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గోపగోని వెంకటరమణ,బాలగోని శ్రీను,పెండం జగదీష్, కొండగడప అర్జున్,కొత్త వెంకటేశం,నాగభూషణ్, ఎర్ర రమేష్,బోయపల్లి శ్రీశైలం,వీరమల్ల లింగస్వామి,బాలగోని కృష్ణ, గురజాల గోపాల్ రెడ్డి,కొలను మధు,గోలి స్వామి,ఆగు రాము, సుధీర్ రెడ్డి, ఐలయ్య, లక్ష్మణ్,బోయపల్లి రమేష్,దాసరి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు పీహెచ్‌సీలో వైభవంగా బతుకమ్మ సంబరాలు

సంప్రదాయాలకు పట్టం కట్టిన వైద్య సిబ్బంది

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ: డా. నిమ్మల సుభాష్

చిలుకూరు, అక్టోబర్ 14 మీడియా టుడే



చిలుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో బతుకమ్మ వేడుకలను వైద్య సిబ్బంది ఉత్సాహంగా నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను పేర్చి, పాటలు పాడుతూ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డా. నిమ్మల సుభాష్ మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు, ఆడపడుచుల ఆత్మీయతకు ప్రతీక అని పేర్కొన్నారు. ఇలాంటి పండుగలను సంప్రదాయబద్ధంగా జరుపుకోవడం ద్వారా మన సంస్కృతిని భావితరాలకు అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉప్పల్ మినీ శిల్పారామంలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు!

- పూల బతుకమ్మలతో మహిళల సందడి

- శివకుమార్ శిష్య బృందం నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణ

- అన్నమయ్య కీర్తనలు, శాస్త్రీయ నృత్యాలతో అలరించిన చిన్నారులు





మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 14:

ఉప్పల్ మినీ శిల్పారామంలో బతుకమ్మ సంబరాలు ఉత్సాహంగా జరిగాయి. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళలు సందడి చేస్తూ సంప్రదాయ ఆటపాటల్లో పాల్గొన్నారు.అనంతరం నాట్యగురువు శివకుమార్ శిష్య బృందం ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. వినాయక కౌతం, శివస్తుతి, జతిస్వరం, అన్నమయ్య కీర్తనలు, అయిగిరి నందిని, భో శంభో తదితర అంశాలను కళాకారులు అద్భుతంగా ప్రదర్శించారు.లీలావతి, కవిత, దీక్ష, శాన్వి, అమృత, తనిష్క, హానిక, నిశిత, పూజ్యశ్రీ, అద్య తదితర చిన్నారులు తమ నృత్య ప్రతిభతో అలరించారు. బతుకమ్మ ఆటపాటలు, శాస్త్రీయ నృత్యాలతో మినీ శిల్పారామం పండుగ శోభను సంతరించుకుంది.

సిరిపురం గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు 4వరోజు

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 14:

రామన్నపేట,ప్రతినిధి



రామన్నపేట మండలం సిరిపురం గ్రామంలో శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో దసరా దేవి శరన్నవరాత్రుల ఉత్సవం నాలుగవ రోజు శ్రీ మహా చండీ దేవి రూపంలో అలంకరణ చేశారు, ఉదయం గణపతి పూజ స్వామి వారి అభిషేకం నవగ్రహ పూజ హోమం నిర్వహించారు.ఈరోజు పూజా కార్యక్రమం రిటైర్డ్ టీచర్ లు ఏళ్ళ అనంతరెడ్డి ధర్మపత్ని జ్యోతి చేసి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిరిపురం శ్రీ పార్వతీ పరమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ రాపోలు రమేష్,దాసిరెడ్డి వెంకటరమణ,అర్చకులు జెల్లా అంజయ్య, గోపాలచార్యులు,అప్పం రాములు,చెన్నోజ్ సత్యనారాయణ,ఉపేంద్ర చారి,సింగం వినయ్ కుమార్,జెల్లా సాయికుమార్,పగడాల వెంకటేశం,జెల్లా సుజాత పాల్గొన్నారు.

అంగన్వాడి బాలలకు సరుకుల పంపిణీ

చిలుకూరు,అక్టోబర్ 14 మీడియా టుడే



చిలుకూరు మండల కేంద్రం అంగన్వాడి 4 నందు మూడు సంవత్సరముల నుండి ఆరు సంవత్సరముల బాలబాలికలకు అంగన్వాడి దసరా సెలవలను ప్రభుత్వం ప్రకటించిన దృష్ట్యా పౌష్టిక ఆహారం బియ్యం, పప్పు, గుడ్లు నూనె, మురుకులను, ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ సెలవుల దృష్ట్యా పౌష్టిక ఆహార లోపం లేకుండా పిల్లలకు తప్పక ఆహారాన్ని అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో లబ్ధిదారుల తల్లులు పాల్గొని వాటిని స్వీకరించటం జరిగింది

పేదింటి ఆడబిడ్డలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

పార్టీలకు అతీతంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యం:

ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



పాలడుగుల నాగరాజు,మీడియా టుడే,పరకాల, అక్టోబర్ 14

పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా లబ్ధిదారులకు అండగా నిలుస్తున్నామని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.శుక్రవారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నడికూడ, ఆత్మకూరు, దామెర, గీసుగొండ మండలాలతో పాటు 15, 16వ డివిజన్ల పరిధిలోని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాల ప్రయోజనాలను అందిస్తున్నామని తెలిపారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అప్పుల భారంలో కూరుకుపోయిందని విమర్శించారు.పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఇందిరా మహిళా డెయిరీ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ చీరల పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ.500 బోనస్,సన్న బియ్యం పంపిణీ, మహాలక్ష్మి పథకం, గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాలతో ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తున్నామని వివరించారు.అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

కోటి రూపాయల నిధులతో కొనుగోలు చేసిన నూతన మున్సిపల్ వాహనాలు ప్రారంభించిన -కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్.

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 14 :



కరీంనగర్ నగర కార్పొరేషన్ ఆవరణలో కోటి రూపాయల నిధులతో కొనుగోలు చేసిన ప్రోక్లైన్ మరియు ఎలక్ట్రికల్ లాడర్ వాహనాలను బుధవారం కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ ప్రజలకు మెరుగైన రోడ్లు , తాగునీరు , లైటింగ్ తదితర సౌకర్యాలకు సంబంధించి త్వరితగతిన సేవలు అందించడానికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు . అందుకు తగిన సేవలను విస్తరిస్తామని ఆయన తెలిపారు. అనంతరం మేయర్ చేతుల మీదుగా ప్రారంభించిన వాహనాన్ని నడిపారు . డివిజన్ల వారీగా ప్రజల అవసరాల కోసం ఈ వాహనాలను కొనుగోలు చేశామని , అవసరమైతే మరిన్ని వాహనాలను కూడా కొనుగోలు చేసి ప్రజల అవసరాలకు అందుబాటులో ఉంచుతామన్నారు . త్వరలో రెండు అంతిమయాత్ర రథాలను కొనుగోలు చేయనున్నట్లు ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు . ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కమిషనర్ ప్రపుల్ దేశాయ్ , కార్పొరేషన్ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకులు, ఏటీఎంల వద్ద భద్రతను కట్టుదిట్టం చేయాలి

బ్యాంకు అధికారులతో సమావేశంలో డీఎస్పీ ప్రసన్నకుమార్ సూచనలు.



సూర్యాపేట, అక్టోబర్ 14. మీడియా టుడే :


బ్యాంకులు, ఏటీఎం కేంద్రాలు సహా ఆర్థిక లావాదేవీలు నిర్వహించే ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ వద్ద భద్రతను మరింత బలోపేతం చేయాలని డీఎస్పీ బ్యాంకు అధికారులకు సూచించారు. బుధవారం పట్టణ పోలీస్ స్టేషన్ నందు పట్టణంలోని వివిధ బ్యాంకుల అధికారులతో సమావేశం నిర్వహించి, బ్యాంకులు, ఏటీఎం కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై పలు సూచనలు చేశారు. ప్రజలు తమ కష్టార్జిత సొమ్మును భద్రపరుచుకునే బ్యాంకులు, ఏటీఎం కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత కల్పించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఖాతాదారుల నగదు, ఆస్తుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ బ్యాంకు అధికారులు అవసరమైన అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ నేరగాళ్లు ఏటీఎం కేంద్రాల్లో, బ్యాంక్ లో చోరీలకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్రత్యేక పరికరాలతో కూడిన కిట్లను చిన్న సూట్‌కేసుల్లో తీసుకువచ్చి, సాధారణ వ్యక్తులుగా ఏటీఎం కేంద్రాల్లోకి, బ్యాంక్ లోకి ప్రవేశించి, అతి తక్కువ సమయంలో ఏటీఎంలను ధ్వంసం చేసి నగదును అపహరిస్తున్న ఘటనలు చోటుచేసు కుంటున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి నేరాలను అరికట్టేందుకు బ్యాంకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాంకులు, ఏటీఎం కేంద్రాల్లో నాణ్యమైన సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, అవి నిరంతరం పనిచేసేలా చూసుకోవాలని తెలిపారు. అనుమానాస్పద కదలికలు గుర్తించినప్పుడు వెంటనే అప్రమత్తం చేసేలా అలారం వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని, భద్రతా ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. బ్యాంకుల్లోకి అపరిచితులు లేదా అనుమానాస్పద వ్యక్తులు ప్రవేశించినప్పుడు, ఆయుధాలతో ఎవరైనా వచ్చినప్పుడు తక్షణమే పోలీసులకు సమాచారం అందేలా సమర్థవంతమైన సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. బ్యాంకుల వద్ద అనుమానాస్పద శబ్దాలు, కదలికలు లేదా ఇతర అసాధారణ పరిస్థితులు గుర్తించిన వెంటనే బ్యాంకు అధికారులకు, స్థానిక పోలీసులకు సమాచారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.నైట్ పెట్రోలింగ్‌లో ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ వద్ద తనిఖీలు, పోలీసు శాఖ రాత్రి గస్తీలో అప్రమత్తంగా విధులు నిర్వహిస్తోందని డీఎస్పీ ప్రసన్నకుమార్ తెలిపారు. నైట్ పెట్రోలింగ్‌లో భాగంగా బ్యాంకులు, ఏటీఎం కేంద్రాలు తదితర ప్రతి ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్ వద్ద భద్రతా పరిస్థితులను పర్యవేక్షిస్తూ, క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయా సంస్థల వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలిస్తూ, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతారని తెలిపారు. బ్యాంకు అధికారులు కూడా పోలీసు శాఖతో సమన్వయం చేసుకుంటూ భద్రతా చర్యలను మరింత బలోపేతం చేసుకోవాలని సూచించారు. రాత్రివేళ బ్యాంకుల వద్ద అవసరమైన భద్రతా సిబ్బంది అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, సెక్యూరిటీ సిబ్బందికి బ్యాంకు అధికారుల ఫోన్ నంబర్లతో పాటు స్థానిక పోలీసుల సంప్రదింపు నంబర్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. సీసీ కెమెరాలు, అల్లారం వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని సూచించారు.నగదు రవాణా సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు, బ్యాంకుల నుంచి ఏటీఎం కేంద్రాలకు, ఇతర బ్యాంకు లకు నగదును తరలించే సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని డీఎస్పీ సూచించారు. నగదు రవాణాకు ముందు బ్యాంకు పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు ఉన్నారేమో గమనించాలని, నగదు తరలింపు సమయంలో భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. బ్యాంకు అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది, స్థానిక పోలీసులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ అనుమానాస్పద వ్యక్తులు, కదలికలపై నిఘా ఉంచాలని సూచించారు. ఏదైనా అనుమానాస్పద పరిస్థితి ఎదురైతే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. సైబర్ నేరాలపై ఖాతాదారులకు అవగాహన కల్పించాలి. సైబర్ నేరాల నివారణకు బ్యాంకు అధికారులు ఖాతాదారులకు అవగాహన కల్పించాలని డీఎస్పీ సూచించారు. అత్యాశ, అవగాహన లోపంతో ప్రజలు సైబర్ మోసాలకు గురవుతున్నారని తెలిపారు. తెలియని లింకులను క్లిక్ చేయవద్దని, ఓటీపీలు, బ్యాంకు ఖాతా, ఏటీఎం కార్డు వివరాలు, పిన్ నంబర్లు అపరిచితులకు వెల్లడించవద్దని సూచించారు. బ్యాంకుల్లో అవగాహన పోస్టర్లు ఏర్పాటు చేసి, ఖాతాదారులకు తరచూ సూచనలు ఇవ్వాలని కోరారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేసి, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, ఎస్ఐ లు కనకరత్నం, రహిముద్దిన్, పట్టణంలోని వివిధ బ్యాంకుల అధికారులు, సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మీడియా టుడే పత్రిక కథనానికి స్పందన రోడ్డు శాంక్షన్

ఏడు గ్రామాల ప్రజల కల నెరవేరే వేళ - ఎమ్మెల్యే పద్మావతి కి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి పాలాభిషేకం

చిలుకూరు అక్టోబర్ 14 (మీడియా టుడే-:)

చిలుకూరు మండలం లో ఏడు గ్రామాలకు సరైన రహదారి లేదని పలుమార్లు మీడియా టుడే ప్రత్తిక కదనం ద్వారా రాజకీయ నాయకులు ప్రజా సంఘాలు గ్రామ ప్రజల ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకపోవటం జరిగింది, మీడియా టుడే ప్రత్తిక కథనం ఫలించింది నేటికీ కల నెరవేరింది. కోదాడ టౌన్ నుంచి ఎన్ ఎస్ వి 65 రాదారి నుంచి ఏడు గ్రామాల ప్రజలకు ఉత్తం పద్మావతి నగర్, బాబు నగర్, రామాపురం, నరసింహపురం, ఆర్లగూడెం,రామచంద్ర నగర్, కొండాపురం, డబల్ రోడ్డు శాంక్షన్ చేసినందుకు చిలుకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీత వెంకటేశ్వర్లు, పిడ మర్తి హనుమంతరావు, పలువురు రాజకీయ నాయకులు ఎమ్మెల్యే పద్మావతికి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి పాలాభిషేకం నిర్వహించి, అనంతరం మిఠాయి పంచి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంగవీటి రామారావు, వంటిపులి వెంకటేష్ , చిలుకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీత వెంకన్న, ప్రధాన కార్యదర్శి పిండ్రాతి హనుమంతరావు, రామపురం గ్రామ సర్పంచ్ వేమూరి సతీష్ కుమార్, భాస్కర విజయ్, గన్నా అశోక్, రాయబారపు వెంకటేశ్వర్లు, నల్లబోతు సత్యనారాయణ, పాయిలి కోటేశ్వరరావు, షేక్ హస్సా,మీసాల లింగయ్య, షేక్ రహీం, తాడేపల్లి లింగయ్య, మీసాల సుమంత్, షేక్ షరీఫ్,కుక్కడపు శ్రీను, షేక్ యూసఫ్, నిదానం సోమయ్య,షేక్ ఖాసిం రాయబారపు కృష్ణ, అల్లి మంగయ్య, అల్లి బాబు అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దలు సర్పంచులు యూత్ కాంగ్రెస్



నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఢిల్లీలో ఎఫ్ సీ ఆర్ ఏ సంయుక్త పార్లమెంటరీ కమిటీ

వాణిజ్య కమిటీ సమావేశాల్లో పాల్గొన్న ఎంపీ అర్వింద్



నిజామాబాదు అక్టోబర్ 14 (మీడియా టుడే ప్రతినిధి):

నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి న్యూఢిల్లీలో అక్టోబర్ 12, 13 తేదీల్లో జరిగిన విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (ఫీజ=ూ) సవరణ బిల్లుపై ఏర్పాటైన సంయుక్త పార్లమెంటరీ కమిటీ సమావేశాల్లో, అలాగే అక్టోబర్ 14న జరిగిన వాణిజ్య కమిటీ సమావేశంలో పాల్గొన్నారు.ఎఫ్ సీ ఆర్ ఏ(ఫీజ=ూ) సవరణ బిల్లుపై విస్తృత చర్చలుసవరణ బిల్లును సమగ్రంగా పరిశీలించేందుకు ఏర్పాటైన సంయుక్త పార్లమెంటరీ కమిటీ సమావేశాల్లో విదేశీ విరాళాల నియంత్రణ, వాటి వినియోగంలో పారదర్శకత, జవాబుదారీతనం, చట్టపరమైన నిబంధనల అమలు వంటి కీలక అంశాలపై చర్చ జరిగింది.అక్టోబర్ 12, 13 తేదీల్లో జరిగిన సమావేశాల్లో వివిధ మత, సామాజిక, సేవా సంస్థల ప్రతినిధులు, చార్టర్డ్ అకౌంటెంట్లు, న్యాయ నిపుణులు, విద్యాసంస్థల ప్రతినిధుల నుంచి బిల్లుపై అభిప్రాయాలు, సూచనలను కమిటీ స్వీకరించింది.విదేశాల నుంచి అందే నిధులు చట్టబద్ధమైన మార్గాల్లో వినియోగించబడేలా చూడటం, నిధుల వినియోగంలో పారదర్శకతను పెంపొందించడం, సంబంధిత సంస్థల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవడం వంటి అంశాలు ఈ సమావేశాల్లో ప్రాధాన్యత సంతరించుకున్నాయి.వాణిజ్య కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎంపీఅక్టోబర్ 14న న్యూఢిల్లీలో జరిగిన వాణిజ్య కమిటీ సమావేశంలోనూ ఎంపీ అర్వింద్ ధర్మపురి పాల్గొన్నారు. దేశ వాణిజ్య రంగ అభివృద్ధి, పారిశ్రామిక పురోగతి, ఎగుమతుల ప్రోత్సాహం, దేశీయ పరిశ్రమలకు అవకాశాల కల్పన, వాణిజ్య రంగంలో ఎదురవుతున్న సవాళ్లు వంటి అంశాలపై పార్లమెంటరీ కమిటీల ద్వారా జరిగే పరిశీలనలు, చర్చలు దేశ ఆర్థికాభివృద్ధికి కీలకమైనవి.పార్లమెంటరీ కమిటీల సభ్యుడిగా వివిధ రంగాలకు సంబంధించిన విధానపరమైన అంశాల పరిశీలనలో భాగస్వామ్యం కావడం ద్వారా ఎంపీ అర్వింద్ ధర్మపురి దేశ అభివృద్ధికి సంబంధించిన చర్చల్లో తన వంతు పాత్ర పోషిస్తున్నారు.ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన విధానాల రూపకల్పనలో పారదర్శకత, జవాబుదారీతనం, సమర్థవంతమైన అమలు అత్యంత కీలకమని ఎంపీ అర్వింద్ ధర్మపురి పేర్కొన్నారు. పార్లమెంటరీ కమిటీ సమావేశాల్లో పాల్గొని, దేశ అభివృద్ధికి దోహదపడే విధానపరమైన చర్చల్లో భాగస్వామ్యం కావడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు.

పన్ను బకాయిలపై సమీక్ష సమావేశం.. నీటి సంరక్షణపై నజర్!

గేటెడ్ కమ్యూనిటీలు, భారీ అపార్ట్‌మెంట్లపై ప్రత్యేక దృష్టి - పన్ను పరిధిలోకి రాని ఆస్తులను గుర్తించాలని ఆదేశాలు

వేసవి నీటి ఎద్దడి నివారణకు ముందస్తు కార్యాచరణ -అమీన్‌పూర్ సర్కిల్--47లో అధికారులతో డీసీ ప్రదీప్ కుమార్ సమీక్ష

అమీన్‌పూర్, అక్టోబర్ 14 (మీడియా టుడే):

మున్సిపల్ ఖజానాకు రావాల్సిన పన్ను బకాయిల వసూళ్లను వేగవంతం చేయడంతో పాటు భవిష్యత్తులో తలెత్తే నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు అధికారులు ఇప్పటి నుంచే అప్రమత్తం కావాలని అమీన్‌పూర్ సర్కిల్--47 డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ ఆదేశించారు. పన్ను పరిధిలోకి రాని ఆస్తులను గుర్తించి నిబంధనల ప్రకారం పన్ను మదింపు చేపట్టాలని, గేటెడ్ కమ్యూనిటీలు, భారీ అపార్ట్‌మెంట్లు, నూతన నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. పన్ను వసూళ్లలో అలసత్వానికి తావులేకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి. సృజన ఆదేశాల మేరకు బుధవారం అమీన్‌పూర్ సర్కిల్--47 కార్యాలయంలో ఆస్తి పన్ను వసూళ్లు, మున్సిపల్ ఆదాయ పెంపు, నీటి సంరక్షణ చర్యలపై వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ఇప్పటివరకు పన్ను చెల్లించని ఆస్తులతో పాటు తక్కువ పన్ను నమోదైన ఆస్తులను గుర్తించాలని ఆదేశించారు. సంబంధిత యజమానులకు నోటీసులు, రిమైండర్లు జారీ చేసి నిబంధనల ప్రకారం పన్ను మదింపు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. బిల్ కలెక్టర్లు, అసిస్టెంట్ బిల్ కలెక్టర్లు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి కొత్త నిర్మాణాలను గుర్తించడంతో పాటు ఇప్పటికే నమోదైన ఆస్తుల పన్ను వివరాలను పరిశీలించాలని సూచించారు. ఆస్తి యజమానులు స్వచ్ఛందంగా పన్నులు చెల్లించేలా అవగాహన కల్పించాలని, బకాయిల వసూళ్లను వేగవంతం చేసి నిర్దేశిత ఆదాయ లక్ష్యాలను సాధించాలని స్పష్టం చేశారు.నీటి ఎద్దడికి ముందస్తు ప్రణాళికలురాబోయే వేసవితో పాటు తదుపరి రెండేళ్లలో ఎల్‌నినో ప్రభావంతో నీటి కొరత ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని డీసీ అధికారులకు సూచించారు. గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్లు, ఇతర ప్రైవేటు భవనాల్లో వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థలు, మురుగునీటి శుద్ధి కేంద్రాలకు సంబంధించిన సమగ్ర వివరాలను సేకరించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్‌లను ఆదేశించారు. ఆయా వ్యవస్థలు అందుబాటులో ఉన్నాయా, సక్రమంగా పనిచేస్తున్నాయా అనే అంశాలపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలన్నారు. భూగర్భ జలాల పరిరక్షణకు ఇంకుడు గుంతల ఏర్పాటును ప్రోత్సహించాలని, మురుగునీటిని శుద్ధి చేసి తిరిగి వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నీటి వృథాను అరికట్టి అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవాలని స్పష్టం చేశారు.శాఖల మధ్య సమన్వయం తప్పనిసరిఆస్తి పన్ను వసూళ్లు, కొత్త ఆస్తుల గుర్తింపు, నీటి సంరక్షణ చర్యల అమలులో రెవెన్యూ, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని డీసీ ప్రదీప్ కుమార్ ఆదేశించారు. నీటి సంరక్షణ వ్యవస్థల వివరాలను సేకరించి అవసరమైన చోట రికార్డులను నవీకరించాలన్నారు. అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలో పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. నిర్దేశిత లక్ష్యాల సాధనపై క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. మున్సిపల్ ఆదాయాన్ని పెంచడంతో పాటు భవిష్యత్తు నీటి అవసరాలకు అనుగుణంగా సంరక్షణ చర్యలను బలోపేతం చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు, అసిస్టెంట్ ఇంజినీర్లు, బిల్ కలెక్టర్లు, అసిస్టెంట్ బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ శాఖ గ్రంథాలయం కు 60 కుర్చీలు, 60 ప్యాడ్లు

సూర్యాపేట / హుజూర్‌నగర్, అక్టోబర్ 14. మీడియా టుడే :

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచన మేరకు ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు రవితేజ, అనూష పర్యవేక్షణలో శాఖ గ్రంథాలయం కు 60 కుర్చీలు, 60 ప్యాడ్లు అందుబాటులోకి వచ్చాయి. వీటిని గ్రంథాలయానికి వచ్చే పాఠకులతో పాటు వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల సౌకర్యార్థం అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ బచ్చు రామారావు మాట్లాడుతూ.. గ్రంథాలయానికి వచ్చే పాఠకులు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ అభ్యర్థులకు ప్రభుత్వం మెరుగైన సౌకర్యాలు కల్పించడం సంతోషకరమన్నారు. కుర్చీలు, ప్యాడ్ల అందుబాటుతో అభ్యర్థులకు చదువుకునేందుకు మరింత సౌకర్యం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంధ పాలకుడు కంచెర్ల శ్రీధర్ రెడ్డి, గ్రంథాలయ సిబ్బంది కస్తాల మధు, రిటైర్డ్ కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ బీరెల్లి శ్రీనివాస్ రెడ్డి, గ్రంథాలయ పాఠకులు, వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.



నాచారంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు అవగాహన ప్రచారం

- అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

- ప్రజాస్వామ్య బలోపేతానికి పట్టభద్రుల భాగస్వామ్యం కీలకం



మీడియా టుడే, నాచారం, అక్టోబర్ 14:

ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి సూచనల మేరకు, నాచారం 21వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతలకంటి రాజు ఆధ్వర్యంలో బుధవారం నాచారం డివిజన్ పరిధిలోని వీఎస్‌టీ కాలనీలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు అవగాహన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన పట్టభద్రులందరూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని నాయకులు సూచించారు. ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ, ప్రజాస్వామ్య బలోపేతంలో పట్టభద్రుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ ఇన్‌చార్జ్ రఘుపతి రెడ్డి, మాజీ అధ్యక్షుడు బందారం శ్రీకాంత్ గౌడ్, మాజీ కౌన్సిలర్ తుంగా తిరుపతి, యువ నాయకులు మామిడాల సంతోష్ రెడ్డి, ఫసియుద్దీన్, శంకర్ గౌడ్, బండారి రఘు, జూపల్లి రాజేష్, జావేద్, శ్రీధర్, మహిళా నాయకులు ఏర్పుల సుజాత, పూర్ణిమ, షాహీన్, భారతమ్మతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పాడుపు చర్యలు చేపడితేనే ఈ కరువును ఎదుర్కొంటాము

నీటిని విద్యుత్ ను పొదుపుగా వాడుకోవాలి

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రిటైర్డ్ ఐబి ఈ ఈ బొడ్డు సురేందర్ రావు

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 14:రామన్నపేట,ప్రతినిధి

ఎల్ నినో ప్రభావంతో వర్షాలు సమృద్ధిగా పడకపోవడం తో తీవ్ర కరువు పరిస్థితులు నెలకొని ఉన్నందున ప్రజలు నీటిని, విద్యుత్తును పొదుపుగా వాడుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, రిటైర్డ్ ఐబీ ఈ ఈ బొడ్డు సురేందర్ రావు ప్రజలకు సూచించారు.బుధవారం మండల కేంద్రంలోని విలేకరులతో మాట్లాడుతూ వర్షాలు పడకపోవడంతో చెరువు, కుంటలు నీరు లేక వెలవెలబోతు కనిపిస్తున్నాయన్నారు. వర్షాకాలంలోనే నీరు లభించని పరిస్థితులు ఏర్పడ్డాయి అన్నారు. హైదరాబాద్ నగరానికి తాగునీరు అందించే నాగార్జునసాగర్ శ్రీశైలం, జూరాల,మంజీరా గండిపేట్ లాంటి ప్రాజెక్టుల్లో కూడా నీళ్లు లేని పరిస్థితి నెలకొందన్నారు.నదులు ఈ వాన కాలంలో పారిన సందర్భం కనిపించలేదన్నారు.జల విద్యుత్ నిలిచిపోయిందని,థర్మల్ విద్యుత్ నుంచి వచ్చే విద్యుత్తు కూడా రాష్ట్రానికి చాలి నంతగా అందడం లేదన్నారు. ప్రభుత్వం కూడా విద్యుత్తును పొదుపుగా వాడుకోవాలని,కొనడానికి కూడా ఎక్కడ దొరకడం లేదని తెలిపారు అన్నారు. నల్ల నీరును పట్టుకొన్న తరువాత నల్లను బంద్ చేయాలని ఆయన సూచించారు.వానకాలమే ఇలా ఉంటే రానున్న వేసవి ఎలా ఉంటుందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. పొదుపు చర్యలు చేపడితేనే ఈ కరువును ఎదుర్కొంటామన్నారు.

ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆడపడుచు పెళ్లి కానుక



మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 14


యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామానికి చెందిన బండారి పద్మ, మారయ్య ల కుమార్తె బండారి స్వాతి వివాహ మహోత్సవ వేడుకలు ఎంఎంఎస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ మహోత్సవ వేడుకలో పాల్గొని ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఎలిమినేటి జంగారెడ్డి ఆధ్వర్యంలో ఆడపడుచు పెళ్లి కానుకగా 10,000/- రూపాయలు ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యుల ద్వారా కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

బీరప్పగడ్డ డివిజన్ బీజేపీ అధ్యక్షుడిగా రాచకొండ శివకుమార్

- పార్టీ బలోపేతానికి కృషి చేస్తా: శివకుమార్

- సీనియర్ నాయకులు, కార్యకర్తల సహకారంతో ముందుకు

మీడియా టుడే,ఉప్పల్, అక్టోబర్ 14:



మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా, ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని బీరప్పగడ్డ డివిజన్ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అధ్యక్షుడిగా రాచకొండ శివకుమార్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో డివిజన్ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి, రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తూ, సీనియర్ నాయకులు, కార్యకర్తల సహకారంతో బీరప్పగడ్డ డివిజన్‌లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

గుర్తుతెలియని మృతదేహం కలకలం

శంకరాజుపల్లి సమీపంలో మృతదేహం గుర్తింపు.. పోలీసులకు సమాచారం


దుర్వాసనతో వెలుగులోకి వచ్చిన ఘటన.. తుపాకులగూడెం రోడ్డుపక్కన మృతదేహం



ములుగు జిల్లా ఏటూరునాగారం, అక్టోబర్14(మీడియా టుడే)

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం శంకరాజుపల్లి శివారులోని తుపాకులగూడెం వెళ్లే ఆర్‌అండ్‌బీ రహదారి పక్కన తిరుగురాళ్ల సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమవడం స్థానికంగా కలకలం రేపింది. బుధవారం ఉదయం వాకింగ్‌కు వెళ్లిన కొందరికి రహదారి పక్కన ఉన్న పొదల ప్రాంతం నుంచి దుర్వాసన రావడంతో అక్కడికి వెళ్లి పరిశీలించారు. ఈ క్రమంలో మృతదేహాన్ని గుర్తించి వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఏటూరునాగారం ఎస్‌ఐ బి. మహేష్‌కు విషయం తెలియజేయగా, పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరించే అవకాశం ఉంది. మృతుడి వివరాలు, మరణానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనకు సంబంధించి పోలీసుల విచారణ అనంతరం మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. మృతుడి ఆచూకీ, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలపై పోలీసుల దర్యాప్తులో స్పష్టత రావాల్సి ఉంది.

సింగరేణి కార్మిక గర్జనకు భారీగా తరలిన బిఆర్ఎస్ దండు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే అక్టోబర్ 14

: నల్లబంగారంగా పేరుగాంచిన సింగరేణి సంపదను కొల్లగొడుతూ, కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అధ్యక్షతన గోదావరిఖనిలో నిర్వహిస్తున్న సింగరేణి కార్మిక గర్జనకార్యక్రమానికిభూపాలపల్లి నియోజకవర్గం నుంచి భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి టిబిజీకేఎస్ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,యువతతో కలిసి సుమారు 500 మందితో గోదావరిఖనికి బయలుదేరారు. సింగరేణి కార్మికుల హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారం, కార్మికులకు న్యాయం జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ కార్మిక గర్జన కార్యక్రమానికి భూపాలపల్లి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లడం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది.

బరకత్ గూడెం --నడిగూడెం, నడిగూడెం--మోతె డబుల్ రోడ్డు విస్తరణ చేపట్టాలి

బీసీ సంఘం రాష్ట్ర నాయకులు బెల్లంకొండ నవీన్ గౌడ్ డిమాండ్



నడిగూడెం, అక్టోబర్ 14. మీడియా టుడే:


నడిగూడెం: బరకత్ గూడెం-- నడిగూడెం--మోతె రహదారులను డబుల్ రోడ్లుగా విస్తరించి, నడిగూడెం మండలానికి మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలని బీసీ సంఘం రాష్ట్ర నాయకులు బెల్లంకొండ నవీన్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. సరైన రహదారి కనెక్టివిటీ లేకపోవడం వల్ల నడిగూడెం మండలం అభివృద్ధిలో వెనుకబడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నో ఏళ్లుగా ఈ రహదారుల విస్తరణకు సంబంధించి తగిన చర్యలు చేపట్టకపోవడంతో ప్రజలు రాకపోకల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రహదారులను విస్తరించడం ద్వారా ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు, వ్యవసాయం, వ్యాపారాలు, విద్య, వైద్య సేవలకు మెరుగైన అనుసంధానం ఏర్పడుతుందని తెలిపారు.ఈ సమస్యను కాంగ్రెస్ మండల నాయకులు స్థానిక ఎమ్మెల్యే శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి, రాష్ట్ర మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రభుత్వంలోనైనా నడిగూడెం మండలానికి తగిన గుర్తింపు లభించేలా ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని కోరారు.సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రహదారుల విస్తరణకు అవసరమైన ప్రతిపాదనలు, నిధుల కేటాయింపు, నిర్మాణ పనుల ప్రారంభానికి చర్యలు చేపట్టాలని బెల్లంకొండ నవీన్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. నడిగూడెం మండల ప్రజల దీర్ఘకాలిక రవాణా సమస్యను పరిష్కరించి, ప్రాంత అభివృద్ధికి బాటలు వేయాలని ఆయన కోరారు.

జనగణన రెండో దశను పకడ్బందీగా నిర్వహించాలి

వివరాల నమోదులో ఖచ్చితత్వం పాటించాలి -జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్

ములుగు జిల్లా అక్టోబర్14(మీడియా టుడే)

జనగణన--2027 రెండో దశ జనాభా గణనను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు, సిబ్బంది తమ విధులపై పూర్తి అవగాహన పెంచుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ సూచించారు.జనగణన విధుల్లో భాగంగా ఛార్జ్ క్లర్కులు, సాంకేతిక సహాయకులకు అక్టోబర్ 13, 14 తేదీల్లో ములుగు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో రెండు రోజుల శిక్షణ నిర్వహించారు. బుధవారం నిర్వహించిన శిక్షణ ముగింపు కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొని సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక శిక్షణను సద్వినియోగం చేసుకొని, జనగణన వివరాల నమోదులో ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గతంలో కాగితాలపై నమోదు చేసిన జనగణన వివరాలను ఈసారి ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా సేకరించనున్నందున సంబంధిత సాంకేతిక అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు.జనగణన నిర్వహణ, పర్యవేక్షణకు ఉపయోగించే సీఎంఎంఎస్ పోర్టల్‌పై సిబ్బంది పూర్తి అవగాహన పెంచుకోవాలని పేర్కొన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత వివరాలను సీఎంఎంఎస్ పోర్టల్‌లో తప్పులు లేకుండా ఖచ్చితత్వంతో నమోదు చేయాలని తెలిపారు.రెండో దశ జనాభా గణనలో అడగనున్న 40 ప్రశ్నలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. శిక్షణ సమయంలో సందేహాలను నివృత్తి చేసుకొని, క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని పేర్కొన్నారు.ఈ శిక్షణలో హైదరాబాద్‌లోని జనగణన కార్యకలాపాల సంచాలకుల కార్యాలయం నుంచి విచ్చేసిన సాంకేతిక అధికారి ఏ.ఆర్. యువేందర్ బాబు,



జనగణన అధికారి, ప్రధాన శిక్షకుడు సి.హెచ్. నాయుడు ఛార్జ్ క్లర్కులు, సాంకేతిక సహాయకులకు శిక్షణ అందించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పర్యవేక్షకురాలు మంజుల, ములుగు ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయ గణాంక అధికారి భూక్య లాల్ నాయక్, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సంగారెడ్డి కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ సంబురాలు

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిరూపం బతుకమ్మ: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, అక్టోబర్ 14.

ప్రపంచంలో పూలతో జరుపుకునే అరుదైన పండుగ బతుకమ్మ అని, తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, సాంస్కృతిక వైభవానికి ఈ పండుగ ప్రతీకగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్ ప్రాంగణంలో కలెక్టరేట్ రెవెన్యూ శాఖ, ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహిం చారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ సంగీత పాల్గొని బతుకమ్మ పూజా కార్యక్ర మాలు నిర్వహించి, బతుకమ్మ ఆడారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకునే ఈ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. బతుకమ్మను తెలంగాణ ఇంటి మహాలక్ష్మిగా భావిస్తారని పేర్కొన్నారు. పండుగ విశిష్టతను చాటిచెప్పేలా ఆహ్లాదకరమైన వాతావరణంలో వేడుకలు నిర్వహిం చాలని,అన్నారు . కలెక్టరేట్‌లో ప్రాంగణంలో నేటి నుండి అక్టోబర్ 17 వ తేదీ వరకు ప్రతిరోజూ సాయ ంత్రం 4 గంటల నుంచి బతుకమ్మ సంబురాలు నిర్వహి ంచనున్నట్లు తెలిపారు. మహిళా సంఘాలు, యువత, మహిళా ఉద్యోగులు, మహిళలు , కలెక్టరేట్ చుట్టుపక్కల గల కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు . శాఖల వారీగా బతుకమ్మ సంబురాల నిర్వహణకు రోజు వారీ షెడ్యూల్‌ను రూపొందించడం జరిగింది . వివిధ శాఖల తో బతుకమ్మ సంబురాలు ఈ నెల 17 వరకు కలెక్టరేట్ ప్రాంగణంలో పెద్దఎత్తున నిర్వహించనున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు ,మహిళలా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు.

ఎల్‌నినో ప్రభావంతో విద్యుత్ డిమాండ్‌లో భారీ పెరుగుదల

వ్యవసాయ అవసరాలు, ఏసీలు, కూలర్ల వినియోగంతో పెరుగుతున్న విద్యుత్ వినియోగం

నిరంతర విద్యుత్ సరఫరాకు టీజీఎన్‌పీడీసీఎల్ ప్రత్యేక చర్యలు -ముందస్తు ప్రణాళికతో విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేయాలి

ములుగు సర్కిల్ పరిధిలో పలు విద్యుత్ సబ్‌స్టేషన్లు తనిఖీ చేసిన సీఎండీ

ములుగు జిల్లా అక్టోబర్14(మీడియా టుడే)

ఎల్‌నినో ప్రభావంతో ఉష్ణోగ్రతలు పెరగడం, వ్యవసాయ విద్యుత్ వినియోగంతో పాటు ఏసీలు, కూలర్ల వాడకం పెరగడం వల్ల విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరుగుతోందని టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి, ఐఏఎస్ పేర్కొన్నారు. పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా ముందస్తు ప్రణాళికతో విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేయాలని ఆయన అధికారులకు సూచించారు.బుధవారం ములుగు సర్కిల్ పరిధిలో పర్యటించిన సీఎండీ కమలాపూర్‌లోని 132/33 కేవీ సబ్‌స్టేషన్‌తో పాటు మంగపేట, మల్లూరు, అబ్బాపూర్ 33/11 కేవీ సబ్‌స్టేషన్లను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. అనంతరం ములుగులోని ఎస్‌పీఎం షెడ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్‌స్టేషన్ల నిర్వహణ, విద్యుత్ పరికరాల పనితీరు, ప్రస్తుత విద్యుత్ సరఫరా పరిస్థితులను సమీక్షించారు.రాబోయే సీజన్‌లో విద్యుత్ డిమాండ్ మరింత పెరిగే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తలెత్తకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైతులు, గృహ, వాణిజ్య విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా అందించేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.విద్యుత్‌కు గరిష్ఠ డిమాండ్ ఉండే సమయాల్లో అంతరాయాలను తగ్గించేందుకు, సాధ్యమైన చోట్ల విద్యుత్ లైన్ క్లియరెన్స్‌లను (ఎల్‌సీ) సాయంత్రం వేళల్లోనే ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు.11 కేవీ ఫీడర్లపై విద్యుత్ అంతరాయాలు ఏర్పడినప్పుడు సంబంధిత సిబ్బంది వెంటనే స్పందించి లోపాలను గుర్తించి, యుద్ధప్రాతిపదికన మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. అనవసరంగా లైన్ క్లియరెన్స్ లు



తీసుకోకూడదని సూచించారు . క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లను (డీటీఆర్) తక్షణమే మార్చి, విద్యుత్ సరఫరాలో అంతరాయాల కారణంగా పంటలకు నష్టం కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో సీఎండీ వెంట ములుగు సర్కిల్ ఎస్ఈ భిక్షపతి, ములుగు డీఈ రాజు, ఏటూరునాగారం ఏడీఈతో పాటు ఇతర విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

ఈ నెల 15, 16 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలు - ఓటరు నమోదు అధికారి, ఆర్డీవో కృష్ణవేణి



ములుగు జిల్లా అక్టోబర్14(మీడియా టుడే)

ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఓటరు నమోదు అధికారి, ఆర్డీవో కృష్ణవేణి సూచించారు.బుధవారం ములుగు ఆర్డీవో కార్యాలయంలోని తన ఛాంబర్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆమె సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ--2026, వరంగల్--ఖమ్మం--నల్లగొండ పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఓటరు నమోదు ప్రక్రియలపై చర్చించారు.ఈ సందర్భంగా ఓటరు నమోదు అధికారి, ఆర్డీవో మాట్లాడుతూ ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు కాని అర్హులు, ముఖ్యంగా 18 నుంచి 19 ఏళ్ల యువత ఓటరు నమోదుకు ముందుకు రావాలని సూచించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 15, 16 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హులు సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాజకీయ పార్టీల బూత్‌స్థాయి ఏజెంట్లు కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొనేలా చూడాలని సూచించారు.ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా అనుసంధానం కాని ఓటర్ల వివరాలు, అసంగతతలున్న నమోదులకు సంబంధించి 41,900 నోటీసులు రూపొందించినట్లు తెలిపారు. ఇప్పటివరకు 41,764 నోటీసులను అందజేశామని, మిగిలిన నోటీసులను రాబోయే వారం పది రోజుల్లో అందజేయనున్నట్లు పేర్కొన్నారు.ఆగస్టు 17న విడుదల చేసిన ముసాయిదా ఓటర్ల జాబితాపై అక్టోబర్ 7 వరకు దరఖాస్తులు, అభ్యంతరాలు స్వీకరించినట్లు వివరించారు. ఫారం--6 ద్వారా 748, ఫారం--7 ద్వారా 13, ఫారం--8 ద్వారా 803 దరఖాస్తులు అందాయని తెలిపారు. వీటిపై విచారణ చేపట్టి, అవసరమైన ధ్రువపత్రాలు సమర్పించిన అర్హుల దరఖాస్తులను ఆమోదించే ప్రక్రియ కొనసాగుతున్నట్లు చెప్పారు. అందిన దరఖాస్తులు, అభ్యంతరాల జాబితాలను సమావేశానికి హాజరైన రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు.పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఓటరు నమోదుకు సంబంధించి ఫారం--18 ద్వారా అంతర్జాలంలో 4,186 దరఖాస్తులు, నేరుగా 6 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. అంతర్జాలంలో అందిన దరఖాస్తుల్లో 47 దరఖాస్తులను ఆమోదించామని, మిగిలిన వాటిని నిర్ణీత సమయంలో విచారించి తుది నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ ఓటర్ల జాబితా ప్రక్రియపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు.ఈ సమావేశంలో ఎన్నికల విభాగం డిప్యూటీ తహసీల్దార్లు గణపతి, నితీష్, సంబంధిత సిబ్బంది, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

దేగాంలో పెద్దమ్మ తల్లి ఆలయంలో వైభవంగా దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు


- భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు.గంగాధర్ రొల్ల కుటుంబాల ఆధ్వర్యంలో అన్నదానం.

ఖైంసా అక్టోబర్ 14 మీడియా టుడే జిల్లా ప్రతినిధి

నిర్మల్ జిల్లా ఖైంసా మండలంలోని దేగాం గ్రామంలో పెద్దమ్మ తల్లి ఆలయంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గ్రామ ప్రజలు ప్రతిరోజూ ఆలయానికి చేరుకొని దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ అమ్మవారి ఆశీస్సులు పొందుతున్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారగా, గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం గంగాధర్ రొల్ల కుటుంబాలు (తర్పాలు)



కలిసికట్టుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ సందర్భంగా అమ్మవారికి పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు అన్నదానం చేయడం ద్వారా సేవాభావాన్ని చాటుకోవడంతో పాటు అమ్మవారి కృపకు పాత్రులు కావాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చినట్లు తెలిపారు.దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు గ్రామ ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ఐక్యతను చాటుతున్నాయి. గ్రామస్తులంతా కలిసి పూజలు, ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటూ ఉత్సవాలను విజయ వంతం చేస్తున్నారు. పండుగల సందర్భంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల గ్రామంలో సోదరభావం, పరస్పర సహకారం మరింత బలపడతాయని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు



గద్వాల టౌన్ నూతన ఎస్ఐగా ఎం. శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (అక్టోబర్ 14) గద్వాల పట్టణ పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్ఐ)గా ఎం. శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖతో సహకరించాలని కోరారు.

ఉప్పల్ మినీ శిల్పారామంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు!

- సందర్శకులతో కలిసి బతుకమ్మ ఆడిన మహిళా సిబ్బంది

- శివకుమార్ శిష్య బృందం నృత్య ప్రదర్శనలతో అలరింత



మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 14: బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ఉప్పల్ మినీ శిల్పారామంలో బుధవారం సంబరాలు ఘనంగా నిర్వహించారు. శిల్పారామం మహిళా సిబ్బంది రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సాయంత్రం సందర్శకులతో కలిసి బతుకమ్మ ఆటపాటల్లో పాల్గొన్నారు.అనంతరం నాట్యగురువు శివకుమార్ శిష్య బృందం వివిధ నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించింది. వినాయక కౌతం, నమశ్శివాయతే, జతిస్వరం, శివస్తుతి, మూషిక వాహన, అన్నమాచార్య కీర్తనలు, గరుడ గమన, అయ్యిగిరి నందిని, భో శంభో తదితర అంశాలను ప్రదర్శించి మెప్పించారు.ఈ కార్యక్రమంలో కళాకారులు లీలావతి, కవిత, దీక్ష, శాన్వి, అమృత, తనిష్క, హానిక, నిశిత, పూజశ్రీ, అద్య తదితరులు పాల్గొని తమ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. బతుకమ్మ ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో మినీ శిల్పారామం ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది.

ఇందువాసిలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఇద్దరు వలసకూలీల కుటుంబాలను, క్షతగాత్రులను పరామర్శించిన మాజీ మంత్రివర్యులు

తన్నీరు హరీష్ రావు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు

మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (అక్టోబర్ 14)

గద్వాల నియోజకవర్గం గట్టుమండలం ఇందువాసి గ్రామం నికి చెందిన కూలీలు కర్ణాటక రాష్ట్రం యాదగిరి జిల్లాలో కూలి పనుల కోసం వెళ్లి రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వలసకూలీల వీ. నాగన్న,ఏసేపు మృతి చెందడం జరిగింది. మృతుల కుటుంబాలను గాయపడిన క్షతగాత్రులను గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఎమ్మెల్యే విజయుడు మాజీ ఎమ్మెల్యేలుపరామర్శించారు.ఈ సందర్భంగామీడియా సమావేశంలో వలసకూలీల రోడ్డు ప్రమాదం పై జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం పై బిఆర్ఎస్ పార్టీ నాయకులు పండిపడ్డారు.

ఘనంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు పూస బాలకిషన్ జన్మదిన వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 14: రామన్నపేట,ప్రతినిధి

రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం: గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇంద్రపాలనగరం ముద్దుబిడ్డ,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,ప్రజల అభిమానాన్ని చూరగొన్న జననేత పూస బాలకిషన్ జన్మదిన వేడుకలు గ్రామంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంద్రపాలనగరం మెయిన్ రోడ్ వద్ద కేక్ కట్ చేసి పూస బాలకిషన్ కి అందరూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పూస బాలనర్సింహా పాల్గొని బాలకిషన్ కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు మెంబర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,వివిధ హోదాల్లో ఉన్న నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, పూస బాలకిషన్ అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

గ్రామీణ ప్రజలకు కంటి ఆరోగ్యంపై అవగాహన

హుస్నాబాద్‌లో ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

అర్హులకు ఉచిత కంటి శస్త్రచికిత్సలు



పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా

హుస్నాబాద్ అక్టోబర్ 14– గ్రామీణ ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలోని కంటి సంరక్షణ కేంద్రం (కేఎస్ఈసీ), స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంక్ సహకారంతో చేపట్టిన 'క్లోజింగ్ ది గ్యాప్' ప్రాజెక్టులో భాగంగా పలు సేవలను అందిస్తోంది. ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా హుస్నాబాద్ మండలం గాంధీనగర్ గ్రామంలో కంటి ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోలు సంపత్,వార్డు సభ్యులు,ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంటి ఆరోగ్య పరిరక్షణ, కంటి సమస్యలను ముందస్తుగా గుర్తించడం, అవసరమైన వైద్య పరీక్షలు, చికిత్సలు, అర్హులైన వారికి ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు అందించే అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో వైద్యులను సంప్రదించాలని సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలను మరింత చేరువ చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

గాంధీభవన్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా పాల్గొన్న డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి), అక్టోబర్ 14:
తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నిర్వహించిన బతుకమ్మ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ వేడుకల్లో రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొని మహిళా నాయకులతో కలిసి బతుకమ్మ సంబరాల్లో సందడి చేశారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని గాంధీభవన్‌లో ప్రత్యేకంగా ఈ వేడుకలను ఏర్పాటు చేశారు. వివిధ రకాల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలతో మహిళా నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యక్రమానికి హాజరై పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. సంప్రదాయ దుస్తుల్లో పాల్గొన్న మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ, లయబద్ధంగా బతుకమ్మ ఆడుతూ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి సీతక్క ముఖ్యంగా హాజరుకాగా, మహిళా ప్రజాప్రతినిధులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, మహిళా కాంగ్రెస్ నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అందరూ కలిసి బతుకమ్మ ఆడుతూ తెలంగాణ పూల పండుగ విశిష్టతను చాటిచెప్పారు. గాంధీభవన్ ప్రాంగణమంతా బతుకమ్మ పాటలు, మహిళల సందడి, పండుగ ఉత్సాహంతో కళకళలాడింది.ఈ సందర్భంగా మహిళా నాయకులు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన ఆవశ్యకతను చాటుతూ బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను గుర్తుచేశారు. మహిళల ఐక్యత, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు ఇలాంటి వేడుకలు దోహదపడతాయని పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఈ వేడుకల్లో పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహిళా నాయకులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో సంప్రదాయబద్ధంగా సాగిన ఈ బతుకమ్మ సంబరాలు పండుగ ఆనందాన్ని ప్రతిబింబించాయి. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా బతుకమ్మ వేడుకలు ఘనంగా ముగిశాయి.

ములుగు నుంచి బండారుపల్లి వరకు సెంటర్ లైటింగ్ పనులు

నూతన శోభను సంతరించుకుంటున్న ములుగు మున్సిపాలిటీ.. ప్రజల్లో హర్షాతిరేకాలు

ములుగు జిల్లా ములుగు మున్సిపాలిటీ
అక్టోబర్ 14(మీడియా టుడే)

ములుగు మున్సిపాలిటీ నూతనంగా ఏర్పడిన అనంతరం పట్టణం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తూ క్రమంగా నూతన శోభను సంతరించుకుంటోంది. పట్టణాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా ములుగు ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా బుద్దారం వైపు వెళ్లే రహదారిలో ములుగు నుంచి బండారుపల్లి వరకు సెంటర్ లైటింగ్ ఏర్పాటు పనులు కొనసాగుతున్నాయి.మంత్రి సీతక్క సూచనల మేరకు చేపడుతున్న ఈ పనులతో రహదారి మరింత ఆకర్షణీయంగా మారనుంది. సెంటర్ లైటింగ్ ఏర్పాటు పూర్తయితే రాత్రివేళల్లో ప్రయాణించే వాహనదారులకు, పాదచారులకు మెరుగైన వెలుతురు అందడంతో పాటు రహదారి అందం కూడా పెరగనుంది. పట్టణ అభివృద్ధికి ఈ పనులు మరింత దోహదపడనున్నాయిములుగు మున్సిపాలిటీ పరిధిలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ చేపడుతున్న కార్యక్రమాల పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీ క్రమంగా అభివృద్ధి చెందుతూ ఆధునిక సౌకర్యాలతో ముందుకు సాగడం సంతోషకరమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.అభివృద్ధి పనులతో ములుగు రూపురేఖల్లో మార్పు కనిపిస్తోందని, పట్టణం మరింత సుందరంగా మారుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సెంటర్ లైటింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని



కోరుతున్నారు.ములుగు అభివృద్ధి బాటలో మరో ముందడుగు పడటంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

దేగాం గ్రామానికి గర్వకారణం. వైద్యురాలు శుభకు మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి అభినందనలు

- ప్రభుత్వం ఏరియా ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ స్పెషలిస్ట్‌గా బాధ్యతల స్వీకరణ



ఖైంసా అక్టోబర్ 14 మీడియా టుడే జిల్లా ప్రతినిధి

ఖైంసా మండలంలోని దేగాం గ్రామానికి చెందిన గైక్వాడ్ గంగాధర్ కుమార్తె వైద్యురాలు శుభ ఖైంసా ఏరియా ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ స్పెషలిస్ట్‌గా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ముధోల్ మాజీ శాసనసభ్యులు జి. విఠల్ రెడ్డి ఆమెను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. వైద్య రంగంలో ఉన్నతమైన బాధ్యతలు చేపట్టి ప్రజలకు సేవలందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు.దేగాం గ్రామానికి చెందిన శుభ వైద్యురాలిగా ఉన్నత స్థాయికి చేరుకుని, ఖైంసా ఏరియా ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ స్పెషలిస్ట్‌గా బాధ్యతలు చేపట్టడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వైద్య వృత్తి ఎంతో బాధ్యతతో కూడుకున్నదని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు.ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ఎంతో ముఖ్యమని, వైద్యులు అంకితభావంతో పనిచేస్తూ రోగులకు మెరుగైన చికిత్స అందించాలని పలువురు పేర్కొన్నారు. వైద్య రంగంలో సేవలందిస్తూ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని వైద్యురాలు శుభకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ అభినందన కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సూర్యం రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మాజీ జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్ రాజన్న, మాజీ జెడ్పీటీసీ బుచ్చన్న, వార్డు సభ్యులు సుదర్శన్ గౌడ్, చోటు, నాగేష్, సాయి, చందు రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, పోతన్న, లక్ష్మీకాంత్ పటేల్, మహేష్, కిష్టన్నతో పాటు దేగాం గ్రామానికి చెందిన పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.గ్రామానికి చెందిన యువ వైద్యురాలు ప్రభుత్వ ఆసుపత్రిలో కీలక బాధ్యతలు చేపట్టడం పట్ల గ్రామంలో ఆనందం వ్యక్తమవుతోంది. వైద్యురాలు శుభ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహిస్తూ ప్రజలకు విశేష సేవలందించాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.

ఎల్బీనగర్‌లో వైభవంగా అమ్మవారి పూజలు

అన్నపూర్ణాదేవిగా దర్శనం.. 108 రకాల నైవేద్యాల సమర్పణ

ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ మాలోత్ కవిత

మీడియా టుడే ఖమ్మం (అర్బన్)

ఖమ్మం: నగరంలోని 8వ డివిజన్ ఎల్బీనగర్‌లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు అమ్మవారు శ్రీ అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి 108 రకాల పిండివంటలు, ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆశీస్సులతో, బీఆర్ఎస్ యువజన విభాగం ఖమ్మం నగర మాజీ అధ్యక్షుడు దేవభక్తిని కిషోర్ బాబు సహకారంతో బీఆర్ఎస్ నాయకుడు వాంకుడోత్ సురేష్ నాయక్ దంపతులు ఈ పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ మాలోత్ కవిత ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల సంక్షేమానికి కేసీఆర్ పాలన శ్రీరామరక్ష వంటిదని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగిందని పేర్కొన్నారు. తిరిగి కేసీఆర్ ప్రజాపాలన రావాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.అనంతరం ముఖ్య అతిథులు భారీ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, చిరుమామిళ్ల కిరణ్, దండ జ్యోతి రెడ్డి,



అయ్యప్ప రెడ్డి, వీరేందర్ గౌడ్, మాటేటి కిరణ్ కుమార్, మోరంపూడి సాయి, బొడ్డు వెంకటేశ్వర్లు,రెంటపల్లి రమేష్, వడనపు శ్రీనివాసరావు, రామకృష్ణ, అకేటి అర్జున్, గొల్లపూడి ఉపేందర్, తెలపురెడ్డి గోపిరెడ్డి, షేక్ రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

బుద్దారం గ్రామంలో భూసేకరణకు సంబంధించి ప్రతిపాదించిన భూసేకరణ ప్రక్రియ చర్యలను త్వరితగతిన పూర్తి చేయాలి

భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా
ప్రతినిధి మీడియా టుడే అక్టోబర్ 14:


జిల్లాలోని గణపురం మండలం బుద్దారం గ్రామంలో భూసేకరణకు సంబంధించి ప్రతిపాదించిన భూసేకరణ ప్రక్రియ చర్యలను త్వరితగతిన పూర్తి చేయాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీఓసీలో రెవెన్యూ, నీటిపారుదల, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో భూసేకరణ, పెగ్ మార్కింగ్, సర్వే పనులపై కలెక్టర్ తో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్దారం గ్రామంలో జరుగుతున్న రీ-సర్వే ప్రక్రియలో భాగంగా సర్వేయర్ల సహకారంతో క్షేత్రస్థాయిలో అలైన్‌మెంట్‌ను స్పష్టంగా గుర్తించి, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు .రామప్ప నుంచి నీటిని తరలించే ప్రతిపాదనలపై సమీక్షించి ఈ ప్రాజెక్టు ద్వారా ఎనిమిది మండలాలకు మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందించేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించి, పనుల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు.భూసేకరణలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు నిబంధనల ప్రకారం న్యాయమైన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సంబంధిత శాఖల మధ్య సమన్వయం పెంపొందించి, పెండింగ్‌లో ఉన్న ప్రక్రియలు, టెండర్లు, ఇతర పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రాజెక్టుల అమలులో జాప్యం లేకుండా చూడాలని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ 15వ తేదీగురువారం వరకు ఇరిగేషన్ అధికారులు భూ సేకరణ అవసరమైన మేరకు పెగ్ మార్కింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. పెగ్ మార్కింగ్, రీ సర్వే పనులను ఆర్డిఓ పర్యవేక్షణ చేయాలని సూచించారు.ఇప్పటికే పనులలో జాప్యం జరిగిందని జాప్యం చేయొద్దని స్పష్టం చేశారు. జూలై వరకు నీళ్ళు ఇవాల్సి ఉన్నందున రామప్ప నుండి నీరు రాకపోతే ఇబ్బందులు వచ్చే అవకాశం ఉందని, పనులను వేగవంతం చేయాలని జాప్యం చేస్తే చర్యలుతప్పవనిహెచ్చరించారు.ముఖ్యమైన సమావేశానికి అనుమతి లేకుండా గైర్హాజరైన గణపురం సబ్ డివిజన్ డిఈ సదయ్యకు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డిఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటి కలెక్టర్ నవీన్ రెడ్డి, నీటిపారుదల,పంచాయతీరాజ్ శాఖల ఇంజినీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు దుస్తుల పంపిణీ

గ్రామ సర్పంచ్ కొర్ర అరవింద్ నాయక్

యాచారం, అక్టోబర్ 14 (మీడియా టుడే

దసరా కానుకగా పంచాయతీ కార్మికులకు నూతన దుస్తులు పంపిణీమంథన్ గౌరెల్లి సర్పంచ్ కొర్ర అరవింద్ నాయక్ ఆధ్వర్యంలో కార్యక్రమంమంథన్ గౌరెల్లి: విజయదశమి (దసరా) పండుగను పురస్కరించుకుని మంథన్ గౌరెల్లి గ్రామ పంచాయతీ కార్మికులకు నూతన దుస్తులు, యూనిఫారాలను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ కొర్ర అరవింద్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కార్మికులకు దసరా కానుకగా వస్త్రాలను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్య నిర్వహణతో పాటు ప్రజల ఆరోగ్య పరిరక్షణలో పంచాయతీ కార్మికుల సేవలు ఎంతో కీలకమని అన్నారు. కార్మికులను ప్రోత్సహిస్తూ, వారి సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రతి ఏటా దసరా పండుగ సందర్భంగా దుస్తులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మహేష్, ఉప సర్పంచ్ యాట శ్రీనివాస్, డీసీసీ జనరల్ సెక్రటరీ సపావత్ మధుకర్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్మికులు, కారోబర్ పాల్గొన్నారు.



బతుకమ్మ ఉయ్యాల పాటలు విడుదల

గ్రామీణ జానపద కళారుపాలను కాపాడుకుందాం.

టివి,రెడియో జానపద గాయకులు గడిపె మల్లేశ్.



పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం

నేడు కంప్యూటర్ యుగంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న జానపద కళారూపాలు డిజె డిస్కో సంగీతం మోతల వల్ల దిన దినం జానపద కళారూపాలు మరింత కనుమరుగై పోతున్నాయని టివి రెడియో జానపద గాయకులు గడిపె మల్లేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ జానపద కళారూపాలను నమ్ముకొని ప్రజలను చైతన్య పరుస్తూ జీవనం సాగిస్తున్న గ్రామీణ వృత్తి కళాకారులను కళారుపాలను కాపాడేందుకు నిరుద్యోగ యువ కళాకారులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని గడిపె మల్లేశ్ అన్నారు.బుధవారం హుస్నాబాద్ పట్టణంలోని అక్కన్నపెట రోడ్డులోని బియాండ్ ఎక్స్ పెక్టేషన్ ఈవెంట్స్ హాల్లో బతుకమ్మ ఉయ్యాల పాటలను గాయని మణులు దబ్బెట తిరుమల,నానవేన భాగ్యలక్ష్మి, పులిపిరి లలిత,బొల్లం సౌందర్య సేకరణ,రచన,గానం చేసిన రెండు బతుకమ్మ ఉయ్యాల పాటలకు గడిపె మల్లేశ్ సంగీతం అందించిన పాటలను కళాకారులు కళా పోషకుల సమక్షంలో గడిపె మల్లేశ్ విడుదల చేసారు.ఈకార్యక్రమంలో గాయణి మణులు దబ్బెట తిరుమల,పులిపిరి లలిత,నానవేన భాగ్యలక్ష్మి,భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, మహిళా సమాఖ్య నాయకురాలు రాయిళ్ళ శోభరాణి,కళాపోషకులు అయిలేని మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం, విద్యాశాఖ అధికారుల తీరుతో పండగ పూట పస్తులేనా

ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వచ్ఛ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి.

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ డిమాండ్.



పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం

స్వచ్ఛ కార్మికులుగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వచ్ఛ కార్మికులు జిల్లా వ్యాప్తంగా 950 మంది స్వచ్ఛ కార్మికులు పనిచేస్తున్నారు అందులో ప్రాథమిక పాఠశాలలో 582, ప్రాథమికోన్నత పాఠశాలలో 150 మంది, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 222 మంది స్వచ్ఛ కార్మికులు జిల్లా వ్యాప్తంగా 950 మందికి పైగా పని చేస్తున్నారని 2025-2026 విద్యాసంవత్సరంలో జనవరి, ఫిబ్రవరి,మార్చి ఏప్రిల్ వరకు,2026-2027 విద్య సంవత్సరంలో జూన్,జూలై ఆగస్టు,సెప్టెంబర్ వరకు వేతనాలను పెండింగ్ లో ఉన్నాయని ప్రభుత్వం, జిల్లా విద్యాశాఖ అధికారుల పనితీరు వల్ల కార్మికులకు నెల నెలా అందించకపోవడం వల్ల కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలంగాణ రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ ఫ్యాక్టరీ,గనుల శాఖ మంత్రి సిద్దిపేట జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు జి.వివేక్ వెంకటస్వామి, హుస్నాబాద్ శాసన సభ్యులు రాష్ట్ర రోడ్డు రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వచ్ఛ కార్మికుల దీర్ఘ కాలికంగా రావాల్సిన పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని గడిపె మల్లేశ్ కోరారు.

గద్వాల స్మృతివనంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (అక్టోబర్ 14)

నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని స్మృతివనంలో వాకర్స్ అసోసియేషన్, సినియర్ సిటీజన్ ఫోరం ఆధ్వర్యంలో సాయంత్రం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు అరుణ యాదవ్,సినియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు కె మోహన్ రావు ల నాయకత్వంలో జరిగిన ఈ వేడుకల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ సంబరాలు జరుపుకున్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ మహిళల్లో ఐక్యతను, సంతోషాన్ని పెంపొందిస్తుందని ఈ సందర్భంగా నిర్వాహకులు పేర్కొన్నారు. పూలతో బతుకమ్మలను అలంకరించి, సంప్రదాయ నృత్యాలతో సందడి చేయడంతో స్మృతివనం పండుగ శోభను సంతరించుకుంది.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంతో పాటు మహిళల్లో ఐక్యతా భావాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాదవి, హన్మంతు, రాముడు, వినోదచారి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



శ్రీ రాజశ్యామల ఆలయంలో దాస్యం వినయ్ భాస్కర్ ప్రత్యేక పూజలు


జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే అక్టోబర్ 14:

మండల కేంద్రంలోని శ్రీ రాజశ్యామల ఆలయంలో జరుగుతున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు పాలకుర్తి సుధాకర్ గౌతమ్ శర్మ ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి.

దేగాం బిడ్డకు వైద్యురాలిగా ఉన్నత బాధ్యతలు

- భైంసా ఏరియా ఆసుపత్రిలో పాథాలజీ వైద్యురాలిగా శుభ బాధ్యతల స్వీకరణ.

- స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపిన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కాశీనాథ్



భైంసా అక్టోబర్ 14 మీడియా టుడే జిల్లా ప్రతినిధి

భైంసా మండలంలోని దేగాం గ్రామానికి చెందిన గైక్వాడ్ గంగాధర్ కుమార్తె వైద్యురాలు శుభ భైంసా ఏరియా ఆసుపత్రిలో పాథాలజీ విభాగం సివిల్ అసిస్టెంట్ స్పెషలిస్ట్‌గా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఉన్నత విద్యను అభ్యసించి వైద్య రంగంలో కీలక బాధ్యతలు చేపట్టడం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా భైంసా ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కాశీనాథ్ వైద్యురాలు శుభకు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉన్నత విద్యను అభ్యసించి వైద్యురాలిగా బాధ్యతలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు.వైద్య వృత్తి ఎంతో బాధ్యతతో కూడుకున్నదని, ముఖ్యంగా పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ద్వారా సమాజానికి ఎంతో మేలు చేయవచ్చని తెలిపారు. ఉన్నత చదువులు చదివి వైద్య రంగంలో స్థిరపడిన శుభ మరింత అభివృద్ధి సాధించి ప్రజలకు అంకితభావంతో సేవలందించాలని సూచించారు.దేగాం గ్రామానికి చెందిన గైక్వాడ్ గంగాధర్ కుమార్తె వైద్యురాలిగా ఉన్నత బాధ్యతలు చేపట్టడం పట్ల గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షిస్తున్నారు.

మోదీ 25ఏళ్ల పాలనలో అభివృద్ధి దిశగా భారత్

కేంద్ర పథకాలతో కోట్ల మంది లబ్ధి -ఛాయ్ పే చర్చ కార్యక్రమంలో ఎమ్మెల్యే ధన్ పాల్



నిజామాబాదు అక్టోబర్ 14 (మీడియా టుడే ప్రతినిధి):

దేశ ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో భారతదేశం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని ప్రపంచంలో విశ్వ గురువుగా నిలువస్తుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. ప్రధాని మోదీ 25 ఏళ్ల ప్రజా రాజకీయ జీవితం పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రద్ధానంద్ గంజిలో బుధవారం " చాయ్ మిలన్ ఏ మోదీ జీ 25" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 13 ఏళ్ల ముఖ్యమంత్రిగా 12 ఏళ్ల దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ ఎనలేని ప్రజాసేవ చేస్తున్నారని గుర్తు చేశారు. అనేక పథకాలను అందుబాటులోకి తీసుకొచ్చి రైతులు, మహిళలు, పేద కుటుంబాలు, వృద్ధులు, విద్యార్థులు, చిరు వ్యాపారులకు అండగా నిలుస్తున్నారన్నారు. వైద్యం, ఇల్లు, బ్యాంకింగ్, ఆహార భద్రత వంటి రంగాల్లో పెనుమార్పులు తీసుకొచ్చారన్నారు. జన్‌ధన్ యోజన ఉజ్వల యోజన కిసాన్ సామాన్ నిధి ఆయుష్మాన్ భారత్ ఆవాస్ యోజన గరీబ్ కళ్యాణ్ అన్న యోజన జల్‌జీవన్ మిషన్ తదితర పథకాలతో కోట్ల మంది లబ్ధిపొందుతున్నారన్నారు. 2014 తర్వాత జాతీయ రహదారులు, రైల్వే, ఆసుపత్రులు, అంతరిక్షం, వైమానిక, సైనిక రంగాల్లో ఎన్నో రెట్ల వృద్ధి జరిగిందన్నారు. భారతదేశ జిడిపి 10వ స్థానం నుంచి ఏకంగా 4వ స్థానంకి ఎగబాకడం కేవలం మోదీ వల్లనే సాధ్యమైందని చెప్పారు. అనంతరం ఇందూరు ఛాయ్ వాలా మాదాసు స్వామి యాదవ్ మాట్లాడుతూ. .భారతదేశ చరిత్రలో చిరస్మరణీయమైన నాయకుడు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని కొనియాడారు. నిరుపేద తల్లి కడుపున పుట్టి రైలులో చాయ్ విక్రయిస్తూ ప్రధాని స్థాయికి ఎదిగారన్నారు.25 సంవత్సరాల ఈ ప్రజా రాజకీయ జీవితం రాబోయే తరాలకు మార్గదర్శనం వంటిదన్నారు. తన కుటుంబ ములాలు కూడా చాయ్ అమ్మిన కుటుంబానికి చెందినవి కావడం పట్ల ఎంతో గర్వపడుతున్నానని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు శ్యామ్, కార్పొరేటర్లు బంటు ప్రీతి ప్రవీణ్, జ్యోతి మురళి, నిజామాబాద్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కమల్ కిషోర్ , గుమస్తా సంఘం అధ్యక్షులు బాలు, దడువై సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, హమాలీ సంఘం అధ్యక్షులు అంజయ్య యాదవ్, పైట వెంకటేశం, ఆగమయ్య, తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు నవంబర్ 6 చివరి తేదీ

అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి -- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి), అక్టోబర్ 14:

హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులందరూ ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు. పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియలో అర్హులైన ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆమె కోరారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు జాబితాను కొత్తగా రూపొందిస్తున్న నేపథ్యంలో గతంలో ఓటరుగా నమోదు చేసుకున్న వారు సైతం మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని ఆమె పేర్కొన్నారు. అర్హులైన పట్టభద్రులు నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత గడువులోగా తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు.ఓటరు నమోదుకు 2026 నవంబర్ 6వ తేదీ చివరి గడువు అని తెలిపారు. అర్హులైన వారు ఫారం-18 ద్వారా ఆన్‌లైన్‌లో లేదా సంబంధిత ఎన్నికల అధికారుల వద్ద ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. నమోదు ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాల కోసం సమీపంలోని మీ సేవ కేంద్రాలను లేదా స్థానిక ప్రజాప్రతినిధులను సంప్రదించాలని సూచించారు. పట్టభద్రుల ఓటరు నమోదుకు అర్హతలు2023 అక్టోబర్



31వ తేదీ నాటికి లేదా అంతకుముందు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ లేదా తత్సమాన విద్యార్హతను పొందిన వారు, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపార ు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు కీలకమని పేర్కొంటూ, అర్హులైన పట్టభద్రులందరూ చివరి తేదీ వరకు వేచి చూడకుండా ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని సబితా ఇంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు.

వెట్టిచాకిరీ నిర్మూలనతో పాటు కార్మికుల హక్కుల పరిరక్షణకపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి
మీడియా టుడే అక్టోబర్ 14:

వెట్టిచాకిరీ నిర్మూలనతో పాటు కార్మికుల హక్కుల పరిరక్షణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధవారం ఐడీఓసీ కార్యాలయ ప్రాంగణంలో కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వేచ్ఛా రథం ప్రచార వాహనాన్ని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ఎక్కడైనా వెట్టిచాకిరీ కొనసాగుతున్నట్లు గుర్తిస్తే తక్షణమే స్పందించి బాధిత కార్మికులకు విముక్తి కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వెట్టిచాకిరీ బాధితులకు చట్ట ప్రకారం న్యాయం చేయడంతో పాటు అవసరమైన పునరావాస సదుపాయాలు కల్పించాలని సూచించారు. ముఖ్యంగా వ్యవసాయం, ఇటుక బట్టీలు, ఆక్వాకల్చర్, గనులు, క్వారీల వంటి అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల పరిస్థితులను సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. కార్మికులపై జరుగుతున్న దోపిడీని అరికట్టేందుకు సమన్వ యంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లావ్యాప్తంగా పర్యటించనున్న స్వేచ్ఛా రథం ద్వారా వెట్టిచాకిరీ నిర్మూలన, కార్మికుల హక్కులు, చట్టపరమైన రక్షణ, బాధితులకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ సహాయ వ్యవస్థలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్మికులకు తమ హక్కులపై చైతన్యం కల్పించడంతో పాటు వెట్టిచాకిరీ నిర్మూలనకు ప్రజలను భాగస్వాములను చేయడం ఈ ప్రచార కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఆయన వివరించారు. వెట్టిచాకిరీకి సంబంధించిన సమాచారం తెలిసిన వారు, కార్మికులపై దోపిడీ జరుగుతున్నట్లు గుర్తించిన వారు లేదా సహాయం అవసరమైన బాధితులు టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 080-69434343 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కార్మిక శాఖ అధికారి వినోద, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి మల్లీశ్వరి, వ్యవసాయ అధికారి బాబురావు, ఎఫ్ఎం ఎస్సెస్ ఎన్జీవో కో ఆర్డినేటర్ ఇక్బాల్ పాషా, క్లస్టర్ కో ఆర్డినేటర్లు ప్రసాద్, ప్రదీప్, రాకేష్ పునరావాస కో ఆర్డినేటర్ నరసింహ స్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు నాణ్యమైన మంచినీరు అందించడమే బాలవికాస సంస్థ లక్ష్యం

బాలవికాస వాటర్ ప్లాంట్ వరంగల్ జోన్ సమైక్య జోనల్ సమావేశం

ముఖ్యఅతిథిగా బాలవికాస వాటర్ ప్లాంట్ల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కేడమ్ లింగమూర్తి



పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా

బాలవికాస వాటర్ ప్లాంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సమైక్య జోనల్ సమావేశం ఖాజీపేట లో నిర్వహించారు. ఈ సందర్భంగా బాలవికాస వాటర్ ప్లాంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కేడం లింగమూర్తి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఫెడరేషన్ ఆధ్వర్యంలో సుమారు 1,600 వాటర్ ప్లాంట్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఈ సమావేశంలో 150 గ్రామాల వాటర్ ప్లాంట్ల కమిటీ సభ్యులు పాల్గొన్నట్లు తెలిపారు బాలవికాస సంస్థ గురించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన, స్వచ్ఛమైన మంచినీటిని అందించడమే బాలవికాస సంస్థ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా వాటర్ ప్లాంట్ల ద్వారా అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు సంస్థ నిరంతరం కృషి చేస్తోందన్నారు.ప్రజల భాగస్వామ్యంతో బాలవికాస సంస్థ మరింత విస్తృతంగా సేవలను అందించేందుకు కృషి చేస్తుందని కేడం లింగమూర్తి తెలిపారు. ప్రతి గ్రామంలో స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం అందుబాటులో ఉండేలా సంస్థ తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తుందని అన్నారు.ఈ సమావేశంలోజోనల్ డైరెక్టర్ రామలింగారెడ్డి లక్ష్మీనారాయణ సిద్దిరాములు ఐలేని మల్లికార్జున్ రెడ్డి బాలవికాస సంస్థ మేనేజర్ మధుసూదన్, , డైరెక్టర్లు, సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

18 ఏళ్లుగా ఆధ్యాత్మిక సేవ.. బొమ్మిడి వినోద్ రెడ్డికి గాంధీనగర్ వానుల ఘన సత్కారం!

- భరత్‌నగర్‌లో వైభవంగా నవరాత్రి ఉత్సవాలు - నాలుగో రోజు అమ్మవారికి ఘనంగా ప్రత్యేక పూజలు

- శాలువాతో సత్కరించి అభినందించిన గాంధీనగర్ వాసులు



మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 14:

ఉప్పల్ భరత్‌నగర్‌లో జై భగవాన్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బొమ్మిడి వినోద్ రెడ్డి నేతృత్వంలో నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.నాలుగో రోజు అమ్మవారికి ఘనంగా ప్రత్యేక పూజలునాలుగో రోజు పూజల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.18 ఏళ్ల సేవకు గాంధీనగర్ వాసుల అభినందనలుఉప్పల్ గాంధీనగర్‌కు చెందిన నివాసితులు బొమ్మిడి వినోద్ రెడ్డిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. 18 సంవత్సరాలుగా ఉత్సవాలను నిర్వహిస్తూ ఆధ్యాత్మిక సంప్రదాయాన్ని కొనసాగించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలను విజయవంతంగా కొనసాగించాలని ఆకాంక్షించారు.పాల్గొన్న ప్రముఖులుఈ కార్యక్రమంలో నరేష్ బోసం, చిలుగూరి శ్రీకాంత్, మద్దూరి కుమార్, ఎర్ర రామస్వామి, నాగారం బాలకృష్ణ, ఎర్ర అరుణ్, ఒక్కస్ నరేందర్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లలో దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్ అమలు చేయాల్సిందే

ప్రభుత్వ అధికారులు దివ్యాంగులను విస్మరించడం తగదు

వీహెచ్‌పీఎస్ మండల అధ్యక్షుడు జక్కోజు భిక్షపతి - ఎంపీడీవో యాదగిరికి వినతిపత్రం అందజేత



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 14

సైదాపూర్ మండల కేంద్రంలోనిప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమాన్ని విస్మరించడం సరికాదని వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు జక్కోజు భిక్షపతి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో భూక్యా యాదగిరికి ఆయన సంఘం నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ?ఈ సందర్భంగా భిక్షపతి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో నిబంధనల ప్రకారం దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. సొంత ఇల్లు లేక ఎంతోమంది నిరుపేద దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, రిజర్వేషన్ ప్రాతిపదికన అర్హులైన ప్రతి దివ్యాంగుడికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కొంకట కిష్టయ్య, ఆవుల పద్మ ఉన్నారు.

వీఆర్ఏ రాజు భౌతికాయానికి పూలమాల వేసి నివాళులర్పించిన సురేష్ నాయక్



జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే అక్టోబర్ 14:

కొడకండ్ల మండల పరిధి లోని మొండ్రాయి గ్రామానికి చెందిన వీఆర్ఏ రాజు అనారోగ్యంతో మృతి చెందడంతో, కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ స్థానిక సర్పంచ్‌లతో కలిసి రాజు భౌతికాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ, రాజు ప్రజలకు ఎంతో సేవ చేశారని, ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండేవారని గుర్తుచేశారు. ఆయన మృతి గ్రామానికి, కుటుంబ సభ్యులకు తీరని లోటని పేర్కొన్నారు. రాజు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వెంకటేశ్వరరావు, మైదం చెరువు తండా సర్పంచ్ సోనియా, నరేష్ నాయక్, మొండ్రాయి గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చ మల్లేష్, గ్రామ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొని రాజుకు నివాళులర్పించారు.

గుర్తుతెలియని స్థితిలో లభించిన వృద్ధుడి మృతదేహం గుర్తింపు ఎస్సై : ఏ. శ్రీ కాంత్ రెడ్డి

మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 14

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని కేర్చుపల్లి గ్రామ శివారులో బండారి జంగయ్య కు చెందిన వ్యవసాయ భూమిలో 14.10.2026 ఉదయం సుమారు 10:00 గంటల సమయంలో ఒక వృద్ధుడి మృతదేహం ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. విచారణలో, పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన దుబ్బ పెంటయ్య (70) అనే వృద్ధుడు 02.10.2026 తేదీన ఉదయం సుమారు 03:00 గంటల సమయంలో ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాకపోవడంతో అతని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు వలిగొండ పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సమాచారం తెలుసుకున్న సంఘటన స్థలానికి చేరుకున్న మృతుడి చిన్న కుమారుడు దుబ్బ భాస్కర్, మృతదేహాన్ని తన తండ్రి దుబ్బ పెంటయ్య గా గుర్తించాడు. ఈ ఘటనపై కేసును సెక్షన్ 194 దీఎంూా కింద మార్చి, పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహానికి స్పాట్ పోస్టుమార్టం నిర్వహించి, మరణానికి గల కారణాలను నిర్ధారించేందుకు అవసరమైన చర్యలు చేపట్టామని స్థానిక ఎస్సై ఏ. శ్రీ కాంత్ రెడ్డి తెలిపారు.

కలెక్టరేట్‌లో ఫైళ్ల పెండింగ్ లేకుండా సత్వర పరిష్కారం చూపాలి



నిర్మల్ కలెక్టరేట్:(మీడియా టుడే సబ్ ఎడిటర్) అక్టోబర్ 14, 2026

ప్రజా వినతులను నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలో పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాకలెక్టరేట్‌లోని అన్ని విభాగాల్లో ఫైళ్లను పెండింగ్‌లో ఉంచకుండా, సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పెండింగ్ ఫైళ్లు, ప్రజల నుంచి అందిన వినతుల పరిష్కారంపై ఆయన సమీక్షించారు. సెక్షన్ల వారీగా పెండింగ్‌లో ఉన్న ఫైళ్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ప్రజల నుంచి అందిన అర్జీలను నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనవసర జాప్యం చేయకూడదని స్పష్టం చేశారు. ప్రతి సెక్షన్‌లో ఫైళ్ల పురోగతిని సూపరింటెండెంట్లు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. కార్యాలయ పరిపాలనలో పారదర్శకతను పెంపొందిస్తూ, ఫైళ్ల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సులభంగా, సకాలంలో అందించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్, ఏ ఓ ప్రవీణ్, సెక్షన్ సూపరింటెండెంట్లు స్వాతి, సంధ్య, మల్లేష్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాయపురం దళిత రైతుల భూములను లాక్కుంటే సహించేది లేదు!

- నాలుగు తరాలుగా సాగు చేసుకుంటున్న రైతుల భూములపై కన్నా?
- అభివృద్ధి పేరుతో పేదల పొట్ట కొట్టొద్దు.. అగ్రికల్చర్ రీసెర్చ్ సెంటర్‌కు ప్రత్యామ్నాయ స్థలం కేటాయించాలి
- రైతుల భూములు లాక్కోవాలని చూస్తే ఊరుకునేది లేదు.. దళితుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం!
- ... పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి గొంగళ్ళ రంజిత్ కుమార్



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (అక్టోబర్ 14)

గద్వాల జిల్లా, గట్టు మండలం, రాయపురం గ్రామంలో అగ్రికల్చర్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు పేరుతో దళిత రైతుల భూములను స్వాధీనం చేసుకోవాలనే ప్రయత్నాలను తెలంగాణ రక్షణ సేన తీవ్రంగా ఖండిస్తోందని ఽఽా పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి గొంగళ్ళ రంజిత్ కుమార్ తెలిపారు. రాయపురం గ్రామంలోని సర్వే నంబర్ 83లో ఉన్న సుమారు 50 ఎకరాల భూమిపై దశాబ్దాలుగా ఆధారపడి జీవిస్తున్న రైతు కుటుంబాలకు అన్యాయం చేయడం సరికాదన్నారు. రైతులు సమర్పించిన వినతిపత్రం ప్రకారం, ఈ భూములను నాలుగు తరాలుగా సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారని, దాదాపు 80 కుటుంబాల జీవనం ఈ భూములపైనే ఆధారపడి ఉందని పేర్కొన్నారు తరతరాలుగా భూములను నమ్ముకుని బతుకుతున్న దళిత రైతుల జీవనాధారాన్ని దెబ్బతీయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.అగ్రికల్చర్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయడం ప్రభుత్వ ఉద్దేశమైతే, దళిత రైతులకు నష్టం కలగకుండా ప్రత్యామ్నాయ స్థలాన్ని ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయమైన పరిహారం, పునరావాసం వంటి అంశాలపై స్పష్టత ఇవ్వకుండా కేవలం సర్వే చేసి భూములు స్వాధీనం చేసుకుంటామని చెప్పడం సరైన విధానం కాదన్నారు.గట్టు మండలం ఇప్పటికే సాగునీటి కొరత, ఉపాధి అవకాశాల లేమి, వలసల సమస్యలతో వెనుకబడిన ప్రాంతంగా ఉందని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు ఉన్న కొద్దిపాటి భూములను కూడా తీసుకుంటే వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచాల్సిన ప్రభుత్వం, వారి జీవనాధారాన్ని దెబ్బతీసే నిర్ణయాలు తీసుకోకూడదని స్పష్టం చేశారు.ప్రజలు నమ్మి ఓట్లు వేసి గెలిపించిన ప్రజా ప్రతినిధిగా రాయపురం గ్రామానికి వచ్చి, అక్కడి దళిత రైతుల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించాలని ఎమ్మెల్యేను కోరారు. ప్రజల హక్కులను కాపాడటం, పేదలకు అండగా నిలవడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని గుర్తుచేశారు. రైతుల ఆవేదనను అర్థం చేసుకుని, వారి భూములకు ఎలాంటి నష్టం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారుజిల్లా కలెక్టర్ గారు రాయపురం గ్రామాన్ని సందర్శించి ప్రభుత్వానికి రైతుల గోడుని వినిపించాలని విజ్ఞప్తి చేసారు త్వరలో తెలంగాణ రక్షణ సేన ప్రతినిధులు రాయపురం గ్రామంలోని భూములను పరిశీలించి, బాధిత రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుంటారని తెలిపారు. రైతులకు అన్యాయం జరిగితే తెలంగాణ రక్షణ సేన, ఽఽా పార్టీ వారి పక్షాన నిలబడి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాయని స్పష్టం చేశారు.రైతుల భూములను స్వాధీనం చేసుకునే ప్రయత్నాలను ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దళిత రైతుల హక్కుల పరిరక్షణ కోసం పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టాల్సి వస్తుందని గొంగళ్ళ రంజిత్ కుమార్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఽఽా పార్టీ బాధిత రైతులు కరెప్ప, మారెమ్మ, నర్సప్ప,వీరేష్ మారెప్ప,రాజు,తిప్పయ్య,ఈరన్న నర్సిములు, అంపన్న ,జంబయ్య, పాగుంట తదితరులతో పాటు తెలంగాణ రక్షణ సేన నాయకులు విష్ణు, ప్రేమ్ రాజ్, రంగస్వామి, గోపాల్, మీసాల కిష్టన్న,గట్టు మండల నాయకులు దయాకర్, వాసు హనుమంతు, ఉలిగప్ప, మల్లయ్య, అమరేష్ తదితరులు పాల్గొన్నారు

అక్టోబర్ మూడో వారంలో పత్తి కొనుగోలుప్రారంభంకానున్ననేపథ్యంలో

రైతులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి

అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి
మీడియా టుడే అక్టోబర్ 14:

జిల్లాలో 2026-27 పత్తి మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి అక్టోబర్ మూడో వారం నుంచి పత్తి కొనుగోళ్లు ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సుని ఏర్పాట్లు చేయాలని అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్ ఆదేశించారు.బుధవారం ఐడిఓసిలోని అదనపు కలెక్టర్ చాంబర్ లో పత్తి కొనుగోళ్ళపై జిల్లా స్థాయి సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పత్తి కొనుగోలు ప్రక్రియ సజావుగా, పారదర్శకంగానిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేయడంతో పాటు రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు.ఈ సందర్భంగా పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, రైతులకు రవాణా సౌకర్యాలు, పత్తి నాణ్యత పరీక్షలు, తూకాల్లో పారదర్శకత, అగ్నిమాపక భద్రత, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన సదుపాయాల కల్పన తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలోకాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులు, వ్యవసాయ, మార్కెటింగ్, పోలీస్, రవాణా, అగ్నిమాపక, లీగల్ మెట్రాలజీ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పత్తి మిల్లర్లు, వ్యాపారులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శులు కొనుగోలు ప్రక్రియకు అవసరమైన సమాచారాన్ని అందుబాటులోఉంచుకోవాలని తెలిపారు.రైతులు పత్తి విక్రయించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు పూర్తి చేసి నిర్దేశిత నిబంధనల ప్రకారం కొనుగోళ్లు నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఎఎస్పీ నరేష్ కుమార్, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వరంగల్ జనరల్ మేనేజర్, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా ఫైర్ ఆఫీసర్, జిల్లా రవాణా అధికారి, లీగల్ మెట్రాలజీ అధికారులు, పత్తి మిల్లర్లు, వ్యాపారులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ భవన్‌లో బతుకమ్మ సంబరాలు

సతీమణితో కలిసి పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రజాపాలన సాగుతోంది మహేష్ కుమార్ గౌడ్



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 14 తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలు గాంధీ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తన సతీమణితో కలిసి పాల్గొన్నారు. బతుకమ్మ పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మహేష్ కుమార్,గౌడ్,మాట్లాడుతూబతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, మన రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. పెద్దలు ఆశీర్వదిస్తూ అందించే 'బతుకు అమ్మా' అనే దీవెనలోనే బతుకమ్మ పండుగ గొప్పతనం ఇమిడి ఉందని అన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ పండుగ తెలంగాణ ప్రత్యేకతను చాటిచెబుతుందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ ప్రజాపాలన సాగిస్తోందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. మహిళల అభ్యున్నతి, ఆర్థిక స్వావలంబన, సామాజిక సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి కేంద్రంగా ప్రభుత్వ విధానాలుకొనసాగుతున్నాయని అన్నారు.తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని, ప్రజలందరూసుఖసంతోషాలతో జీవించాలని, మహిళలు అన్ని రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆయనతెలిపారు.బతుకమ్మ పండుగ ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలని, తెలంగాణ ప్రజలందరికీ సుఖశాంతులు, సౌభాగ్యం కలగాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇటువంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయనిపేర్కొన్నారు.గాంధీ భవన్‌లో నిర్వహించిన బతుకమ్మ వేడుకలు పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. మహిళలు బతుకమ్మలను పేర్చి, సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహిస్తూ సంబరాల్లో పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌లో మానవ హక్కుల సమర శంఖారావం

డిసెంబర్ 8న భారీ అవగాహన సదస్సు - సమాజ సేవకులకు ప్రతిష్టాత్మక పురస్కారాల ప్రదానం



నారాయణఖేడ్: నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ డివిజన్ అధ్యక్షులు ఎస్. నర్సింలు గారి ఆధ్వర్యంలో నారాయణఖేడ్ లోని అంబేద్కర్ భవన్‌లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కమిషన్ రాష్ట్ర చైర్మన్ రహీం గారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని, వచ్చే తేదీ 08-12-2026 నాడు నారాయణఖేడ్‌లో "మానవ హక్కుల పరిరక్షణ పై అవగాహన సదస్సు మరియు అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం" భారీ ఎత్తున నిర్వహిస్తున్నట్లు వారు ప్రకటించారు. సమాజంలో మానవ హక్కుల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, హక్కుల పరిరక్షణలో అందరి భాగస్వామ్యం అవసరమని చైర్మన్ రహీం ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.రాష్ట్ర స్థాయి వక్తలచే అవగాహన:ఈ సదస్సుకు రాష్ట్ర స్థాయి నుండి ప్రముఖ వక్తలు హాజరవుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వారు ముఖ్యంగా క్రింది అంశాలపై విస్తృత అవగాహన కల్పించనున్నారు: మానవ హక్కుల పరిరక్షణలి రాజ్యాంగ రక్షణలి పిల్లల హక్కుల పరిరక్షణ మహిళా హక్కులు మరియు భద్రతలి ఓట్ల పరిరక్షణ అంటే ఓటు హక్కు ప్రాధాన్యతులమతాలకు అతీతంగా సేవ చేసిన వారికి అవార్డుల సన్మానం:సమాజంలో కులమత భేదాలు లేకుండా నిరంతరం ప్రజా సేవ కోసం కృషి చేస్తున్న వారిని గుర్తించి ఈ సదస్సులో ఘనంగా అవార్డులతో సత్కరించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ముఖ్యంగా ఈ క్రింది రంగాలలో విశేష సేవలందించిన వారు ఈ పురస్కారాలకు అర్హులు: మహిళా సాధికారత కోసం పాటుపడిన వారు అంబేద్కర్ వాదులకు రాజ్యాంగ రక్షణ కోసం కృషి చేసిన వారు రైతు హక్కుల కోసం నిరంతరం పోరాడే నాయకులు కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి సేవాలందించిన విపత్తు కాలపు సేవకులు మానవ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేసిన వారు ఉత్తమ న్యాయవాదులు ఉత్తమ ఉపాధ్యాయులు, ఉత్తమ వైద్యులు, ఉత్తమ సామాజిక కార్యకర్తలు, మరియు ఉత్తమ ప్రభుత్వ ఉద్యోగులుఈ ప్రెస్ మీట్‌లో కమిషన్ రాష్ట్ర ప్రతినిధులు గైని సాయిలు, చిరంజీవి, గౌస్ చిస్తి, రాజు, నర్సింలు, శివానంద, న్యాయవాది ప్రదీప్ కుమార్, విఠల్ రెడ్డి, మరియు యేసప్ప తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు:నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలోని అంగన్వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు, ఐకేపీ వీఓఏలు, కార్మిక సంఘాల నాయకులు, ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, వైద్యులు, న్యాయవాదులు, సోషల్ వర్కర్లు, అంబేద్కర్ సంఘం నాయకులు, ప్రజా, యువజన, మహిళా సంఘాల నేతలు, రైతు సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, మహిళలు మరియు సామాన్య ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ సదస్సును విజయవంతం చేయాలని కమిషన్ ప్రతినిధులు కోరారు.

ఎల్‌నినో ప్రభావంతో తాగునీటి కొరత రాకుండా ముందస్తు చర్యలు

ప్రతి నీటి చుక్కను పొదుపుగా వినియోగించుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలి.

ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు ఉన్న గిరిజన రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు. అభివృద్ధి పనులను నిర్ణిత గడువులోగా పూర్తి చేయాలి.

లాభదాయకమైన పంటల సాగుపై గిరిజన రైతులకు అవగాహన కల్పించాలి. -జిల్లా ఉన్నతాధికారుల సమీక్షలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలు.

మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 14):

?ఎల్‌నినో ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా వాతావరణ పరిస్థితుల్లో మార్పులు, వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాల నేపథ్యంలో ప్రజలకు తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. జిల్లాలోని రిజర్వాయర్లలో అందుబాటులో ఉన్న నీటిని సమర్థంగావినియోగించుకోవాలని, అవసరమైన చోట్ల చెరువులు, కుంటలను నింపే చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి నీటి చుక్కను పొదుపుగా వినియోగించుకోవాల్సిన అవసరంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు.?జిల్లాలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై జిల్లా ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పలు కీలక సూచనలు చేశారు. ఎల్‌నినో ప్రభావంతో ఉష్ణోగ్రతలు పెరగడం, వర్షాభావ పరిస్థితులు ఏర్పడటం వంటి పరిణామాలను దృష్టిలో ఉంచుకుని తాగునీటి నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు తెలిపారు. ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటి నుంచే సమగ్ర కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు.?రిజర్వాయర్లలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలను అవసరాలకు అనుగుణంగా వినియోగించుకోవాలని, నీటి వృథాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని భట్టి విక్రమార్క సూచించారు. చెరువులు, కుంటల్లో నీటి నిల్వలను పెంచుకునే అవకాశాలను పరిశీలించాలని, భవిష్యత్తులో తాగునీటి అవసరాలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతోవ్యవహరించాలని పేర్కొన్నారు. వాతావరణ పరిస్థితులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, నీటిని బాధ్యతాయుతంగా వినియోగించుకునేలా చైతన్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రాబోయే రెండేళ్లకు అవసరమైన ఆహార ధాన్యాలు అందుబాటులో ఉన్నాయని, ఆహార కొరత ఏర్పడుతుందనే ఆందోళన ప్రజలు చెందాల్సిన అవసరం లేదని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ప్రజలకు సరైన సమాచారం అందిస్తూ, తాగునీటి సంరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.



?పోడు రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు.

?కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో అటవీ హక్కుల గుర్తింపు చట్టం (ఆర్ఓఎఫ్ఆర్) కింద పట్టాలు పొందిన గిరిజన రైతులు తమ భూముల్లో సాగు చేసుకునేందుకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గిరిజన రైతుల హక్కులను పరిరక్షిస్తూ, వారికి వ్యవసాయంలో మరింత ప్రోత్సాహం అందించాలని అధికారులను ఆదేశించారు. ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పొందిన గిరిజన రైతుల భూముల్లో సౌర విద్యుత్ ఆధారిత సాగు సదుపాయాలను కల్పించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. ఇందిరా సౌర జల వికాసం పథకం ద్వారా రైతులు ఉద్యాన పంటలు సాగు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. అవకాడో, ఆయిల్‌పామ్, వెదురు వంటి లాభదాయకమైన పంటల సాగుపై ఉద్యానవన శాఖ అధికారులు రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు.?జిల్లాలోని భూములు దానిమ్మ, ద్రాక్ష వంటి పండ్ల తోటల సాగుకు అనుకూలంగా ఉన్నాయా లేదా అనే అంశంపై అధ్యయనం చేసి సమగ్ర నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. నేల స్వభావం, నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులు, మార్కెట్ అవకాశాలను పరిగణనలోకి తీసుకుని రైతులకు ప్రయోజనం చేకూర్చే పంటల సాగును ప్రోత్సహించాలని సూచించారు.?ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, భూసేకరణకు సంబంధించిన పరిహారం చెల్లింపుల్లో జాప్యం జరగకుండా చూడాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రభుత్వం నిధులు విడుదల చేసిన తర్వాత వాటిని లబ్ధిదారులకు సకాలంలో అందించాలని, కలెక్టర్ ఖాతాల్లో నిధులను నిల్వ ఉంచడం తగదని స్పష్టం చేశారు. పరిహారం కోసం ఎదురుచూస్తున్న బాధితులకు నిబంధనల ప్రకారం త్వరితగతిన చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

పాఠశాలల నిర్మాణాలు గడువులోగా పూర్తి చేయాలి.

?యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణ పనుల పురోగతిని భట్టి విక్రమార్క సమీక్షించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా సదుపాయాలు కల్పించేందుకు చేపడుతున్న నిర్మాణాలను నిర్ణిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల నాణ్యతలో రాజీ పడకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్మాణాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడటంతోపాటు అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులకు సూచించారు. ప్రజల అవసరాలకు ప్రాధాన్యమిస్తూ, తాగునీటి సంరక్షణతోపాటు అన్ని రంగాల్లో సమర్థవంతమైన సేవలు అందించేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, ఎస్పీడీసీఎల్ సిఎండి జితేష్ వి పాటిల్, నాగర్‌కర్నూల్ జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రా, అదనపు కలెక్టర్లు బి చెన్నయ్య, దేవ సహాయం, జిల్లా ఫారెస్ట్ అధికారి రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎండోమెంట్ మండల కో కన్వీనర్ గా నియామక పత్రం అందుకున్న గజ్జెల్లి మధు

ఆలేరు ఆర్సీ, అక్టోబరు14/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెపహాడు గ్రామానికి చెందిన గజ్జెల్లి మధు బుధవారం రోజు ఉమ్మడి కరీంనగర్ – అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ ఎమ్మెల్సీ చిన్నమలై అంజిరెడ్డి చేతుల మీదుగా ఎండోమెంట్ సెల్ మండల కో కన్వీనర్ గా నియామిక పత్రం అందుకోవడం



జరిగింది. అనంతరం మధు మాట్లాడుతూ ఈ బాధ్యతను విశ్వాసంతో నిబద్ధతతో నిర్వహించి పార్టీ కోసం కృషిచేస్తూ ఉంటానని అన్నారు.

తెలంగాణలో పుట్టడమే అదృష్టంగా భావించేలా సంక్షేమ పథకాలు

పుట్టినప్పటి నుంచి వృద్ధాప్యం వరకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుంది. - అచ్చంపేట ప్రాంతానికి నాకు 46 ఏండ్ల అనుబంధం ఉంది.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క. -మన్ననూర్‌లో రూ.53.78 కోట్లతో 220/30 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన.

పేదలు, రైతులు, మహిళలు, యువత సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట. -రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క.








మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 14):
తెలంగాణ రాష్ట్రంలో పుట్టడమే అదృష్టంగా భావించేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డినాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. పుట్టినప్పటి నుంచి వృద్ధాప్యం వరకు ప్రజలకు అండగా నిలుస్తూ, ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగ యువత, వృద్ధులు సహా సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామంలో రూ.53.78 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న 220/30 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అక్కడే ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, ప్రజలకు అందిస్తున్న ఆర్థిక సహాయం, రైతుల సంక్షేమం, మహిళలకు కల్పిస్తున్న సౌకర్యాలు, యువతకు ఉద్యోగ అవకాశాలు, గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధి తదితర అంశాలను వివరించారు.ప్రజల అవసరాలను గుర్తించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సంక్షేమం అనేది కేవలం కొన్ని వర్గాలకే పరిమితం కాకుండా సమాజంలోని అన్ని వర్గాలకు చేరాలని ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం, రైతులకు అండగా నిలవడం, మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడం, విద్యార్థులకు మెరుగైన అవకాశాలు అందించడం, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం వంటి అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు వారి జీవనానికి అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం కూడా ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు ఆర్థిక ప్రయోజనాలు అందించడంతో పాటు విద్యుత్, వైద్యం, ఆహార భద్రత వంటి కీలక రంగాల్లో ప్రజలకు అవసరమైన సేవలు అందించేందుకు చర్యలుతీసుకుంటున్నామని వివరించారు.ప్రజల జీవన ప్రయాణంలోని వివిధ దశల్లో ప్రభుత్వ సహకారం అందేలా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.రాష్ట్ర ప్రజలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా పెద్ద మొత్తంలో ఆర్థిక ప్రయోజనాలు అందిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పథకాలను అమలు చేస్తూ, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయం చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రజల కొనుగోలు శక్తి పెరగడం, కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గడం, ప్రాథమిక అవసరాలను తీర్చుకోవడంలో పేదలకు వెసులుబాటు కలగడం వంటి అంశాలకు సంక్షేమ కార్యక్రమాలు దోహదపడతాయని ఆయన వివరించారు. ఆహార భద్రత నుంచి ఆరోగ్య సంరక్షణ వరకు, రైతుల సంక్షేమం నుంచి మహిళల ప్రయాణ సౌకర్యాల వరకు పలు రంగాల్లో ప్రభుత్వం కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు.ప్రజలకు అందించే సంక్షేమ ప్రయోజనాలు కుటుంబాల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడంతో పాటు సామాజిక భద్రతను బలోపేతం చేయడానికి ఉపయోగపడతాయని తెలిపారు.రాష్ట్రంలో ఆహార భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణలో సుమారు 1.10 కోట్ల కుటుంబాలు ఉండగా, వాటిలో 1.06 కోట్ల కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. ప్రతి కుటుంబంలోని ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తున్నామని చెప్పారు.పేద కుటుంబాలకు నాణ్యమైన ఆహారం అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని వివరించారు. కుటుంబాలపై నిత్యావసరాల ఖర్చు భారం తగ్గించడంతో పాటు ఆహార భద్రత కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. సన్న బియ్యం పంపిణీ ద్వారా 1 కోటి ఆరు లక్షల కుటుంబాలకు ప్రయోజనం కలుగుతోందని తెలిపారు.ప్రజల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వంప్రాధాన్యతనిస్తోందని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అర్హులైన ఒక కోటి 15 లక్షల కుటుంబాలకు రూ.10 లక్షల వరకు వైద్యసేవలు అందిస్తున్నామని తెలిపారు.ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేకపోవడం వల్ల పేద కుటుంబాలు నాణ్యమైన వైద్యసేవలకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్య సహాయం అందిస్తున్నామని చెప్పారు. తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఎదురైనప్పుడు కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో పడకుండా వైద్య ఖర్చుల విషయంలో భరోసా కల్పించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమని వివరించారు.ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుబాటులో ఉండటం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని ఆయన అన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి వైద్యరంగంలో ప్రజలకు అవసరమైన సేవలు అందించడం ముఖ్యమని పేర్కొన్నారు.సమాజంలోని ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో 43 లక్షల మందికి చేయూత పింఛన్లు అందిస్తున్నామని వెల్లడించారు.వృద్ధాప్యం, దివ్యాంగత్వం, ఇతర అర్హతలకు సంబంధించిన పరిస్థితుల్లో ఉన్నవారికి ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి జీవనానికి భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులపై పూర్తిగా ఆధారపడకుండా లబ్ధిదారులు తమకు అవసరమైన కొన్ని ఖర్చులను నిర్వహించుకునేందుకు పింఛన్లు తోడ్పడతాయని తెలిపారు.సమాజంలోని బలహీన వర్గాలకు గౌరవప్రదమైన జీవనం అందేలా చర్యలు తీసుకోవడం ప్రభుత్వ బాధ్యతని ఆయన అన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని వివరించారు.రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో 72 లక్షల మంది రైతులకు రైతు బీమా పథకానికి సంబంధించిన నిధులు జమ చేస్తున్నామని తెలిపారు.వ్యవసాయం అనేక కుటుంబాలకు ప్రధాన జీవనాధారమని, రైతు కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడం అవసరమని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంపై ఆధారపడిన కుటుంబాలకు భరోసా కల్పించేందుకు ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను అమలు చేస్తోందని వివరించారు.రైతులు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించడంతో పాటు వారి కుటుంబాలకు సామాజిక, ఆర్థిక భద్రత కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతుల సంక్షేమం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కీలకమని తెలిపారు.రాష్ట్రంలో 53 లక్షల మందికి ఉచిత విద్యుత్ అందిస్తున్నామని భట్టి విక్రమార్క వెల్లడించారు. ప్రజలకు విద్యుత్ సదుపాయం అందుబాటులో ఉండటం కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలకమని తెలిపారు.విద్యుత్ అనేది గృహావసరాలతో పాటు విద్య, ఉపాధి, చిన్న వ్యాపారాలు, వ్యవసాయం తదితర రంగాలకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడంతో పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు.విద్యుత్ రంగంలో మౌలిక సదుపాయాలు బలోపేతం కావడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందని వివరించారు.మహిళల సంక్షేమం, ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని పేర్కొన్నారు.మహిళలు విద్య, ఉద్యోగం, వైద్య అవసరాలు, వ్యాపార కార్యకలాపాలు, ఇతర వ్యక్తిగత అవసరాల కోసం ప్రయాణాలు సాగించాల్సి ఉంటుందని ఆయన వివరించారు. ఇటువంటి సందర్భాల్లో ప్రయాణ ఖర్చుల భారం తగ్గించడం ద్వారా మహిళలకు కొంత ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని తెలిపారు.మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు అవసరమైన అవకాశాలు కల్పించడం సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. మహిళల సంక్షేమం, వారి ఆర్థిక స్వావలంబన, సామాజిక పురోగతికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు.నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ ప్రాధాన్య అంశాల్లో ఒకటని భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 76 వేల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించినట్లు వెల్లడించారు.యువతకు ఉపాధి లభించడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కలగడంతో పాటు సమాజంలో ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయని పేర్కొన్నారు. చదువుకున్న యువత తమ నైపుణ్యాలను ఉపయోగించుకునేందుకు తగిన అవకాశాలు లభించడం అవసరమని అన్నారు.యువత ఆకాంక్షలకు అనుగుణంగా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఉద్యోగాల ద్వారా యువత స్వయం సమృద్ధి సాధించడంతో పాటు రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావచ్చని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో విద్యుత్ రంగం కీలక పాత్ర పోషిస్తుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. వ్యవసాయం, గృహావసరాలు, విద్య, వైద్యం, చిన్న పరిశ్రమలు, వ్యాపార కార్యకలాపాలు సజావుగా సాగేందుకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అవసరమని తెలిపారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు భవిష్యత్తులో పెరిగే విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసి విద్యుత్ సరఫరాలో అంతరాయాలను తగ్గించడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని వివరించారు. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామంలో రూ.53.78 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న 220/30 కేవీ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేయడం తనకు ప్రాధాన్యత సంతరించుకుందని తెలిపారు.ఈ సబ్‌స్టేషన్ నిర్మాణం ద్వారా స్థానిక విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి తోడ్పాటు లభించనుంది. ప్రాంతీయ విద్యుత్ అవసరాలను తీర్చేందుకు అవసరమైన వ్యవస్థలను అభివృద్ధి చేయడం గ్రామీణ ప్రాంతాల పురోగతికి కీలకమని ఆయన పేర్కొన్నారు.రాష్ట్ర అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమానికి సమాన ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడం, పేద కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందించడం, రైతులకు భరోసా కల్పించడం, మహిళలకు సౌకర్యాలు కల్పించడం, యువతకు ఉపాధి అవకాశాలు అందించడం వంటి అంశాలు రాష్ట్ర అభివృద్ధిలో కీలకమని తెలిపారు.ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు ప్రయోజనం కలగడంతో పాటు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తూ, అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు.తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి కుటుంబం అభివృద్ధి ఫలాలనుఅందుకోవాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచే కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు.సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు ఆర్థిక భరోసా, రైతుల అభ్యున్నతి, మహిళల సాధికారత, యువతకు ఉపాధి, గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మల్లు భట్టి విక్రమార్క వివరించారు.అచ్చంపేట నియోజకవర్గం ఒకప్పుడు మారుమూల ప్రాంతంగా ఉండేదని రానున్న రోజుల్లో అచ్చంపేట నియోజకవర్గంలో ఒక మంచి జంక్షన్ గా మారబోతున్నట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు.?రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందని కుటుంబం లేదని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గత మూడేళ్లలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.1,64,431 కోట్లను నేరుగా ప్రజల ఖాతాల్లోకి జమ చేశామని వెల్లడించారు. ఈ లెక్కలపై ఎవరితోనైనా చర్చించేందుకు, ఎలాంటి సవాల్‌నైనా స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రతి రూపాయిని వారి అభివృద్ధి, సంక్షేమం కోసమే ప్రణాళికాబద్ధంగా ఖర్చు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రహదారుల నిర్మాణానికి రూ.90 వేల కోట్లు కేటాయించామని, జిల్లాల్లో అందుబాటులో ఉన్న సహజ వనరులు, నదులు, ఖనిజ సంపద, మానవ వనరుల ఆధారంగా ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికలు రూపొందించి ముందుకు సాగుతామని చెప్పారు. అచ్చంపేట ప్రాంతాన్ని ప్రధాన రవాణా కూడలిగా అభివృద్ధి చేయడంతోపాటు, పర్యాటక రంగం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడించారు. ?ప్రతి కుటుంబానికీ సంక్షేమ ఫలాలు.?రాష్ట్రంలో కోటి 15 లక్షల కుటుంబాలు ఉండగా, కోటి ఆరు లక్షల కుటుంబాలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనాలు అందుతున్నాయని భట్టి విక్రమార్క వివరించారు. పేదల ఆహార భద్రతకు ప్రాధాన్యమిస్తూ ప్రతి వ్యక్తికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. బహిరంగ మార్కెట్‌లో కిలో సన్నబియ్యం ధర రూ.60 నుంచి రూ.70 వరకు ఉన్నప్పటికీ, పేదలకు ఉచితంగాఅం దిస్తున్నామని పేర్కొన్నారు. దాదాపు కోటి ఆరు లక్షల కుటుంబాలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం కల్పిస్తున్నామని చెప్పారు. 43 లక్షల కుటుంబాలకు చేయూత పింఛన్లు అందిస్తున్నామని, 71.40 లక్షల మంది రైతులకు రైతు భరోసా కింద ఎకరానికి ప్రతి సీజన్‌లో రూ.6 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామని వివరించారు. ?రాష్ట్రంలోని 53 లక్షల కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని తెలిపారు. రైతు భరోసా, పంట రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాల ద్వారా అర్హులైన ప్రజలకు ప్రయోజనాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు సుమారు 76 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కల్పించామని చెప్పారు. ఏడు లక్షల మంది పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామని వివరించారు. కేవలం అచ్చంపేట నియోజకవర్గంలోనే 7,300 ఇళ్లను మంజూరు చేశామని తెలిపారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తూ పేదలకు సొంతింటి కలను నిజం చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నామని, వారంలో మూడు రోజులు పాలు, మరో మూడు రోజులు రాగిజావ ఇస్తున్నామని చెప్పారు. కళాశాలల్లో చదువుతున్న సుమారు 12 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందించే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా రోడ్డున పడకూడదనే ఉద్దేశంతో, నవంబర్ 19న ఇందిరమ్మ జయంతి సందర్భంగా కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా ప్రతి కుటుంబానికీ వర్తించేలా ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని వెల్లడించారు. ?రహదారులకు రూ.90 వేల కోట్లు.?తెలంగాణను సమగ్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో భారీగా మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రహదారుల నిర్మాణానికి రూ.90 వేల కోట్లు కేటాయించామని చెప్పారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో రీజినల్ రింగ్ రోడ్డు, మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధి, క్లస్టర్ డెవలప్‌మెంట్ వంటి ప్రాజెక్టులపై దృష్టి సారించామని వివరించారు. రాష్ట్ర అభివృద్ధిని హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా ప్రతి జిల్లాలో అందుబాటులో ఉన్న వనరులను గుర్తించి, వాటికి అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తామని చెప్పారు. నదులు, ఖనిజ సంపద, వ్యవసాయం, పర్యాటకం, మానవ వనరులను సమర్థంగా వినియోగించుకొని జిల్లాలవారీగా ఆర్థిక ప్రగతిని సాధిస్తామని స్పష్టం చేశారు.??అచ్చంపేట అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం.?అచ్చంపేట నియోజకవర్గంతో తనకు 1980 నుంచి విడదీయలేని అనుబంధం ఉందని భట్టి విక్రమార్క గుర్తు చేసుకున్నారు. తన సోదరుడు స్వర్గీయ మల్లు అనంతరాములు ఈ ప్రాంతం నుంచి పార్లమెంటుకు పోటీ చేసిన రోజుల నుంచి ఇక్కడి గ్రామాలతో తనకు పరిచయం ఉందని చెప్పారు. విద్యార్థిగా ఉన్నప్పటి నుంచి ఈ ప్రాంతంలోని అనేక గ్రామాల్లో పర్యటించానని, ప్రజల సమస్యలను దగ్గరగా చూశానని తెలిపారు.?గతంలో ఈ ప్రాంత ప్రజలు ప్రధానంగా విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడేవారని, ప్రస్తుతం విద్యుత్ శాఖ తన వద్ద ఉండటంతో సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అచ్చంపేట నియోజకవర్గంలో ఇప్పటికే 1,219 కొత్త డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశామని, 403 కిలోమీటర్ల మేర కొత్త విద్యుత్ పంపిణీ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేశామని, 5 వేల కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామని వివరించారు. ఈ పనుల కోసం ఇప్పటికే సుమారు రూ.75 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. భవిష్యత్తులో ప్రజలకు, రైతులకు విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా మరిన్ని మౌలిక వసతులు కల్పిస్తామని చెప్పారు. రాబోయే 50 సంవత్సరాల భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేశామని వెల్లడించారు.?ఏకో టూరిజంతో స్థానికులకు ఉపాధి?అచ్చంపేట ప్రాంతంలో రహదారులు, ఎలివేటెడ్ కారిడార్లు, కృష్ణానదిపై వంతెనలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందుతున్నాయని తెలిపారు. వీటి ద్వారా అచ్చంపేటను ప్రధాన రవాణా కూడలిగా తీర్చిదిద్దే అవకాశం ఉందన్నారు.?మన్ననూరు, నల్లమల అటవీ ప్రాంతాలకు ఉన్న సహజ సౌందర్యం, వన్యప్రాణుల సంపదను పర్యాటక అభివృద్ధికి అనుకూలంగా వినియోగించుకోవాలని ప్రభుత్వం భావిస్తోందని చెప్పారు. ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేయడం ద్వారా స్థానిక గిరిజన కుటుంబాలు, రైతులు, నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వివరించారు. పర్యాటకులు ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు స్థానికంగా వసతి, ఆతిథ్యం, రవాణా, ఇతర సేవల ద్వారా కుటుంబాలకు ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రాంతానికి ఉన్న ప్రత్యేకతలను గుర్తించి పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన సహాయ సహకారాలు, నిధులు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని భరోసా ఇచ్చారు.??ప్రజల సమస్యలే ప్రభుత్వ ప్రాధాన్యాలు.?గతంలో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సందర్భంగా అచ్చంపేట నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో పర్యటించిన రోజులను భట్టి విక్రమార్క గుర్తు చేసుకున్నారు. 2023 మే 31న లింగాల మండలం అంబటపల్లి నుంచి ప్రారంభమైన పాదయాత్రలో భాగంగానియోజకవర్గంలోని సుమారు 42 గ్రామాల్లో 130 కిలోమీటర్ల మేర నడిచామని తెలిపారు.?ఆ సమయంలో ప్రజలు పెన్షన్లు, గ్యాస్, పోడు భూములు, విద్యుత్ బిల్లులు, సాగునీరు వంటి సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును సందర్శించినప్పుడు పనులు పూర్తి చేసి నీటిని అందిస్తామని హామీ ఇచ్చామని గుర్తు చేశారు. నక్కలగండి ప్రాజెక్టు నిర్వాసితులకు న్యాయం చేయాలనే అంశాన్ని కూడా ప్రభుత్వం ప్రాధాన్యంగా తీసుకుంటుందని తెలిపారు. ప్రజల నుంచి తెలుసుకున్న సమస్యలను మరిచిపోకుండా, రాష్ట్ర ఆదాయానికి అనుగుణంగా ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, సంక్షేమం, అభివృద్ధిని సమాంతరంగా ముందుకు తీసుకెళ్తామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 20 వేల మెగావాట్ల విద్యుత్ సరఫరా చేసినప్పటికీ, దేశవ్యాప్తంగా విద్యుత్ కొరత నెలకొన్న పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. సూపర్ ఎల్‌నినో ప్రభావం తెలంగాణ రాష్ట్రానికే పరిమితం కాదని, ప్రపంచవ్యాప్తంగా వాతావరణ పరిస్థితులపై ప్రభావం చూపుతోందని తెలిపారు. అనేక ప్రాంతాల్లో తాగునీరు, సాగునీరు, విద్యుత్ లభ్యతకు సంబం ధించిన సమస్యలు ఎదురయ్యే పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న వనరులను పొదుపుగా వినియోగించుకోవడం, ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవడం అత్యంత ముఖ్యమని తెలిపారు.రాబోయే రోజుల్లో విద్యుత్ సమస్య తీవ్రతరమయ్యే ప్రమాదం పొంచి ఉందని చెప్పారు. రాష్ట్రానికి అవసరమైన విద్యుత్‌ను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఎంత ఖర్చు చేసేందుకైనా సిద్ధంగా ఉందని తెలిపారు.?డిప్యూటీ సీఎం భట్టి సహకారంతో అచ్చంపేటలో విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం: ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ:-???ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహకారంతో అచ్చంపేట నియోజకవర్గంలో రైతులు ఎదుర్కొంటున్న లో-వోల్టేజీ, విద్యుత్ సరఫరా అంతరాయాల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. గతంలో అచ్చంపేట నియోజకవర్గంలో లో-వోల్టేజీ సమస్యతోపాటు వర్షాలు, ఈదురుగాలులు వీచినప్పుడు విద్యుత్ సరఫరాకు తరచూ అంతరాయం ఏర్పడేదని పేర్కొన్నారు. దీంతో వ్యవసాయ పనులు చేసుకునే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని వివరించారు. ఈ సమస్యలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లగా, విద్యుత్ వ్యవస్థను మెరుగుపరిచేందుకు అవసరమైన సబ్‌స్టేషన్ల మంజూరుకు సహకరించారని తెలిపారు.నియోజకవర్గంలో 14 కొత్త 33/11 కేవీ సబ్‌స్టేషన్లతోపాటు, 220/33 కేవీ, 132/33 కేవీ సామర్థ్యాలతో మరో రెండు సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు ప్రభుత్వం మంజూరు ఇచ్చిందని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ విద్యుత్ మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రావడంతో రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు వీలవుతుందని, లో-వోల్టేజీ సమస్యలు తగ్గడంతోపాటు విద్యుత్ అంతరాయాల నుంచి ఉపశమనం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఏర్పాట్లు రానున్న 5 దశాబ్దాల పాటు నియోజకవర్గ విద్యుత్ అవసరాలకు తోడ్పడతాయని పేర్కొన్నారు.?అచ్చంపేట ప్రాంతంలో పర్యాటక రంగ అభివృద్ధికి, సుమారు 500 ఎకరాల్లో పీపీపీ (ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం) విధానంలో ఎకో టూరిజం ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహకరిస్తున్నారని చెప్పారు. ఈ ప్రాజెక్టు ద్వారా పర్యాటక రంగం అభివృద్ధి చెందడంతోపాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరిగేందుకు వీలుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా అచ్చంపేటలో దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్) డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేయాలన్న తన విజ్ఞప్తికి స్పందించి, కార్యాలయ ఏర్పాటుకు ప్రభుత్వం జీఓ జారీ చేయడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. అచ్చంపేట నియోజకవర్గ అభివృద్ధికి, రైతుల విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కోత్వాల్, గ్రంథాలయ కమిటీ చైర్మన్ రాజేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి, ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్, టీజీ ఎస్పీడీసీఎల్ సిఎండి జితేష్ వి పాటిల్, నాగర్‌కర్నూల్ జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రా, అదనపు కలెక్టర్లు బి చెన్నయ్య, దేవ సహాయం, విద్యుత్ శాఖ డైరెక్టర్ ఆపరేషన్ నరసింహ, గ్రామ సర్పంచ్ మంజుల, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ నిరంతర సరఫరాకు కృషి చేయాలి

విద్యుత్ ఉద్యోగులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచన.

అచ్చంపేట నియోజకవర్గంలో రూ.150 కోట్లతో విద్యుత్ మౌలిక వసతుల కల్పన

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 14):
విద్యుత్ ప్రజలకు ప్రాణవాయువు లాంటిదని, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా విద్యుత్ శాఖ ఉద్యోగులు కృషి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచించారు. ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, వాటిని వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి,అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రాతో కలిసి ఉప ముఖ్యమంత్రి విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అచ్చంపేట డివిజన్ పరిధిలో విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, వినియోగం, మౌలిక వసతులు తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తోందని భట్టి విక్రమార్క తెలిపారు. విద్యుత్ సరఫరాకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచడంతోపాటు, విద్యుత్ శాఖ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, సుమారు రూ.150 కోట్లతో విద్యుత్ సరఫరా వ్యవస్థను బలోపేతం చేసేందుకు అవసరమైన సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.విద్యుత్ శాఖ ఉద్యోగులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడంతోపాటు, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.రానున్న రోజుల్లో వాతావరణ పరిస్థితుల ప్రభావంతో వ్యవసాయం, తాగునీటి అవసరాలు పెరిగే అవకాశం ఉందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. వీటికి అనుగుణంగా విద్యుత్ డిమాండ్ పెరిగినా సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు. విద్యుత్‌ను పొదుపుగా వినియోగించడంపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.విద్యుత్ శాఖలో లైన్‌మెన్ స్థాయి నుంచి సీఎండీ వరకు పనిచేస్తున్న ఉద్యోగుల భద్రతకు అవసరమైన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. విధి నిర్వహణలో ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రమాదవశాత్తు విధి నిర్వహణలో ఎవరైనా ఉద్యోగి మరణిస్తే వారి కుటుంబానికి అండగా నిలిచేందుకు రూ.కోటి ప్రమాద బీమా సదుపాయాన్ని ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా వెల్లడించారు. ఉద్యోగుల సంక్షేమం,



భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు.విద్యుత్ ఉద్యోగుల సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని, సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలకు తావు ఇవ్వకుండా ఎప్పటికప్పుడు ప్రజలకు మెరుగైన విద్యుత్ అందిస్తూ విద్యుత్ శాఖ నుండి ప్రజలకు అందించే ఉత్తమ సేవలను ప్రజల దృష్టికి తీసుకు వచ్చేలా కార్యక్రమాలను సైతం ప్రచారం చేయాలన్నారు.అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ....అచ్చంపేట నియోజకవర్గంలో అవసరమైన విద్యుత్ అవసరాల కల్పనకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ప్రాధాన్యతతో ఏర్పాటు కల్పిస్తున్నారని తెలిపారు.నియోజకవర్గ పరిధిలో విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తూనే ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. విద్యుత్ అంతరాయం ఏర్పడడం వెంటనే పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టడంలో విద్యుత్ శాఖ సిబ్బంది చర్యలపై ఆయన ప్రశంసించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి చెన్నయ్య, దేవ సహాయం,విద్యుత్ శాఖ అధికారులు అచ్చంపేట నియోజకవర్గ విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డల ఆత్మగౌరవం,సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

కలెక్టరేట్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్



జగిత్యాల మీడియా టుడే- అక్టోబర్ 14

బతుకమ్మ సంబరాల్లో భాగంగా బుధవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించగా ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు. తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవం సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ పేర్కొన్నారు.మహిళలు సమిష్టిగా బతుకమ్మ ఆడటం వల్ల సాంఘీక ఐక్యత బలపడుతుందని తెలిపారు.తొమ్మిది రోజుల పాటు ప్రతిరోజు ప్రత్యేకమైన పేర్లతో బతుకమ్మ పండగ మహిళలు నిర్వహిస్తారని,ఈరోజు ఐదవ రోజు అట్ల బతుకమ్మ - అట్లు (దోశెలు) బతుకమ్మ - కాగా ప్రకృతి ప్రసాదించిన తంగేడు, గునగ, బంతి మరియు రంగు రంగుల పూలతో బతుకమ్మను అలంకరించి మహిళలు ఆట,పాటలతో పండుగ చేసుకోవడం నిజంగా కన్నులపండుగలా ఉందని ఈ వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు.అందరికి బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళా అధికారులు,సిబ్బంది ఉత్సాహకంగా బతుకమ్మ పాటలు పడుతూ బతుకమ్మ ఆడారు.మహిళలు బతుకమ్మ నిమజ్జనం సమయంలో చెరువులు, కుంటలు, వాగుల వద్ద జాగ్రత్త వహించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ నిమజ్జనం ఏర్పాట్లు చేసినట్లు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్. ప్రసూనాంబ, డిడబ్ల్యూవో భాస్కర్,మహిళా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా నాగుల ఆనంద్ యాదవ్

ఆలేరు ఆర్సీ, అక్టోబరు14/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా నాగుల ఆనంద్ యాదవ్ నీ నియమించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మరియు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతుల మీదుగా నియమక పత్రాన్ని అందుకోవడం జరిగింది.నా నియామకానికి సహకరించిన బీర్ల ఐలయ్యకి మరియు రోడ్డు భవనాల శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి నా యొక్క హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను.నేను పార్టీ కోసం 30 సంవత్సరాలు కష్టపడినందుకు నాకు ఈ గుర్తింపు వచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది అని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కందటి అనంతరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి,పోతిరెడ్డిపల్లి సర్పంచ్ నాగుల సత్యనారాయణ యాదవ్, మాజీ జడ్పీటీసీ కోడిత్యాల నరేందర్ గుప్తా, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధయ్య గౌడ్,ఓబీసీ జిల్లా అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జన్నాయికోడే నగేష్, పద్మశాలి సంఘం చైర్మన్ భావన ఋషి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు నోముల వెంకటరెడ్డి, పోతిరెడ్డిపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మంచోజు అమరేంద్ర చారి, మెట్టు అంతిరెడ్డి, మెట్టు భాస్కర్ రెడ్డి, కడకంచి కుమార్, నాగుల జనార్ధన్, ఇంద్రాల బిక్షం, ఇంద్రాల అంజయ్య, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మదర్ డెయిరీ పాల ఉత్పత్తి దారులకు బోనస్ పంపిణీ

కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆలేరు ఆర్సీ, అక్టోబరు14/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గోలనుకొండ, శారజిపేట, మందనపల్లి గ్రామల్లో మదర్ డెయిరీ పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.మదర్ డెయిరీ చైర్మన్ మధుసూధన్ రెడ్డి.మదర్ డెయిరీ డైరెక్టర్లు,పాల ఉత్పత్తి దారులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

ఆలేరు ఆర్సీ, అక్టోబరు14/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని వైఎస్ఎన్ గార్డెన్స్ లో ఆలేరు మండలంలోని లబ్ధిదారులకు బుధవారం రోజు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ జనగాం ఉపేందర్ రెడ్డి,తహశీల్దార్ వలిగొండ అంజనేయులు, మదర్ డెయిరీ చైర్మన్ మదుసూధన్ రెడ్డి,లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ అర్ స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

ఆలేరు ఆర్సీ,అక్టోబరు 14/మీడియా టుడే:



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ మండలం ముత్వెల్లిగూడ గ్రామంలోని ఎస్ అర్ స్కూల్లో కరెస్పాండంట్ నెల్లూరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినులు రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ దుస్తుల్లో పాల్గొన్నారు. బతుకమ్మల చుట్టూ చేరి పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ విద్యార్థులు ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు. పాఠశాల ప్రాంగణం పూల పరిమళాలతో, విద్యార్థుల సందడితో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ నెల్లూరు వసంత మాట్లాడుతూ విద్యార్థులకు తెలంగాణ పండుగలు, సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలపారు . ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

కొలనుపాక లోని శ్రీ దుర్గామాతకు పూజ కార్యక్రమంలో పాల్గొన్న భైరి విశ్వనాథం గౌడ్

ఆలేరు ఆర్సీ, అక్టోబరు14/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక మెయిన్ రోడ్డు ఆవరణలో దుర్గామాత యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత వద్ద బుధవారం సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భైరి విశ్వనాథం గౌడ్ పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భైరి విశ్వనాథం గౌడ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు సుఖ సంతోషాలతో, పాడిపంటలు సుభిక్షంగా ఉండాలని దుర్గామాతను కోరుకున్నట్లు వారు మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు పాండురంగ శాస్త్రి, బిర్రు మధు, కే సత్తయ్య,దుర్గామాత కమిటీ అధ్యక్షులు బొంకూరి మల్లయ్య, సభ్యులు అబ్బగోని సుధాకర్, మిట్టపల్లి పాండు,ఎర్ర బాలరాజు,పార్వతి,లింగమూర్తి, నలవాల మహేష్,చాడ ప్రశాంత్ రెడ్డి,జూకంటి శ్రీనివాస్, మడిపల్లి రమేష్,నీల మునిరాజ్,కోలా క్రాంతి కుమార్,కొంగరి వెంకటేష్, శ్రీరాముల కరుణాకర్, కూరపాటి సంపత్,చిరబోయిన అరవింద్,మామిడాల సురేష్, మడిపల్లి సురేష్, పొన్నబోయిన రవి,దూడల సాయిలు, నలవాల నరసింహులు, ఇమ్రాన్,కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక ఆర్థిక సమ్మిళిత సంతృప్తి శిబిరాలు నిర్వహిస్తాం

లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ బి నాగరాజ్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే అక్టోబర్ 14:



జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికీ కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సమ్మిళిత పథకాలను చేరువ చేయాలనే లక్ష్యంతో అక్టోబర్ 21, 2026 నుంచి డిసెంబర్ 31, 2026 వరకు జిల్లావ్యాప్తంగా ప్రత్యేక ఆర్థిక సమ్మిళిత సంతృప్తి శిబిరాలను నిర్వహించనున్నట్లు లీడ్ జిల్లా మేనేజర్ బి. నాగరాజు తెలిపారు.భారత ప్రభుత్వ ఆర్థిక సేవల శాఖ ఆదేశాల మేరకు నిర్వహించనున్న ఈ శిబిరాల ద్వారా జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీతో పాటు పట్టణ స్థానిక సంస్థల పరిధిలోని ప్రజలకు వివిధ బ్యాంకింగ్, బీమా, పెన్షన్ సేవలను అందించనున్నట్లు తెలిపారు. వాణిజ్య బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్, సహకార బ్యాంకుల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నారని తెలిపారు. శిబిరాల్లోప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాలలో అర్హులైన వారిని నమోదు చేయనున్నట్లు తెలిపారు. పిఎం జేజేబివై, పిఎంఎస్ బివై పథకాల ఖాతాలకు ఆధార్ అనుసంధానం చేస్తారని, ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన కింద కొత్త బ్యాంకు ఖాతాల ప్రారంభిం చనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రత్యేకంగా బలహీన వర్గాల కుటుంబాలకు ఖాతాల కల్పనపై ప్రత్యేక దృష్టి సరించనున్నట్లు పేర్కొన్నారు. దీర్ఘకాలంగా లావాదేవీలు జరగక నిరుపయోగంగా ఉన్న జన్ ధన్ ఖాతాలను తిరిగి క్రియాశీలం చేయనున్నట్లు సూచించారు.ఇప్పటికే ఉన్న జన్ ధన్, ఇతర పొదుపు ఖాతాలకు రీ-కేవైసీ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు.పెండింగ్‌లో ఉన్న సెంట్రల్ కేవైసీ గుర్తింపు సంఖ్యల జారీతో పాటు పొదుపు ఖాతాలు, బ్యాంకు లాకర్లకు సంబంధించి నామినీ వివరాల నమోదు, నవీకరణ, ఆర్థిక సమ్మిళిత పథకాలు, బ్యాంకింగ్ సేవల వినియోగం, డిజిటల్ లావాదేవీలు, సైబర్ మోసాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరాలను జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల పరిధిలో విజయవంతంగానిర్వహించేందుకు సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు, బ్యాంకు సిబ్బందిపరస్ప రసమన్వ యంతో నిర్వహించనున్నట్లు లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ తెలిపారు.ప్రజలు తమకు సమీపంలోని శిబిరాలను సందర్శించి అవసరమైన బ్యాంకింగ్, బీమా, పెన్షన్ సేవలను పొందాలని, పెండింగ్‌లో ఉన్న ఆధార్ అనుసంధానం, కేవైసీ, నామినీ వివరాల నవీకరణ వంటి ప్రక్రియలను పూర్తి చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

సెక్షన్ 22-ఏ పేరుతో బ్లాక్ లిస్టులో పెట్టిన భూములను బహిర్గతం చేయాలి

ల్యాండ్ పూలింగ్ పేరుతో పేదల భూములను తీసుకోవాలనే ప్రతిపాదనను విరమించుకోవాలి

సమగ్ర భూ సర్వే చేసి మిగులు భూములను పేదలకు పంచాలి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు డిమాండ్



ఆలేరు ఆర్సీ, అక్టోబరు14/మీడియా టుడే:

రాష్ట్రంలో సెక్షన్ 22-ఏ పేరుతో బ్లాక్‌లిస్టులో పెట్టిన భూముల వివరాలను ప్రభుత్వం వెంటనే బహిర్గతం చేయాలని, ల్యాండ్ పూలింగ్ పేరుతో పేదల భూములను తీసుకోవాలనే ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలని, సమగ్ర భూ సర్వే నిర్వహించి మిగులు భూములను పేదలకు పంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. బుధవారం సుందరయ్య భవన్, భువనగిరిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భూ సమస్యపై " రౌండ్ టేబుల్ సమావేశం " జిల్లా అధ్యక్షులు జల్లెల్ల పెంటయ్య అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వెంకట్రాములు పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో 1,02,52,690 ఎకరాల భూమి సెక్షన్ 22-ఏ నిషిద్ధ జాబితాలో ఉందని, ఇది రాష్ట్ర మొత్తం భౌగోళిక విస్తీర్ణంలో మూడో వంతు కంటే ఎక్కువని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ జాబితాలో 24,63,940 ఎకరాల అసైన్డ్ భూములు, 42,53,532 ఎకరాల అటవీ భూములు, 29,35,554 ఎకరాల ఇతర ప్రభుత్వ శికం భూములతో పాటు 3,95,852 ఎకరాల ప్రైవేట్ భూములు ఉన్నాయని పేర్కొన్నారు. నిషిద్ధ జాబితాలోని దాదాపు 94.1 శాతం భూములు ప్రభుత్వ కేటగిరీకి చెందినవే అయినప్పటికీ, 2023తో పోలిస్తే ప్రస్తుతం ఈ జాబితాలో సుమారు 47,440 ఎకరాల భూమి తగ్గిందని, ఈ తగ్గిన భూమి వివరాలను ప్రభుత్వం వెంటనే ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి పేరుతో పేదలకు గతంలో ఇచ్చిన అసైన్డ్ భూములను ఎలాంటి పరిహారం ఇవ్వకుండా ప్రభుత్వం బలవంతంగా గుంజుకుంటోందని విమర్శించారు. పేదల నుండి గుంజుకుంటున్న భూములను కార్పొరేట్లకు, కాంట్రాక్టర్లకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెడుతున్నారని వారు ప్రభుత్వంపై మండిపడ్డారు. ధరణి పోర్టల్‌లోని లోపాల వల్ల ఒక సర్వే నంబర్‌లోని కొంత భూమి ప్రభుత్వ స్వాధీనంలో ఉంటే, "ఆటో- లాక్ " విధానం ద్వారా మిగిలిన పూర్తి సర్వే నంబర్‌పై లావాదేవీలను నిలిపివేస్తూ సామాన్య రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎటువంటి స్పష్టమైన సమాధానం లేకుండా అనేక ప్రైవేట్, పట్టా భూములను కూడా ఈ నిషిద్ధ జాబితాలోకి చేర్చారని, దీనిపై కాలయాపన చేయకుండా కాలపరిమితితో కూడిన పరిష్కారం చూపాలని కోరారు. సెక్షన్ 22-ఏ జాబితా తయారీ, సవరణ,తొలగింపు ప్రక్రియలకు సంబంధించిన రికార్డులను పారదర్శకంగా గ్రామ పంచాయతీల్లో అందుబాటులో ఉంచాలని, అలాగే రాష్ట్రంలో బీడు, బంజరు భూములు కలిపి ఉన్న సుమారు 31 లక్షల ఎకరాల భూములను గుర్తించి పేదలకు పంచడంతో పాటు ఇండ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. పోడు భూములు,అసైన్డ్ భూములను సాగుచేసుకుంటున్న రైతులకు పూర్తి యాజమాన్య హక్కులు కల్పించడంతో పాటు ప్రతిష్టాత్మక కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులను వెంటనే అమలు చేయాలని, భూ ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నవంబర్ 10 తర్వాత రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రత్యేక భూ ఆక్రమణ పోరాటాలు, ఉద్యమాలు ప్రారంభిస్తామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు.అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి , పిఎంసి రాష్ట్ర కన్వీనర్ సురుపంగ శివలింగం, వ్యవసాయ కార్మిక సంఘం మాజీ రాష్ట్ర కార్యదర్శి బట్టు రామచంద్రయ్య, ప్రముఖ రచయిత ఎస్. మల్లారెడ్డి , తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు, సిఐటియు జిల్లా అధ్యక్షులు కొమటిరెడ్డి చంద్రారెడ్డి మాట్లాడుతూ భూమి అనేది మానవుని దైనందిన జీవితంలో కీలకంగా ఉపయోగపడుతుందని తెలిపారు. భూమి ఉపాధి కల్పించడంతోపాటు ఆత్మగౌరవాన్ని కూడా ఇస్తుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మిగులు భూములను పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ తోపాటు వివిధ ప్రజాసంఘాల బాధ్యులు బొల్లు యాదగిరి, రాచకొండ రాములమ్మ, గంగాదేవి సైదులు, సిరిపంగి స్వామి, పల్లెర్ల అంజయ్య, కొలుపుల వివేకానంద, దుబ్బ లింగం, అన్నంపట్ల కృష్ణ, వనం ఉపేందర్,ఈర్లపల్లి ముత్యాలు, యండి. సలీం,ఉప్పలయ్య , బొడ్డు కిషన్, కొండపురం యాదగిరి, మానే సాలయ్య, గాడి శ్రీనివాస్, కందుల హన్మంతు,మేడి ముకుందం, యాట బాలరాజు, కట్ట రవికుమార్, మాయ కృష్ణ, గాజుల అంజయ్య,కొత్త లలిత, తదితరులు పాల్గొన్నారు.

లంబాడీ హక్కుల పోరాట సమితి(ఎల్ హెచ్ పి ఎస్) చేసిన రోడ్డు సాధన దీక్షకు దక్కిన ప్రతిఫలం: అశోక్ నాయక్

ఆలేరు ఆర్సీ, అక్టోబరు14/మీడియా టుడే:



గత ఫిబ్రవరి నెలలో 18వ తేదీ నుండి 25వ తేదీ వరకు గుండ్లగూడెం రైల్వే గేటు నుండి పెంబర్తి రైల్వే గేటు వరకు గల రోడ్డు పునర్నిర్మాణం కోసం లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ నాయక్ ఆధ్వర్యంలో అఖిలపక్ష పార్టీల మద్దతుతో దీక్ష చేశారు. గత 20 సంవత్సరాల నుండి గుండ్లగూడెం శివలాల్ తండా పటేల్ గూడెం శ్రీనివాసపురం గ్రామాలకు రాకపోకలకు రోడ్డు ప్రమాద స్థాయిలో ఉన్నందున అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో దీక్ష చేయడం జరిగింది. ఈ ఎనిమిది రోజుల దీక్షలో భాగంగా ప్రభుత్వం దిగివచ్చి స్థానిక అధికారులతో మాట్లాడి స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హామీ ఇవ్వడంతో దీక్ష చేసిన అశోక్ నాయక్. గతంలో హామీ ఇచ్చినట్టుగానే నేడు రోడ్డు పనులు శంకుస్థాపన చేయడంతో గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బతుకమ్మ సంబరాల పోటీల పోస్టర్ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

బతుకమ్మ సంబరాలు -- 2026 -జనం టీవీ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ పోటీలు!

ఆడపడుచులందరికీ సాదర ఆహ్వానం!



ఆలేరు ఆర్సీ, అక్టోబరు14/మీడియా టుడే:

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ పండుగను పురస్కరించుకుని, జనం టీవీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే బతుకమ్మ సంబరాలు -- 2026 ఈ ఏడాది కూడా అత్యంత వైభవంగా నిర్వహించనున్నాం.ఈ సందర్భంగా ఆలేరు పట్టణంలో నిర్వహించే బతుకమ్మ పోటీల్లో మహిళలు, ఆడపడుచులు పెద్ద సంఖ్యలో పాల్గొని, పూల పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాం.ఆకర్షణీయమైన నగదు బహుమతులు!మొదటి బహుమతి: ?10,116/-లు; రెండవ బహుమతి: ?5,116/-లు; మూడవ బహుమతి: ?3,116/-లు తేదీ: 16-10-2026, శుక్రవారంసమయం : సాయంత్రం 6 నుండి 8 వరకు,వేదిక: వైఎస్ఎన్ గార్డెన్, ఆలేరుతహశీల్దార్ కార్యాలయం ఎదురుగా,పోటీల్లో పాల్గొనాలనుకునే మహిళలు ముందుగానే తమ పేర్లు నమోదు చేసుకోండి!నమోదు(ఎన్రోల్మెంట్) కోసం సంప్రదించండి: 9948049204. పూల సౌందర్యం బతుకమ్మ సంబరం ఆడపడుచుల ఆనందం మన తెలంగాణ సంస్కృతికి ఘనమైన వేడుక! మీరు కూడా పాల్గొనండి మీ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, బంధుమిత్రులకు ఈ ఆహ్వానాన్ని తెలియండీ.

ఆలేరులో ఎమ్మెల్సీ అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ సన్నాహక సమావేశం

నిర్వహించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



ఆలేరు ఆర్సీ, అక్టోబరు14/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.సన్నహక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ జనగాం ఉపేందర్ రెడ్డి, మదర్ డెయిరీ చైర్మన్ మదుసూధన్ రెడ్డి, నాయకులు ఎజాస్,బాబా, పట్టభద్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ నిధులచే గ్రామాల అభివృద్ధి..!

భూక్య సంపత్ నాయక్, బిజెపి మండల అధ్యక్షులు హుస్నాబాద్

కుచనపల్లి గ్రామంలో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి మూడు లక్షల మంజూరు.

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా



కేంద్ర ప్రభుత్వ నిధులచే గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకునేందుకు ప్రత్యేక నిధులు కేటాయించడం జరుగుతుందని అందులో భాగంగా హుస్నాబాద్ మండలం కుచనపల్లి గ్రామంలో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ.3 లక్షల ఎంపీ నిధులు మంజూరు చేసిన కేంద్రమంత్రి బండి సంజయ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు హుస్నాబాద్ బిజెపి మండల అధ్యక్షులు భూక్య సంపత్ నాయక్ తెలిపారు. గ్రామంలో సర్వే నంబర్ 438/ఊలో కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం ఎంపీ నిధుల నుంచి రూ.3 లక్షలు మంజూరు కావడం జరిగిందని,గతంలో కూడా హుస్నాబాద్ మండలంలోని పలు గ్రామాల అభివృద్ధి కోసం ఎంపీ నిధుల ద్వారా బోర్లు, మోటార్లు, హైమాస్ట్ లైట్లు, సీసీ రోడ్లు తదితర అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.రానున్న రోజుల్లోనూ హుస్నాబాద్ మండలంలోని వివిధ గ్రామాల అభివృద్ధికి మరిన్ని ఎంపీ నిధులు మంజూరు చేయించేలా కృషి చేస్తామని బుక్యా సంపత్ నాయక్ తెలిపారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని ఆయన వెల్లడించారు.

రాఘవేంద్ర నగర్‌లో మంచినీటి పనులను పర్యవేక్షించిన సాయిజెన్ శేఖర్

- రూ.13 లక్షలతో మంచినీటి పైప్‌లైన్ నిర్మాణం

- పనులు పూర్తికాగానే సిమెంట్ రోడ్ల నిర్మాణం ప్రారంభం



మీడియా టుడే,హెచ్ఎంటీ నగర్, అక్టోబర్ 14 :

హెచ్ఎంటీ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ రాఘవేంద్ర నగర్ కాలనీలో రూ.13 లక్షల వ్యయంతో చేపట్టిన మంచినీటి పైప్‌లైన్ పనులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సాయిజెన్ శేఖర్ స్థానిక కాలనీవాసులతో కలిసి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలనీలో భూగర్భ డ్రైనేజీ పనులు ఇప్పటికే పూర్తయ్యాయని తెలిపారు. మంచినీటి పైప్‌లైన్ పనులు పూర్తయిన వెంటనే మంజూరైన సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభిస్తామని వెల్లడించారు. కాలనీలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి సంఘం యాదగిరి, విటల్ యాదవ్, గణేష్, వెంకటరెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

కలెక్టర్ కు ప్రభుత్వ ఆస్పత్రి లో వైద్యులు ఎక్స్ రే పరీక్షలు నిర్వహణ.



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే అక్టోబర్ 14:

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకుకొన్ని రోజుల క్రితం వాకింగ్ చేస్తుండగా అనుకోకుండా కాలు జారడంతో కాలుకు ఫ్రాక్చర్ అయిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మబుధవారం ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో ఎక్స్‌రేపరీక్షలుచేయించుకున్నారు.?తొలుత కాలు ఫ్రాక్చర్ అయిన సమయంలో కూడాఆయన కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలోనే ప్రాథమిక చికిత్స పొంది అందరికీ ఆదర్శంగా నిలిచారు. సాధారణ పౌరుడిలాగే ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాన్ని విశ్వసించి, అక్కడే చికిత్స పొందుతున్న కలెక్టర్‌ను స్థానిక వైద్యులు, సిబ్బంది అభినందించారు. ?చికిత్సలో భాగంగా కోలుకుంటున్న తీరును పరిశీలించేందుకు బుధవారం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు కలెక్టర్‌కు ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వైద్య సేవలు, సదుపాయాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

బతుకమ్మ పాటలు విడుదల

గ్రామీణ జానపద కళారుపాలను కాపాడుకుందాం.

టివి,రెడియో జానపద గాయకులు గడిపె మల్లేశ్.



చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 14

నేడు కంప్యూటర్ యుగంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న జానపద కళారూపాలు డిజె డిస్కో సంగీతం మోతల వల్ల దిన దినం జానపద కళారూపాలు మరింత కనుమరుగై పోతున్నాయని టివి రెడియో జానపద గాయకులు గడిపె మల్లేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ జానపద కళారూపాలను నమ్ముకొని ప్రజలను చైతన్య పరుస్తూ జీవనం సాగిస్తున్న గ్రామీణ వృత్తి కళాకారులను కళారుపాలను కాపాడేందుకు నిరుద్యోగ యువ కళాకారులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని గడిపె మల్లేశ్ అన్నారు.బుధవారం హుస్నాబాద్ పట్టణంలోని అక్కన్నపెట రోడ్డులోని బియాండ్ ఎక్స్ పెక్టేషన్ ఈవెంట్స్ హాల్లో బతుకమ్మ ఉయ్యాల పాటలను గాయని మణులు దబ్బెట తిరుమల,నానవేన భాగ్యలక్ష్మి,పులిపిరి లలిత,బొల్లం సౌందర్య సేకరణ,రచన,గానం చేసిన రెండు బతుకమ్మ ఉయ్యాల పాటలకు గడిపె మల్లేశ్ సంగీతం అందించిన పాటలను కళాకారులు కళా పోషకుల సమక్షంలో గడిపె మల్లేశ్ విడుదల చేసారు.ఈకార్యక్రమంలో గాయణి మణులు దబ్బెట తిరుమల,పులిపిరి లలిత,నానవేన భాగ్యలక్ష్మి,భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, మహిళా సమాఖ్య నాయకురాలు రాయిళ్ళ శోభరాణి,కళాపోషకులు అయిలేని మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖ అధికారుల తీరుతో పండగ పూట పస్తులేనా

ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వచ్ఛ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి.

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ డిమాండ్.



చిగురుమామిడి మండల రిపోర్టర్ :మీడియా టుడే , అక్టోబర్ 14

స్వచ్ఛ కార్మికులు గా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వచ్ఛ కార్మికులు జిల్లా వ్యాప్తంగా 950 మంది స్వచ్ఛ కార్మికులు పనిచేస్తున్నారు అందులో ప్రాథమిక పాఠశాలలో 582, ప్రాథమికోన్నత పాఠశాలలో 150 మంది, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 222 మంది స్వచ్ఛ కార్మికులు జిల్లా వ్యాప్తంగా 950 మందికి పైగా పని చేస్తున్నారని 2025-2026 విద్యాసంవత్సరంలో జనవరి, ఫిబ్రవరి,మార్చి ఏప్రిల్ వరకు,2026-2027 విద్య సంవత్సరంలో జూన్,జూలై ఆగస్టు,సెప్టెంబర్ వరకు వేతనాలను పెండింగ్ లో ఉన్నాయని ప్రభుత్వం, జిల్లా విద్యాశాఖ అధికారుల పనితీరు వల్ల కార్మికులకు నెల నెలా అందించకపోవడం వల్ల కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలంగాణ రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ ఫ్యాక్టరీ,గనుల శాఖ మంత్రి సిద్దిపేట జిల్లా ఇంఛార్జి మంత్రి వర్యులు జి.వివేక్ వెంకటస్వామి, హుస్నాబాద్ శాసన సభ్యులు రాష్ట్ర రోడ్డు రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వచ్ఛ కార్మికుల దీర్ఘ కాలికంగా రావాల్సిన పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని గడిపె మల్లేశ్ కోరారు.

ఓటర్ల నమోదుకు ప్రత్యేక శిబిరాలు

ఈ నెల 15, 16 తేదీల్లో నిర్వహణ - జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 14

రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ప్రతి పోలింగ్ కేంద్రంలో ఈ నెల 15. (గురువారం), 16 (శుక్రవారం) రోజు ప్రత్యేక శిబిరాలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద ప్రత్యేక శిబిరాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు లేని వారు (అంటే జాబితాలో చేరని వారు) మొదటిసారి ఓటర్లుగా నమోదు చేసుకోవాలనుకునే యువకులు ఈ నిర్దేశిత కేంద్రాలను సందర్శించి, ఓటర్ల జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవడానికి 'ఫారం-6' ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పైన పేర్కొన్న రోజుల్లో సంబంధిత బీ ఎల్ ఓ లు బీ ఎల్ ఏ లు ఆయా నిర్దేశిత కేంద్రాలలో అందుబాటులో ఉంటారని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 14:



అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలం కట్కాపూర్ గ్రామానికి చెందిన మంచాల లక్ష్మి-- ధర్మారాజు, కార్కూరి జల వెంకటేష్.... .మండలంలోని అల్యానాయక్ తండాకు చెందిన లావుడియా సుగుణ-- రాజు, అనిత--భాషా దంపతుల ఇంది రమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై చీర కానుకగా అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కట్కాపూర్, ఆలూరు గ్రామాల్లో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో బాగంగా మండపాలలో కొలువుదీరిన దుర్గమ్మలను దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కల సాకారం అవుతోందని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంటోందని తెలిపారు. గ్రామాల్లో అర్హులైన నిరుపేదలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యేలా స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



రాయికల్ మండలం అల్లీపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ తంగెళ్ల రమేశ్ తల్లి లక్ష్మీదేవి మృతి చెందగా బుధవారం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పార్థివ దేహానికి నివాళులు అర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, ప్రజాప్రతినిధులు, నాయకులు, సర్పంచులు తదితరులున్నారు.

దసరా బతుకమ్మ ఏర్పాట్ల పరిశీలన



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 14:

రాయికల్ పట్టణంలో జరుగబోయే దసరా బతుకమ్మ పండుగల ఏర్పాట్లను బుధవారం మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ పరిశీలించారు. పట్టణంలోని పెద్ద చెరువు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ దీపాలు, బతుకమ్మ ఆటస్థలం, నిమజ్జనం ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి కావలసిన ఏర్పాట్లను అధికారులకు సూచించారు. దసరా పండుగను పురస్కరించుకొని పండుగ నిర్వహణ జంబి స్థలం, సమీ పూజ పరిసర ప్రాంతాలను మున్సిపల్ పాలకవర్గంతో కలిసి పరిశీలించారు. రోడ్డు కిరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి గుంతను పూడ్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్, కౌన్సిలర్లు కల్లెడ ధర్మపురి, రాకేష్ నాయక్ నాయక్, పల్లికొండ గంగాధర్, నాయకులు కునారపు భూమేష్, వేముల రాము, ఏలిగేటి అనిల్, బత్తిని నాగరాజు, మచ్చ శేఖర్, గంగలక్ష్మి, సుధవేణి మురళి, ఇంతియాజ్, మేనేజర్ వెంకటి తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ధాన్యం కొనుగోళ్లు సజావుగా చేయాలి- కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలి

గ్రేడ్ ఏ రకం ధాన్యానికి రూ.2,461, సాధారణ రకానికి రూ.2,441 -జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్
మీడియా టుడే , అక్టోబర్ 14

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు. ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్లపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వివిధ శాఖల అధికారులు, పీఏసీఎస్ సెక్రటరీలు, ఐకేపీ, మెప్మా కేంద్రాల నిర్వాహకులు, వ్యవసాయ శాఖ అధికారులు, ట్యాబ్ ఎంట్రీ ఆపరేటర్లతో బుధవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ... గ్రేడ్ ఏ రకం ధాన్యం క్వింటాలుకు రూ.2,461, సాధారణ రకానికి రూ.2,441గా మద్దతు ధర ఉందని వెల్లడించారు. బీపీటీ 5204, ఆర్ ఎన్ ఆర్ 15408, హెచ్ ఎం టీ సోన, జై శ్రీరామ్, కే ఎన్ ఎం 1638, కే ఎన్ ఎం 7715, డబ్ల్యూ జీ ఎల్ 44 సన్నవడ్ల రకాలకు ప్రభుత్వం క్వింటాలుకు అదనంగా రూ. 500 ఇస్తుందని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల్లో రేపటి నుంచి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని సూచించారు. అన్ని కేంద్రాల్లో తప్పనిసరిగా టెంట్లు, తాగునీరు, విద్యుత్ వసతి కల్పించాలని, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం వేసే యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా, తేమ శాతం 17 ఉండేలా చూసుకుని కేంద్రాలకు తరలించాలని సూచించారు. నిబంధనల మేరకు రైతులు తమ ధాన్యాన్ని శుభ్రంగా తీసుకువచ్చి, మద్దతు ధర పొందాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలని, నిర్దేశించిన విధంగా కొనుగోళ్లు చేయాలని సూచించారు. రైతులకు టోకెన్లు ఇవ్వాలని, దాని ప్రకారం కొనుగోళ్లు చేయాలని సూచించారు.ఈ సారి ధాన్యం తరలించే అన్ని వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ సిస్టమ్ ఉంటుందని తెలిపారు. దీంతో వాహనాలు ఎక్కడ ఉన్నా తెలుసుకోవచ్చని స్పష్టం చేశారు. యాసంగి సీజన్లో ధాన్యం కొనుగోలు సజావుగా పూర్తి చేసేందుకు సహకరించిన ఆయా శాఖల అధికారులు సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఈ సీజన్లో రైతులకు ఉత్తమ సేవలు అందించి.. కొనుగోళ్ల ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, పౌర సరఫరాల శాఖ మేనేజర్ గోపాల్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అష్టల్ బేగం, సహకార అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అన్నసంతర్పణ....తెప్పోత్సవం... మహచండీ హోమ కార్యక్రమాలు



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 14:

రాయికల్ పట్టణంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో బాగంగా మూడవ రోజైన బుధవారం శ్రీ నవదుర్గ సేవాసమితి ఆధ్వర్యంలో, శ్రీ భవాని సేవా సమితి ఆధ్వర్యంలో అమ్మవారు అన్నపూర్ణ దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. సంఘమిత్ర శివాజీ యూత్ ఆధ్వర్యంలో శ్రీ లలితా దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. విశ్వపాలిని సేవా సమితి ఆధ్వర్యంలో అమ్మవారికి పెద్ద చెరువులో తెప్పోత్సవ కార్యక్రమం నిర్వహించారు. శ్రీ నవదుర్గ సేవా సమితి మండపంలో మున్సిపల్ చైర్మన్ కటుకం రవీందర్, కమిషనర్ మనోహర్, కౌన్సిలర్లు మచ్చ గంగలక్ష్మి, మానస, స్రవంతి, రాకేష్ నాయక్, కల్లెడ ధర్మపురి, పుర్రె శ్రీధర్, నాయకులు శ్రీధర్, మచ్చ శేఖర్, ఎలిగేటి అనిల్, నాగరాజు, భూమేష్, సురేష్, రాము, మహిపాల్ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామాజీపేట శ్రీ దుర్గాదేవి సేవా సమితి ఆధ్వర్యంలో కుంకుమార్చన కార్యక్రమం, రామాజీపేట శ్రీ నవదుర్గ సేవ సమితి... మైతాపూర్ గన్నే గుట్టపై మహా చండీ హోమం నిర్వహించారు. అభివృద్ధి మండపాల నిర్వాహకులు, దీక్ష పరులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వెన్నంపల్లిలో పేకాట స్థావరంపై దాడి

ముగ్గురు వ్యక్తుల అరెస్ట్.. పరారీలో మరో ఐదుగురు

?మీడియా టుడే న్యూస్ సైదాపూర్
ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 14

సైదాపూర్ మండలంలోని వెన్నంపల్లి గ్రామంలో సాగుతున్న ఓ పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు బుధవారం ఆకస్మిక దాడి చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ?పోలీసుల సమాచారం మేరకు.. వెన్నంపల్లి శివారులోని పామాయిల్ తోటలో కొందరు జూదరులు పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఈ దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గురిని అరెస్టు చేయగా, మరో ఐదుగురు నిందితులు పోలీసులను చూసి ఘటనా స్థలం నుంచి పరారయ్యారు. వారి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు ఏసీపీ సతీష్ తెలిపారు.?రూ.3100 నగదు, బైకులు స్వాధీనం:అరెస్ట్ చేసిన నిందితుల నుంచి రూ.3100 నగదుతో పాటు మూడు మోటార్ సైకిళ్లు, రెండు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం



చేసుకుని సీజ్ చేశారు. పట్టుబడిన నిందితులను, స్వాధీనం చేసుకున్న సొత్తును తదుపరి విచారణ నిమిత్తం సైదాపూర్ పోలీసులకు అప్పగించినట్లు ఏసీపీ వెల్లడించారు. జూదం, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు ఈ సందర్భంగా హెచ్చరించారు.

వరి ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా:(మీడియా టుడే సబ్ ఎడిటర్)
అక్టోబర్ 14, 2026

వరి ధాన్యం కొనుగోలుకు సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం



సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరి ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియలో జాప్యం జరగకుండా, రైతులకు సకాలంలో సేవలు అందిస్తూ ధాన్యం సేకరణను సజావుగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం వరి ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరపై రూపొందించిన గోడప్రతులను కలెక్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సమావేశంలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్, పౌరసరఫరాల శాఖ అధికారులు రాజేందర్, సుధాకర్, డీఆర్‌డీఓ విజయలక్ష్మి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గుజ్జ సత్యంకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి కల్పించాలి

పద్మశాలి మహాజన సంఘం తీర్మానం.. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి

బీసీ ఉద్యమం, విద్యా, వైద్య, చేనేత రంగాల్లో సేవలను గుర్తించాలని డిమాండ్

యువజన సంఘాలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంస్థల ప్రతినిధుల భారీ భాగస్వామ్యం



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్14

భూదాన్ పోచంపల్లి,బీసీ వర్గాల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తూ, విద్యా, వైద్య, సామాజిక సేవా రంగాల్లో సేవలందిస్తున్న బీసీ ఉద్యమ నాయకుడు గుజ్జ సత్యం (గుజ్జ సత్యనారాయణ)కు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి కల్పించాలని భూదాన్ పోచంపల్లి పద్మశాలి మహాజన సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన సేవలను గుర్తించి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తీర్మానం చేసినట్లు సంఘం ప్రతినిధులుతెలిపారు.సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు మాట్లాడుతూ, బీసీ వర్గాల హక్కులు, సామాజిక న్యాయం, రాజకీయ ప్రాతినిధ్యం కోసం గుజ్జ సత్యం చేస్తున్న కృషిని ప్రభుత్వం గుర్తించాలని కోరారు. వెనుకబడిన వర్గాల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తూ, వారి అభ్యున్నతి కోసం పనిచేస్తున్న నాయకులకు తగిన గుర్తింపు లభించాల్సిన అవసరం ఉందన్నారు.భూదాన్ పోచంపల్లి మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై స్పందిస్తూ సామాజిక సేవలో పాల్గొనే వ్యక్తుల అనుభవాన్ని సమాజ అభివృద్ధికి వినియోగించుకోవాలని అన్నారు. గుజ్జ సత్యం సేవలను పరిశీలించి, గవర్నర్ కోటా ఎమ్మెల్సీ నామినేషన్‌కు సంబంధించిన అర్హతలు, రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా ఆయన పేరును ప్రభుత్వం పరిశీలించాలని కోరారు.చేనేత కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు భారత లవ కుమార్ మాట్లాడుతూ, బీసీ వర్గాల ఆర్థిక, సామాజిక అభ్యున్నతికి ప్రాతినిధ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్య, ఉపాధి, సంక్షేమ పథకాల అమలులో వెనుకబడిన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారమయ్యేలా ప్రజాప్రతి నిధులు, ప్రభుత్వం సమన్వయంతో పనిచేయాలని సూచించారు.పోచంపల్లి బ్యాంకు మాజీ చైర్మన్ చిట్టిపోలు శ్రీనివాస్ మాట్లాడుతూ, బీసీ ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూ ప్రజా సమస్యలపై తన గళాన్ని వినిపిస్తున్న గుజ్జ సత్యం సేవలను గుర్తించాలని అన్నారు. ఆయనకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించే అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.సంఘం ఉపాధ్యక్షుడు అంకం మురళి మాట్లాడుతూ, పద్మశాలి సమాజంతో పాటు చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. చేనేత వృత్తి పరిరక్షణ, కార్మికుల జీవనోపాధి మెరుగుదల, సామాజిక భద్రత వంటి అంశాలపై పనిచేసే నాయకులకు ప్రోత్సాహం అవసరమని పేర్కొన్నారు.సంఘం కార్యదర్శి భరత బాలరత్నం మాట్లాడుతూ, విద్యారంగంలో గుజ్జ సత్యం అందిస్తున్న సేవలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులో ఉండటం, విద్యార్థుల సమస్యల పరిష్కారం, విద్యావకాశాల విస్తరణ వంటి అంశాల్లో అనుభవం ఉన్న వ్యక్తులకు ప్రజాసేవలో మరింత అవకాశం కల్పించాలని కోరారు.పద్మశాలి ప్రముఖులు బడుగు చెండికేశ్వర్లు మాట్లాడుతూ, పద్మశాలి సమాజం, చేనేత కుటుంబాల సంక్షేమం, యువతకు విద్యా, ఉపాధి అవకాశాల కల్పనకు మరింత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. వెనుకబడిన వర్గాల సమస్యలను విధాన నిర్ణయాల స్థాయికి తీసుకెళ్లగల అనుభవం ఉన్న నాయకులకు తగిన గుర్తింపు లభించాలని అభిప్రాయపడ్డారు.యువజన సంఘాలు, ప్రజాప్రతినిధులు, సంస్థల ప్రతినిధుల భారీ భాగస్వామ్యంతో సమావేశానికి భూదాన్ పోచంపల్లిలోని వివిధ యూత్ అసోసియేషన్ల ప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, వివిధ సామాజిక సంస్థల బాధ్యులు, పద్మశాలి సంఘాల ప్రముఖులు, యువజన నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వివిధ రంగాలకు చెందిన ప్రతినిధులు పాల్గొని బీసీ వర్గాల అభ్యున్నతి, విద్యా, వైద్య, చేనేత రంగాల సమస్యలకు తగిన ప్రాధాన్యం కల్పించాలని కోరారు. గుజ్జ సత్యం సేవలను గుర్తించి ఎమ్మెల్సీ నామినేషన్‌కు ఆయన పేరును పరిశీలించాలనే విజ్ఞప్తికి మద్దతు తెలుపుతూ పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.బీసీ ఉద్యమంలో గుజ్జ సత్యం పాత్రగుజ్జ సత్యం జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడిగా, బీసీ జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా బీసీల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తున్నారని సమావేశంలో ప్రస్తావించారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు, కులగణనలో బీసీలకు న్యాయం, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు వంటి అంశాలపై ఆయన చేస్తున్న కృషిని గుర్తించాలని కోరారు.విద్యారంగంలో సుమారు రెండు దశాబ్దాలుగా సేవలందిస్తూ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణానికి గుజ్జ సత్యం కృషి చేస్తున్నారని, సత్యం హోమియోపతి ద్వారా వైద్య సేవలను ప్రజలకు చేరువ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని నిర్వాహకులు పేర్కొన్నారు. పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన ఆయన చేనేత కార్మికుల వృత్తి పరిరక్షణ, జీవనోపాధి మెరుగుదల, ఆర్థిక భరోసా వంటి అంశాలపైనా దృష్టి సారిస్తున్నారని తెలిపారు.గుజ్జ సత్యం విద్యా, వైద్య, సామాజిక సేవా రంగాల్లో అందించిన సేవలను సమగ్రంగా పరిశీలించి, గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవికి ఆయన పేరును పరిశీలించేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పద్మశాలి మహాజన సంఘం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. బీసీ వర్గాల అభ్యున్నతి, సామాజిక న్యాయం, చేనేత సమాజ సంక్షేమానికి సంబంధించి తమ విజ్ఞప్తిని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.

భూకంప ప్రమాదాలపై శిక్షణ.. సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధికి సీఎస్ఐఆర్--ఎన్జీఆర్ఐ కృషి

- మణిపూర్ విశ్వవిద్యాలయంతో కలిసి ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం

- అక్టోబర్ 12 నుంచి 16 వరకు ఇంఫాల్‌లో నిర్వహణ - భూకంపాలపై అవగాహన, విపత్తుల సంసిద్ధతే లక్ష్యం

మీడియా టుడే, ఇంఫాల్, అక్టోబర్ 12:

ఈశాన్య భారతదేశంలో భూకంప ప్రమాదాలను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించడంతో పాటు శాస్త్రీయ, సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సీఎస్ఐఆర్-- జాతీయ భూభౌతిక పరిశోధనా సంస్థ (ఎన్జీఆర్ఐ), మణిపూర్ విశ్వవిద్యాలయం సంయుక్తంగా ఐదు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించాయి. ఇంఫాల్‌లోని మణిపూర్ విశ్వవిద్యాలయ భూవిజ్ఞాన శాస్త్ర విభాగంలో అక్టోబర్ 12న ఈ కార్యక్రమం ప్రారంభమైంది. 16వ తేదీ వరకు శిక్షణ కొనసాగనుంది.మణిపూర్ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఆర్.కె. హేమకుమార్ సింగ్ మాట్లాడుతూ.. భూకంపాలు, ఇతర ప్రకృతి విపత్తులకు గురయ్యే ఈశాన్య ప్రాంతంలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ప్రాధాన్యం ఎక్కువగా ఉందన్నారు. ఈ తరహా శిక్షణను మరిన్ని విద్యాసంస్థలకు విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.సీఎస్ఐఆర్-- ఎన్జీఆర్ఐ డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్ కుమార్ నాయకత్వంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. భూకంప ప్రమాదాల అంచనా, సంబంధిత శాస్త్రీయ అధ్యయనాలు, విపత్తుల సమయంలో సంసిద్ధత వంటి అంశాల్లో పాల్గొనేవారికి సాంకేతిక పరిజ్ఞానం, ఆచరణాత్మక నైపుణ్యాలను అందించడం దీని ప్రధాన ఉద్దేశం.సీఎస్ఐఆర్ ఇంటిగ్రేటెడ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమం నోడల్ అధికారి, శాస్త్రవేత్త డాక్టర్ అభయ్ ఆర్. బస్సల్ శిక్షణ కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించారు. సీఎస్ఐఆర్ --హెచ్ఆర్డీజీ, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల నోడల్ అధికారి డాక్టర్ వినయ్ కుమార్ కూడా పాల్గొని నైపుణ్య ఆధారిత శిక్షణ అవసరాన్ని వివరించారు.మణిపూర్ విశ్వవిద్యాలయ భూవిజ్ఞాన శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ రఘుమణి సింగ్ స్థానికంగా భూకంప ప్రమాదాలపై అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. సీఎస్ఐఆర్-- ఎన్జీఆర్ఐ శాస్త్రవేత్తలు డాక్టర్ డి. శశిధర్, డాక్టర్ పవన్ కుమార్



వెంగల, డాక్టర్ సునీల్ రాయ్, డాక్టర్ నితిన్ శర్మతో పాటు విశ్వవిద్యాలయ అధ్యాపకులు శిక్షణ అందిస్తున్నారు.ఈ కార్యక్రమం ద్వారా శాస్త్రీయ పరిజ్ఞానాన్ని ఆచరణాత్మక శిక్షణతో అనుసంధానించి, భూకంప ప్రమాదాలపై అవగాహన పెంచడంతో పాటు విపత్తులను సమర్థంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని బలోపేతం చేయాలని నిర్వాహకులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

మక్తల్--నారాయణపేట--కొడంగల్ ఎత్తిపోతల పథకం భూసేకరణ వనులు వేగవంతం చేయాలి

-భూసేకరణలో పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి- జిల్లా కలెక్టర్ ప్రియాంక



నారాయణపేట, అక్టోబర్ 14, మీడియా టుడే ప్రతినిధి:

మక్తల్--నారాయణపేట--కొడంగల్ ఎత్తిపోతల పథకం కింద చేపట్టిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక రెవెన్యూ అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనుతో కలిసి తహసీల్దార్లతో భూసేకరణ పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూసేకరణకు సంబంధించి రైతులతో ఉన్న సమస్యలను గుర్తించి, వారితో చర్చించి పరిష్కార మార్గాలను ఖరారు చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రతిపాదనలు, పరిహారం చెల్లింపులు, సర్వే నంబర్లకు సంబంధించిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలన్నారు. అవసరమైన చోట రైతులను పిలిపించి చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించి, నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.ఎత్తిపోతల పథకానికి సంబంధించి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములు, ఆక్రమణలు లేని భూములు, భూముల స్థితిగతులు, సర్వే వివరాలపై తహసీల్దార్లు పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. భూసేకరణకు అనువైన భూములను గుర్తించి, అవసరమైన ప్రతిపాదనలను ముందుగానే సిద్ధం చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ ఉన్నతాధికారులు, కేంద్ర ప్రభుత్వ బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహించే అవకాశం ఉన్నందున, భూములకు సంబంధించిన రికార్డులు, వివరాలు పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు.రేడియల్ రోడ్డు భూసేకరణ పనులను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టి, క్షేత్రస్థాయిలో సంబంధిత బృందాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రహదారి పనులకు ఆటంకం కలగకుండా పెండింగ్ సమస్యలను పరిష్కరించి, పనుల పురోగతిపై నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. సంబంధిత ఆర్డీఓలు, తహసీల్దార్లు సమన్వయంతో పనిచేసి, నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని సూచించారు.అలాగే, పెండింగ్‌లో ఉన్న భూసేకరణ అవార్డులు, పరిహారం చెల్లింపులు, సర్వేకు సంబంధించిన అంశాలను సమీక్షించి, అవసరమైన ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, భూసేకరణలో ఎదురవుతున్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని తెలిపారు.భూసేకరణ పనుల పురోగతిపై వచ్చే వారం మరోసారి సమీక్ష నిర్వహిస్తామని, అప్పటిలోగా నిర్దేశించిన లక్ష్యాల మేరకు పనుల్లో పురోగతి సాధించాలని కలెక్టర్ ప్రియాంక అధికారులకు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఆర్డీవో రమేష్, ఏవో అనిల్ కుమార్, ల్యాండ్ సర్వే ఏడీ వేణుగోపాల్ రెడ్డి, నారాయణ పేట, ఉట్కూర్, దామరగిద్ద, మద్దూరు, గుండుమల్ , కోస్గి మండలాల తహసీల్దార్లు అమరేంద్ర కృష్ణ, అశోక్ కుమార్, తిరుపతయ్య, మహేష్, భాస్కర స్వామి, కళ్యాణి, సంబంధిత రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బేటీ బచావో--బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లల జన్మోత్సవం

50 మంది బాలింతలకు బేబీ కిట్లు పంపిణీ

మీడియా టుడే ఖమ్మం (అర్బన్)

ఖమ్మం : జిల్లా సంక్షేమ అధికారి పాలేటి ప్రమీలా ఆధ్వర్యంలో బేటీ బచావో --బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లల జన్మోత్సవం (బేటీ జన్మోత్సవం) కార్యక్రమాన్ని బుధవారం ఖమ్మం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని మాతా శిశు కేంద్రంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డాక్టర్ శ్రీజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆడపిల్లలకు జన్మనిచ్చిన 50 మంది బాలింతలకు బేటీ జన్మోత్సవం కిట్లను పంపిణీ చేశారు.ఈ కిట్లలో ఆడపిల్లలకు అవసరమైన దుస్తులు, టవల్స్, ఇతర నిత్యావసర వస్తువులతో పాటు పండ్లను కూడా అందించారు. ఆడపిల్లల జననాన్ని గౌరవిస్తూ, వారి పట్ల సమాజంలో సానుకూల దృక్పథాన్ని పెంపొందించడం, బాలికల సంరక్షణ, విద్య, ఆరోగ్యం, సాధికారతపై ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు.ఆడపిల్లలు కుటుంబానికి, సమాజానికి గర్వకారణమని, బాలికల జననాన్ని ఆనందంగా స్వాగతించాలని, బాలికలకు సమాన అవకాశాలు కల్పిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. బాలికల పట్ల వివక్షను తొలగించి,వారి ఆరోగ్యం, విద్య,భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య



ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు ,ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్ , జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ ఎస్.డి.సమ్రీన్,జెండర్ స్పెషలిస్టులు పి.ప్రమీలా,ఆర్.వాసంతి,ఎస్ఎఫ్ఎల్ కె. సతీష్, జిల్లా పోషణ అభియాన్ కోఆర్డినేటర్ కొమినేని బాబు ,జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయ సూపరింటెండెంట్ ఎన్.ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలి

చింతలమానేపల్లి లో ఘనంగా పంచశీల పతాక ఆవిష్కరణ

కాగజ్ నాగర్,అక్టోబర్ 14(మీడియా టుడే)

ధమ్మచక్ర ప్రవర్తన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం పంచశీల పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు డోంగ్రే సదాశివ్ సంఘ నాయకులతో కలిసి పతాకాన్ని ఆవిష్కరించి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి ధమ్మచక్ర ప్రవర్తన్ దినోత్సవ ప్రాముఖ్యతను గుర్తుచేసు కున్నారు.ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు డోంగ్రే సదాశివ్ మాట్లాడుతూ...1956 అక్టోబర్ 14న నాగ్‌పూర్‌లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బౌద్ధ ధమ్మాన్ని స్వీకరించడం భారత సామాజిక చరిత్రలో కీలక ఘట్టంగా నిలిచింది. కులవివక్ష, అంటరానితనం, సామాజిక అసమానతలతో కూడిన వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన అంబేద్కర్.. సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం, ఆత్మగౌరవం ప్రాతిపదికగా సమాజం నిర్మాణం కావాలని ఆకాంక్షించారు. ఆయన బౌద్ధ ధమ్మాన్ని స్వీకరించి లక్షలాది మంది అనుచరులకు కొత్త మార్గాన్ని చూపించారు. ఈ చారిత్రక ఘట్టాన్ని స్మరించుకుంటూ ఏటా అక్టోబర్ 14న ధమ్మచక్ర ప్రవర్తన్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారూ అన్నారు. పంచశీల పతాకం శాంతి, కరుణ, సౌభ్రాతృత్వం, నైతిక విలువలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. పతాకాన్ని ఆవిష్కరించడం కేవలం ఒక కార్యక్రమానికే పరిమితం కాకుండా, దాని వెనుక ఉన్న ఆశయాలను జీవితంలో ఆచరించడమే నిజమైన నివాళి అని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలంటే సమాజంలో కొనసాగుతున్న కులవివక్ష, అంటరానితనం, వివక్షాపూరిత ఆలోచనలను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.బుద్ధుని బోధనలు మానవత్వం, అహింస, కరుణ, శాంతి మార్గంలో నడిపిస్తాయని, అంబేద్కర్ చూపిన బాట సమాన హక్కులు, సామాజిక న్యాయం సాధనకు




దిశానిర్దేశం చేస్తుందని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా ప్రతి మనిషిని గౌరవిస్తూ, సమాన అవకాశాలు కల్పించినప్పుడే సమసమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. ముఖ్యంగా యువత అంబేద్కర్ జీవితాన్ని, ఆయన రచనలను అధ్యయనం చేసి రాజ్యాంగ విలువలను అర్థం చేసుకోవాలని సూచించారు. పంచశీల పతాకం స్ఫూర్తితో శాంతి, సమానత్వం, సోదరభావాన్ని ప్రజల్లో విస్తరింపజేస్తూ అంబేద్కర్ ఆశయాల సాధనకు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం ద్వారా అంబేద్కర్ బోధించిన సమానత్వం, బౌద్ధ ధమ్మం అందించిన మానవతా విలువలను మరోసారి గుర్తుచేసుకుంటూ సంఘ నాయకులు తమ నిబద్ధతను చాటారు.ఈ కార్యక్రమంలో బౌద్ధులు భాస్కర్ మారుతి,రౌతు బాపుజి,రౌతు శ్యామ్ రావు,దుర్గం ముత్యాలు,వ ఙ్లేష్, సాయినాథ్, సతీశ్, లహంచు బౌద్ధ బాంధవులు పాల్గొన్నారు.

పెద్ద అంబర్‌పేట్‌లో వైభవంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం

కళ్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు పారిజాత నర్సింహారెడ్డి



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 14 న్యూస్

ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని పెద్ద అంబర్‌పేట్‌లో వెలసిన పవిత్ర శ్రీ సీతారామచంద్ర స్వామి వారి సాయిబాబా మందిరంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణ వేడుకలను తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.ఈ పవిత్ర కళ్యాణ మహోత్సవానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డితో కలిసి రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు.వేదమంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ జరిగిన స్వామివారి కళ్యాణ వేడుకలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. భక్తులు స్వామివారిని దర్శించుకుని తమ కుటుంబాలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా ఆలయంలో నెలకొన్న ఆధ్యాత్మిక వాతావరణం భక్తులను భక్తిపారవశ్యంలో ముంచెత్తింది. స్వామివారి కళ్యాణ మహోత్సవం భక్తుల జయజయధ్వానాల మధ్య కన్నుల పండుగగా సాగింది.

గంజాయి విక్రయిస్తున్న యువకుడిని పట్టుకున్న పోలీసులు





ఆలేరు ఆర్సీ, అక్టోబరు14/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని ఒక వార్డులో గంజాయి విక్రైస్తున్న యువకుడిని భువనగిరి పట్టణ పోలీసులు పట్టుకున్నట్లు సమాచారం??దాదాపు 53, ప్యాకెట్లు గంజాయి దొరికినట్టు సమాచారం??పూర్తి వివరాలు తెలియాల్సింది.

అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలి

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 14(మీడియా టుడే)



హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్ సూచించారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలని ఆమె కోరారు. పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ముందుగానే నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని తెలిపారు.అర్హులైన పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని కొత్త కురుమ మంగమ్మ శివకుమార్ పిలుపునిచ్చారు.

బతుకమ్మ వేడుకలకు ముమ్మరంగా ఏర్పాట్లు

సద్దుల బతుకమ్మ వేడుకలకు భారీ ఏర్పాట్లు

ఏర్పాట్లను పర్యవేక్షించిన సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్

భూపాలపల్లి/గణపురం మీడియా టుడే అక్టోబర్ 14



గణపురం మండల కేంద్రంలో సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా బుధవారం గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ సంతవద్ద జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించి, వేడుకలకు వచ్చే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు.బతుకమ్మ వేడుకలను సంప్రదాయబద్ధంగా, ఆనందోత్సాహాల మధ్య నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై ఆమె ప్రత్యేక దృష్టి సారించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సద్దుల బతుకమ్మ వేడుకలను విజయవంతం చేయాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పంచాయతీ కార్యదర్శి ఉమ్మల్ల విజేందర్, వార్డు సభ్యులు గంధం ఓదాకర్, కొడపాక అనిల్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

దుర్గామాత మహా అన్నదాన కార్యక్రమానికి ఎస్పి కి ఆహ్వానం

భూపాలపల్లి/ మీడియా టుడే అక్టోబర్ 14



గణపురం మండలం బస్వారాజు పల్లి గ్రామంలో దుర్గామాత ఉత్సవ కమిటీ నవరాత్రులలో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారి మంటపం బస్టాండ్ వద్ద మహా అన్నదానా కార్యక్రమనికి ఏర్పాటు చేశారు ఈకార్యక్రమనికి ముఖ్య అతిదిగా భూపాలపల్లి జిల్లా సూపర్డెంట్ అఫ్ పోలీస్ సిరిశెట్టి సంకీర్త్ ని ఆహ్వానించిన దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు సానుకూలంగా స్పందించి ఎస్పి.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చింతకుంట్ల శ్రీనివాస్ పెంట కిరణ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

రోడ్డు ప్రమాదంలో టూ టౌన్ ఎస్సైకు తీవ్ర గాయాలు: డీఎస్పీ రవి పరామర్శ

మిర్యాలగూడ, అక్టోబర్ 14 (మీడియా టుడే):



నేరేడుచర్ల మండలం రామగిరి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మిర్యాలగూడ టూ టౌన్ ఎస్సై అత్తి సతీష్ కు తీవ్ర గాయాలయ్యాయి. విధులకు హాజరయ్యేందుకు వస్తుండగా గుర్తుతెలియని వాహనం బైక్ ను ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. 108 వాహనంలో మిర్యాలగూడకు తరలించగా, లీల ఆసుపత్రిలో ప్రథమ చికిత్స నిర్వహించారు. విషయం తెలుసుకున్న మిర్యాలగూడ డీఎస్పీ రవి ఆసుపత్రికి వెళ్లి ఎస్సై ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కు తరలించారు. పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కిట్స్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబురాలు



కోదాడ, అక్టోబర్ 14 (మీడియా టుడే)-:

కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బతుకమ్మ సంబురాలు చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ బతుకమ్మ ఉత్సవాలలో అమ్మవారు రూపాలైనటువంటి తొమ్మిది అవతారాలను విద్యార్థినులు ధరించి ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలవడం జరిగింది. విద్యార్థినులు స్వయంగా బతుకమ్మ లను పేర్చడం, తెలంగాణ సంస్కృతి కి నిదర్శనం అని,ఈ బతుకమ్మ సంబురాలలో పాల్గొన్న విద్యార్థినులను కళాశాల వైస్ చైర్మన్ నీలా అరుణదేవి అభినందించడం జరిగింది. మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ పాల్గొని తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ నిదర్శనమని అన్నారు.మున్సిపల్ కమీషనర్ రమాదేవి మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ మనకు ప్రకృతిని ప్రేమించడం, సంప్రదాయాలను గౌరవించడం, ఐకమత్యంతో జీవించడం వంటి విలువలను నేర్పుతుందని అన్నారు.మున్సిపల్ వైస్ చైర్మన్ దేవర పల్లి మల్లేశ్వరి మాట్లాడుతూ, బతుకమ్మ పండగ -- తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయ వేడుక బతుకమ్మ అని అన్నారు.ఈ కార్యక్రమం లో కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ, వారి మాతృమూర్తి నీలా పాండురమ్మ,ప్రిన్సిపాల్ గాంధీ, మహిళా అధ్యాపకులు ప్రవంతి,రాజశ్రీ, సరిత, జ్యోతి, నాగలక్ష్మి, ఉమారాణి, అనిత అరుణ, మౌనిక, చైతన్య కమలాకుమారి, నైనీత, ఊర్మిళ, నాయిని లక్ష్మి , విద్యార్థి నులు పాల్గొన్నారు.బతుకమ్మ ఆట -పాట లతో కళాశాల ప్రాంగణం మర్మోగినది..

ఎల్ఎస్ఆర్ సీడ్స్ వారి ఆధ్వర్యంలో ఎస్ బి ఫిదా బీజీ 2 ప్రదర్శనా

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14(మీడియా టుడే)



ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల్ తేజాపూర్ గ్రామంలో ఎల్ఎస్ఆర్ సీడ్స్ వారి ఆధ్వర్యంలో సబ్ ఫిదా బీజీ 2 పత్తి రకాన్ని ప్రదర్శించడం జరిగింది. చౌదరి శివాజీ పత్తి చేనులో నిర్వహించడం జరిగింది. 08 గ్రామాల రైతులు సుమారు 140 మంది వీక్షించడం జరిగింది . దీంట్లో కంపెనీ ప్రతినిధులు ఎన్. తిరుపతి మరియురైతులు పాల్గొనడం జరిగింది కంపెనీ ప్రతినిధులు వచ్చి ఎన్. తిరుపతి ఆర్ ఎమ్ మాట్లాడుతూ "సబ్ ఫిదా" బీజీ 2 విత్తనము ఇది చాలా బరువైన కాయ పెద్ద కాయలు మరియు ఎక్కువ కొమ్మలు వస్తుంది అలాగే దిగుబడిని ఎక్కువగా ఇస్తుంది అలాగే పురుగు మరియు దోమ, పేను బంక మొదలగు తెగుళ్ళని తట్టుకోగల శక్తి ఉన్నది అని వెల్లడించారు. రైతు చౌదరి శివాజీ మరియు ఇతర రైతులు కూడా సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది, కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా నుండి సేల్స్ ఆఫీసర్స్ కే.నరేష్ . ఇతర జిల్లాలోనీ సేల్స్ ఆఫీసర్స్ సత్యనారాయణ కూడా వీక్షించడం జరిగింది.